PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 159 | విజయవాడ, శుక్రవారం 10 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 10 January 2025 | Rs

అధికమౌతున్న ఆదాయ అసమానతలు

- జాతీయాదాయంపై సంపన్నుల పెత్తనం
- పేదల దరి చేరని అత్యవసర సేవలు

7

ఇండియా-ఐర్లాండ్ మహిళల మధ్య శుక్రవారం తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కు టీమిండియా కెప్టెన్‌గా స్మృతి మంధాన, వైస్ కెప్టెన్‌గా దీప్తి శర్మ వ్యవహరించనున్నారు.

తొక్కిసలాటపై న్యాయవిచారణ

మృతులకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా • చంద్రబాబు ప్రకటన • అధికారులపై ఆగ్రహం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆరుగురి మరణానికి దారి తీసిన తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణకు ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో గురువారం మధ్యాహ్నం 1.30కు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయన కారులో నేరుగా బైరాగిపట్టెడ కేంద్రానికి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడనుంచి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. టిటిడి పరిపాలనా భవనంలో ప్రభుత్వ, టిటిడి ఉన్నతాధి కారులతో రెండు గంటలపాటు సమావేశమై ఘటన జరిగిన తీరుతెన్నులను, భవి ష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తొక్కిసలాట ఘటనపై న్యాయవిచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'తొక్కిసలాట ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. బాధా కరమైన ఘటన ఇది.. పవిత్రమైన దివ్యక్షేత్రంలో ఇలాంటివి జరగకూడదు.' అని ఆయన చెప్పారు. ఆరుగురు చనిపోవడం తన మనస్సును కలిచివేసినట్లు చంద్రబాబు తెలిపారు 'రాత్రంతా బాధపడ్డా' అని చెప్పారు. మృతుల కుటుంబాలు ఆరుగురికి ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలను టిటిడి తరపున ఆర్థిక సాయం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ ఆరుగురు కుటుంబాల్లోని వారికి తిరుమలలో గాని, వారు నివాసం ఉండే ప్రాంతాల్లో గాని టిటిడి అనుబంధ ఆలయాల్లో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగం ఇస్తామన్నారు. ఈ ఘటనలో 35 మంది గాయపడితే మిగతా 7లో

తొక్కిసలాటలో గాయపడిన బాధితురాలిని పరామర్శిస్తున్న చంద్రబాబు

నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతోంది డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

తిరుపతి సిటీ: తిరుపతి తొక్కిసలాట ఘటనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనపడుతోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. తిరుపతి బైరాగిపట్టెడలో జరిగిన భక్తుల తొక్కిసలాట ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'టిటిడికి స్వ్యాట్స్ మేనేజ్‌మెంట్ బాగా తెలుసు. బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులకు భద్రత కల్పించే వ్యవస్థ ఇక్కడ ఉంది' అని చెప్పారు. వీరు కేవలం 2,500 మందికి రక్షణ కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. 'నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోం దన్నారు. టిటిడి ఇఒ, అడిషనల్ ఇఒ, ఎస్‌పి, చైర్మన్ తప్పనిసరిగా బాధ్యత వహించాలి' అని చెప్పారు. మృతుల కుటుంబాలను ఆదుకుం టామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అందరిని వదిలే ప్రసక్తి లేదని, దీన్ని రాజకీయం చేయొద్దని, తిరుమల పవిత్రను కాపాడేందుకు అందురూ కృషి చేయాలని అన్నారు. ఈ ఘటన చాలా బాధాకర మని చెప్పారు. 'తప్పు జరిగింది. ప్రభుత్వం నుంచి మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి, భక్తులకు, ప్రతి ఒక్కరికీ క్షమాపణలు చెబుతున్నా' అని అన్నారు.

సస్పెన్షన్లు... బదిలీలు

- అధికారులపై చర్యలు
- వెల్లడించిన సిఎం

ప్రజాశక్తి - తిరుపతి

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, తిరుపతి క్యూలైన్లలో తొక్కిసలాటకు బాధ్యులైన పలువురు అధికారులపై చర్యలు తీసుకుం టున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. 'డిఎస్‌పి రమణకుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు.' అని ఆయన అన్నారు. రమణకుమార్‌తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్లు సిఎం చెప్పారు. సమన్వయ లోపంతో పనిచేసిన తిరుపతి ఎస్‌పి సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ శ్రీధర్, జెఇఒ గౌతమిలను బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన అన్నారు. అంతకుముందు నిర్వహించిన సమీక్షలో తొక్కిసలాట సందర్భంగా అధికారులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త స్థలాల్లో క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన కనీస ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. వేలాదిమంది యాత్రికులు ఒక చోట చేరుతున్నప్పుడు ఎలా వ్యవహరించాలో సిబ్బందికి చెప్పారా? అని ఆయన అధికారులను అడిగారు. 'నేరుగా చెప్పకపోతే కనీసం వాట్సప్ గ్రూపులోనైనా హెచ్చరికలు చేయవచ్చు కదా? చేస్తే నాకు చూపించండి' అని ఆయన అన్నారు.

తొక్కిసలాట వెనుక... అసలేం జరిగింది? 3

ప్రజల ఆకాంక్షలు, సమస్యలు

పట్టని ప్రధాని

- మిట్టల్‌పై ఉన్న ప్రేమ, విశాఖ స్టీల్‌పై ఏదీ?
- బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితులకు పరిహారమివ్వాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- టిటిడి మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కోటి చెల్లించాలి

మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖపట్నం బహిరంగ సభలో రాష్ట్రప్రజల ఆకాంక్షలు, వారు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను నామమాత్రంగా కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభ ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్రకమిటీ సమావేశం విజయవాడలో బుధ, గురువారాల్లో జరిగింది. ఈ సమావేశంలో చేసిన తీర్మానాలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వై.వెంకటేశ్వరరావుతో కలిసి గురువారం ఆయన మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ సభలో ప్రధాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముగ్గురు ఒకరినొకరు పొగుడుకోవడమే సరిపోయిందని అన్నారు. విశాఖ వాసులతో పాటు, రాష్ట్ర ప్రజలందరు ఎంతగానో ఎదురుచూసిన విశాఖ ఉక్కు గురించి ఒక్కముక్క కూడా మాట్లాడలేదని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్లాంట్ కార్మికులు నాలుగేళ్ల నుంచి ఆందోళన చేస్తు న్నారని,తెలుగుప్రజల ఆత్మగౌరవానికి సంకేతమైన దీనిపై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశించా రని,కానీ అటువంటి ప్రకటన ఏమీ చేయలేదని అన్నారు. చంద్రబాబు తన ఉపన్యాసంలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రస్తావించారే తప్ప విశాఖస్టీల్ గురించి మాట్లాడలేదన్నారు. మిట్టల్‌పై ఉన్న ప్రేమ బలిదానాలతో ఏర్పాటైన విశాఖస్టీల్ ప్లాంట్‌పై లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రప్రభుత్వం చేసే ప్రయత్నాలకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు వంతపాడటానికి సిద్ధమైనట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి, ప్రజలకు ద్రోహం చేయడం తప్ప మరోకటి కాదన్నారు. మిట్టల్ వంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఈ వైఖరిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దెబ్బతీసేందుకు మిట్టల్ స్టీల్ వస్తోంది తప్ప తప్ప అదనంగా మిగతా 7లో

విశాఖ ఉక్కు రక్షణకు మరో విస్తృత పోరాటం

సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానం 2

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

తిరుపతి ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

- చంద్రబాబే మొదటి ముద్దాయి
- వైఎస్ జగన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందిన ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తిరుపతి పద్మావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే మొదటి ముద్దాయని చెప్పారు. 'పదవ తేదీ వైకుంఠ ఏకాదశి. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు జరుగుతున్నా హడావిడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడు రోజుల కుప్పం పర్యటన పెట్టుకున్నారు.' అని మిగతా 7లో

జివో 117 రద్దు

- అయినా విధానాలు పాతవే
- ఇక 5 రకాల పాఠశాలలు
- విద్యాశాఖ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యలో సంస్కరణలు అమలు చేస్తూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివో 117ను రాష్ట్రప్రభుత్వం రద్దు చేసింది. ఆ జివో రద్దు చేసినా ఇంచుమించు అదే విధానాలను అమలు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు గురువారం మెమో జారీ చేశారు. గతంలో ఉన్న ఆరు రకాల పాఠశాలలకు బదులు ఐదు రకాల పాఠశాలల విధానాన్ని కొత్త ప్రభుత్వం తీసుకొచ్చింది. గతంలో ప్రవేశపెట్టిన శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్ల నిర్వహణ బాధ్యతను స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించింది. ఫౌండేషనల్ స్కూళ్లను అలానే కొనసాగించింది. ఫౌండేషనల్ స్కూల్ ప్లస్ పేరును బేసిక్ ప్రైమరీ స్కూల్‌గా మార్చింది. ప్రిహైస్కూల్ విధానాన్ని రద్దు చేసి మోడల్ ప్రైమరీ స్కూల్‌గా తీసుకొస్తుంది. 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు చేస్తూ నిర్ణయించింది. హైస్కూల్ ప్లస్ విధానాన్ని ఏం చేస్తారో స్పష్టత ఇవ్వలేదు. ఫౌండేషనల్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలన్న విద్యావేత్తల డిమాండ్‌ను పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలానే కేటాయింపు చేసింది. ఫౌండేషనల్ స్కూల్‌లో 1:30 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించింది. విద్యార్థుల సంఖ్య 30 దాటితే మరో ఎస్జిటిని కేటాయిస్తామని పేర్కొంది. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో 1:20 అమలు చేస్తామని చెప్పినా విద్యార్థుల సంఖ్య 60 దాటితేనే మరో పోస్టు ఉంటుందని తెలిపింది. దీంతో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కూడా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 60 కంటే ఎక్కువ ఉంటే ఐదు తరగతులకు ఒక టీచర్ చొప్పున ఐదుగురిని కేటాయిస్తారు. ఎన్‌రోల్‌మెంట్ 120 కంటే ఎక్కువ ఉంటే ప్రధానోపాధ్యాయ పోస్టు ఉంటుంది. 150 దాటితే ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్‌జిటి ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య 45-60 మధ్య ఉన్నా మోడల్ ప్రైమరీ స్కూల్ ఉంటుంది. సామాజిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల ఆధారంగా పాఠశాల యాజమాన్య కమిటీ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును ప్రతిపాదించే అవకాశం ఉంది. విద్యార్థుల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను మోడల్, బేసిక్ ప్రైమరీగా మారుస్తారు. 6,7,8 తరగతుల విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలకు తరలిస్తారు. 6,7,8 తరగతులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే ఎక్కువగా ఉంటే దానిని హైస్కూల్‌గా మారుస్తారు. హైస్కూల్‌లో ఎన్‌రోల్‌మెంట్ 76 కంటే ఎక్కువగా ఉంటేనే హెచ్‌ఎం, పిఇటి పోస్టులు ఉంటాయి. 400 ఎన్‌రోల్‌మెంట్ దాటిన స్కూల్‌కు రెండో పిఇటి, 751 ఎన్‌రోల్‌మెంట్‌కు మూడో పిఇటి పోస్టు ఉంటుంది. పోస్టులు, ఎన్‌రోల్‌మెంట్ ఆధారంగా మ్యూజిక్, ఆర్ట్,డ్రాయింగ్, క్రాఫ్ట్ పోస్టులు ఉంటాయి.

స్కూళ్ల ఏర్పాటుకు కమిటీల ఏర్పాటు

గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో మోడల్ ప్రైమరీ స్కూల్ గుర్తించేందుకు కమిటీలు ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో ఉండే కమిటీలో కన్వీనర్‌గా ఎంఇవో-1, కో కన్వీనర్‌గా ఎంఇవో-2 ఉంటారు. సభ్యులుగా సిడిపిఒ-ఐసిడిఎస్, ఎంఆర్‌వోతో పాటు ఎంపిడివో గానీ మున్సిపల్ కమిషనర్ గానీ సభ్యులుగా ఉంటారు. క్లస్టర్ స్థాయి కమిటీలో క్లస్టర్ హెచ్‌ఎం కన్వీనర్‌గా ఎంఇవో-1,2, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సభ్యులుగా మిగతా 2లో

శంభూ సరిహద్దులో మరో రైతు ఆతహత్య

- మూడు వారాల్లో రెండో ఘటన

న్యూఢిల్లీ : పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ రైతునేత దల్లేవాల్ నలభై రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకోక పోవడానికి నిరసనగా మరో అన్నదాత ప్రాణ త్యాగం చేశాడు. శంభు సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న తరణ్ తరణ్ జిల్లాకు చెందిన 55 ఏళ్ల రైతు గురువారం విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మూడువారాల వ్యవధిలో ఇద్దరు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం ఉదయం 9 గంటలకు అల్పాహార సమయంలో రైతు ఆత్మాహత్యాయత్నం చేయగా, ఆయనను వెంటనే సమీపంలోని రాజ్‌పురా సివిల్ ఆసుపత్రికి, అక్కడ నుంచి పాటియాలోని ప్రభుత్వ రాజేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటన గురించి రైతు నాయకులు మాట్లాడుతూ, రైతు సమస్యలపై కేంద్రం స్పందించకపోవడానికి వ్యతిరేకంగానే ఆత్మహత్య చేసుకున్నారు' అని తెలిపారు. శంభు వద్ద, అలాగే ఖనౌరీ వద్ద గత ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు ఆందోళన చేస్తు న్నారు. డిసెంబరు 18న లూధియానాకు చెందిన మరొక రైతు కూడా ఆత్మహత్య చేసుకున్నారు.

వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు నిర్ధేశించిన చట్టాన్ని అమలు చేయడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ చట్టం అమలు, ఉద్యోగ అవకాశాల్లో, పదోన్నతుల్లో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చేయాలంటూ ఇండియన్ డిసేబుల్డ్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటుపల్లి సతీష్ గోవింద్ పిల్ వేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించి రాష్ట్రానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేసింది. చట్టాల అమలు, 4 శాతం రిజర్వేషన్లపై కౌంటర్ వేయాలని ఆదేశించింది. తొలుత న్యాయవాది పిచ్చుక శ్రీనివాసులు వాదిస్తూ, నాలుగు శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు.

పంజాబ్‌లో భారీ కిసాన్ మహా పంచాయత్

- మార్కెటింగ్ విధాన ముసాయిదాకు వ్యతిరేకంగాఅసెంబ్లీల్లో తీర్మానం చేయాలని డిమాండ్

7

ఛత్తీస్‌గఢ్‌లో ఆగని ఎన్‌కౌంటర్లు

- ముగ్గురు మావోయిస్టుల కాల్చివేత

సుక్మా : ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లాలో బిజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య గురువారం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగు తున్నట్టు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు.

కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మందుపాతర పేల్చిన ఘటనలో ఎనిమిది మంది జవాన్లు , డ్రైవర్ చనిపోయారు. కాల్పులు, మందుపాతర ఘటనలతో దండకారుణ్యంలో అడవి బిడ్డల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

వేద పాఠశాల విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాయి శివ సూరజ్

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండ వద్ద ఉన్న వేద పాఠశాల విద్యార్థి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా కైకలూరు మండలం భుజబలపట్నానికి చెందిన సాయి శివ సూరజ్ (16) కోటప్పకొండ వద్ద టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన్ పీఠం వేద పాఠశాలలో అగమ శాస్త్రం 4వ ఏడాది చదువుతున్నారు. బుధవారం రాత్రి తోటి విద్యార్థులతో సరదాగా మాట్లాడిన సూరజ్ తెల్లవారేసరికి వసతి గృహంలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. వసతి గృహం సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. వేదపాఠశాల ప్రిన్సిపల్ కోట కృష్ణమూర్తి వేధింపుల వల్లే సాయిశివసూరజ్ ఆత్మహత్య చేసుకున్నాడని బ్రాహ్మణ సంఘం పెద్దలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు రూరల్ సిఐ పి.రామకృష్ణ తెలిపారు.

ప్రమాద స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఛత్తీస్‌గఢ్ ఉక్కు ఫ్యాక్టరీలో ప్రమాదం

నలుగురు కార్మికుల దుర్మరణం

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో గురువారం ఉక్కు కర్మాగారంలోని చిమ్నీ కుప్పకూడంతో నలుగురు కార్మికులు చనిపోయారు. శిథిలాల కింద మరో నలుగురు చిక్కుకుపోయారని భావిస్తున్నారు. చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముంగేలిలోని సరాగావ్ ప్రాంతంలో ఉన్న కుసుమ్ స్టీల్ ప్లాంట్‌లో మధ్యాహ్నం 1:30 గంటలకు సమయంలో చిమ్నీ ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలను ప్రారంభించారు. గాయపడిన ఇద్దరు కార్మికులను రక్షించి ఫ్యాక్టరీకి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిలాస్‌పూర్‌లోని ఒక ఆసుపత్రికి తరలించారు. యాజమాన్యం వెల్లడించిన వివరాల ప్రకారం స్పాంజ్ ఐరన్‌ను ఉత్పత్తి చేసే ఈ ఫ్యాక్టరీలో సుమారు 350 మంది కార్మికులు వేర్వేరు షిఫ్టుల్లో పని చేస్తున్నారు. అయితే ప్రమాదం మధ్యాహ్న సమయంలో జరగడంతో ఘటనస్థలంలో ఎక్కువ మంది కార్మికులు లేరని యాజమాన్యం తెలిపింది. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, సంఘటనా స్థలంలోనే జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఉన్నారని తెలిపారు.

విశాఖ ఉక్కు రక్షణకు మరో విస్తృత పోరాటం

సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రక్షణకు మరో విస్తృత పోరాటానికి నడుం బిగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధ, గురువారాల్లో నిర్వహించారు. ఈ సమావేశాలకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

తీర్మానాలు ఇవి...

మిట్టల్ మీద ప్రేమ.. విశాఖ స్టీల్‌పై మతిమరుపు

ప్రధాని, సిఎం, డిప్యూటీ సిఎంలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు ద్రోహం చేశారు. ఈ నెల 8న ప్రధాని మోడీ విశాఖ పర్యటనలో విశాఖ ఉక్కుకు అనుకూలమైన ప్రకటనలు చేస్తారని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చేయిస్తారని రాష్ట్ర ప్రజలు ఆశించారు. ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విశాఖ ఉక్కుకోసం పల్లెత్తు మాటనలేదు. ఇది నమ్మి గెలిపించిన విశాఖ, రాష్ట్ర ప్రజలను వంచించడమే. దీనిని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలి. కేంద్రంలో తమకున్న కీలక అనుకూల అంశాలను ఉపయోగించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపించాలి. సెయిల్‌లో విలీనం చేయించి, స్వంత గనులు సాధించాలి. ఉద్యోగులకు, కార్మికులకు సకాలంలో జీతాలు సాధించాలి. నిర్వాసితులకు ఉద్యోగాలు సాధించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

గత 35 ఏళ్ల నుండి సమర్థవంతంగా నడుస్తున్న విశాఖ స్టీల్‌కు స్వంత గనులు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు. మరోవైపు ఇంకా స్థాపించని ఆర్సిలార్ మిట్టల్‌కు స్వంత గనులు ఇవ్వాలని ప్రధానమంత్రిని కోరడం విశాఖ స్టీల్‌కు ద్రోహం చేయడమే. విశాఖ స్టీల్‌ను ప్రైవేటుకు కట్టబెట్టాలన్న కుట్ర స్పష్టం అవుతుంది. ప్లాంటు ఏర్పాటుకు నాటి ప్రభుత్వం రూ.4,890 కోట్లు పెట్టుబడి పెడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెంట్లు రూపంలో రూ.54 వేల కోట్ల రూపాయలు ఆదాయం అందించింది. విశాఖ ఉక్కు. దేశంలో సముద్రతీర ప్రాంతంలోగల కీలక ప్లాంటు. నేడు రూ.3 లక్షల కోట్లు ఆస్థులు కలిగి ఉంది. తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.4 మిలియన్ టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు విస్తరించి, 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించి, మరో 10 వేల ఉద్యోగాల కల్పనకు వనరులున్న ప్లాంటు ఇది. ప్రభుత్వరంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్ వల్ల స్టీల్ ధరలు నియంత్రణలో ఉన్నాయి. లేని యెడల కార్పొరేట్లు స్టీల్ ధరలు పెంచుతారు. దీనివలన ప్రజల, ప్రభుత్వ వ్యయం భారీగా పెరుగుతుంది.

ఈ బంగారు బాతును కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్ట్రాటజిక్ సేల్ పేరున 100 శాతం తన అనుకూల కార్పొరేట్లకు అమ్మాలని నిర్ణయించింది. ఈ ప్రజాద్రోహ నిర్ణయానికి వ్యతిరేకంగా గత 4 సంవత్సరాలుగా ఉద్యమం జరుగుతోంది. అయినా మోడీ ప్రభుత్వం ప్లాంటును అష్టదిగ్బంధనం చేస్తోంది. విశాఖ ఉక్కు తప్ప దేశంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు స్టీల్ ప్లాంట్లకు స్వంత ఇనుప గనులు కేటాయించింది. దీనివలన ప్రతి టన్ను ఉక్కు ఉత్పత్తికి వైజాగ్ స్టీల్‌కు అదనంగా రూ.4 వేలు అదనపు ఖర్చు అవుతోంది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో రెంటిని మాత్రమే నడిపిస్తోంది. పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడవనివ్వడం లేదు. సంస్థలో ఆఫీసర్లు, పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులకు గత నాలుగు నెలలుగా సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. కార్మికుల జీతాల నుండి రికవరీ చేసిన ఇన్స్యూరెన్సు, సొసైటీ సొమ్మును జమచేయడం లేదు. పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికుల తొలగింపునకు పూనుకుంటోంది. ప్లాంటును, కార్మికులను అన్ని విధాలుగా దెబ్బతీసి కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు చేస్తోంది. గత వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వ కుట్రలను ఎదిరించలేకపోయింది. సాగిలపడింది. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ రంగంలో ప్లాంటును ప్రయివేటుకు అమ్మనివ్వం, అభివద్ధి బాటపట్టిస్తామని వాగ్దానం చేసింది. కానీ దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. విశాఖ ఉక్కును ప్రక్కనపెట్టి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఆర్సెలార్ స్టీల్‌ప్లాంటుకు భూమి కేటాయించి, త్వరగా అనుమతులు, ఇనుప ఖనిజం అంతరాయం లేకుండా సరఫరా చేయాలని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాన మంత్రిని కోరారు. ఇది విశాఖపట్నం, రాష్ట్ర ప్రజలకు విఘాతం కల్గించే చర్య.

మోడీ ప్రభుత్వ ద్రోహం, టిడిపి కూటమి అవకాశవాదంపై విశాఖ ఉక్కు కార్మికులు గత నాలుగు సంవత్సరాల నుంచి చేస్తున్న సమరశీల పోరాటాన్ని సిపిఎం అభినందిస్తూ, పోరాటం ఉధతం చేయాలని, విశాఖ, రాష్ట్ర ప్రజలు స్టీల్‌ప్లాంట్ రక్షణకు మరో విస్తృత పోరాటానికి నడుం బిగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ

టిటిడి క్యూలైన్ల తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ జరపాలి. కారకులను శిక్షించాలి. ఇందుకు టిటిడి పాలకమండలి బాధ్యత వహించాలి. మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి.

తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి టోకెన్లు జారీ చేసే కేంద్రాలలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారు. సుమారు 50 మంది గాయపడి చికిత్స పొందుతున్నారు. ఇంతటి విషాదకర ఘటనపై సమగ్ర విచారణ జరపాలి. కారకులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరుతుంది. చనిపోయిన వారికి సంతాపం ప్రకటిస్తుంది.

తొక్కిసలాట ఘటనకు టిటిడి పాలక మండలి, జిల్లా అధికార యంత్రాంగం బాధ్యత వహించాలి. పదిరోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచార ఆర్భాటం తప్ప పటిష్టమైన ఏర్పాట్లు చేయడంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వైకుంఠ ఏకాదశిని పవిత్రంగా భావించి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా ఉన్నప్పటికీ అందుకు తగిన ఏర్పాట్లు చేయలేకపోయారు. 9 ప్రాంతాలలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బైరాగిపట్టెడ, మహాత్మాగాంధీ మున్సిపల్ స్కూలు వద్ద జరిగిన తొక్కిసలాటలో మరణాలు ఎక్కువగా సంభవించాయి. యాత్రికులకు భోజనం, మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో టిటిడి అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

మరణించిన వారి కుటుంబాలకు టిటిడి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని, క్షతగ్రాతులకు మెరుగైన వైద్యంతోపాటు రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

విశాఖ జగదాంబ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

స్టీల్‌ప్లాంట్‌పై స్పందించకపోవడం దుర్మార్గం

- మోడీ తీరుపై విశాఖలో సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయిస్తామనిగానీ, ప్రయివేటీకరణ చేయబోమనిగానీ, కార్మికులకు, ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామనిగానీ, సెయిల్‌లో విలీనం చేస్తామని గానీ ప్రధాని మోడీ ప్రస్తావించకపోవడాన్ని నిరసిస్తూ విశాఖలో గురువారం సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల నిరసనలు తెలిపారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన జగదాంబ జంక్షన్ నుంచి లేపాక్షి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగదాంబ జంక్షన్‌లో నిరసన తెలిపారు. సిపిఎం ఆధ్వర్యాన పాతగాజువాక జంక్షన్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పెందుర్తిలో నల్ల జెండాలతో ఆందోళన చేశారు. మధురవాడలో ర్యాలీ, రాస్తారోకో, తాటిచెట్లపాలెంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జగదాంబ వద్ద ఆందోళనలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ.. గతసారి మోడీ విశాఖ వచ్చిన తరువాత స్టీల్‌ప్లాంట్‌ను సగం నాశనం చేశారని, ఇప్పుడు వచ్చి పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కుట్ర చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు రక్షిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఆ హామీ ఎమైందని ప్రశ్నించారు. మోడీ విశాఖ పర్యటన సందర్భంగా నక్కపల్లిలో కాలుష్యకారక బల్క్‌డ్రగ్ పరిశ్రమలు వద్దని, భూములు తీసుకున్న రైతులకు పరిహారం, ప్యాకేజీ ఇవ్వాలని ఆందోళన చేసిన రాజయ్యపేట గ్రామస్తులపై పోలీసులు నిర్బంధం ప్రయోగించడాన్ని నిరసిస్తూ అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కుపై రాష్ట్ర ప్రజల మనోభావాలను ఏమాత్రం గౌరవించకుండా మోడీ మరోసారి మోసం చేశారని విమర్శించారు. నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సబ్బవరం, అచ్యుతాపురం మండల కేంద్రాల్లోనూ సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

రెండవ రోజూ వర్రా విచారణ

- న్యాయవాది సమక్షంలో ప్రశ్నలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పోలీసుల విచారణలో వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి దాటవేత ధోరణి అవలంభించినట్లు తెలుస్తోంది. బుధ, గురువారాల్లో చేపట్టిన పోలీసు విచారణలో భాగంగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు అస్పష్టత, దాటవేత ధోరణికి ప్రాధాన్యత ఇవ్వడంతో తదుపరి విచారణకు పిలవడమెలా అనే అంశంపై పోలీస్ యంత్రాంగం తర్జనభర్జనల్లో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. కొంతకాలంగా ఎస్‌సి, ఎస్‌టి కేసులో కడప సెంట్రల్ జైలులో ఖైదీగా ఉంటున్న నిందితుడిని పోలీసులు తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ కోర్టును పోలీసులు ఆశ్రయించారు. రెండ్రోజుల కస్టడీకి మంగళవారం కోర్టు అనుమతించింది. కడప సిసిఎస్ పోలీసులు బుధ, గురువారాల్లో న్యాయవాది సమక్షంలో ఆడియో, వీడియో రికార్డింగ్ పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. సోషల్ మీడియా పోస్టుల వెనుక కడప ఎంపి పిఎ రాఘవరెడ్డి, సజ్జల భార్గవరెడ్డి సహా మరెవరైనా ఉన్నారా అనే కోణంలో ఆరా తీసినట్లు తెలుస్తోంది.

గ్రంథాలయాల పునరుజ్జీవానికి ఉద్యమించాలి

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గ్రంథాలయాల పునరుజ్జీవనానికి పౌరులు ఉద్యమించాలని, తెలుగువారిలో భాషా సాంస్కృతి చైతన్యాన్ని పునరుజ్జీవింపజేయడానికి గ్రంథాలయ ఉద్యమం తప్పనిసరి అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం రామోజీరావు సాహితీ వేదికపై గ్రంథాలయ పునర్వికాస సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు జాతి చైతన్యానికి, తెలుగు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటానికి గ్రంథాలయ ఉద్యమమే కారణమని చెప్పారు. పిల్లలలో పఠనాసక్తిని పెంపొందింపజేసే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. నేటి తరం పిల్లలు తెలుగు చదవలేకపోవడం విషాదకరమన్నారు. దేవాలయాల వ్యవస్థకు, గ్రంథాలయ వ్యవస్థకు ప్రభుత్వాలు న్యాయం చేయలేకపోతున్నాయని అభిప్రాయపడ్డారు.

గ్రంథాలయ పునర్వికాస సదస్సులో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

గ్రంథాలయాలకు స్వయం సమృద్ధి కల్పించేందుకు చదువరులు ఉద్యమించాలనీ. ప్రభుత్వాలను నిలదీయాలనీ ఆకాంక్షించారు. కొత్త రాష్ట్రంలో జాతికి గర్వకారణమయ్యే రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సభకు ఎస్.వెంకటనారాయణ అధ్యక్షత వహించగా సాహిత్య అకాడమీ సభ్యులు ఎమెస్కో విజయకుమార్, వికీపీడియా కార్యకర్త రహమాన్, క్రియేటివ్ కామన్స్ శ్రీపతి, మనసు ఫౌండేషన్ బాధ్యులు మన్నెం రాయుడు, విశాలాంధ్ర మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమాజం యొక్క అరసికత మీద చలం అనుక్షణం పోరాడాడని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. రామోజీరావు సాహితీ వేదికపై జరిగిన గుడిపాటి వెంకటా చలం రచించిన 'అమీనా', 'వివాహం', 'అరుణ', 'దైవమిచ్చిన భార్య' నవలలను ఆమె ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డా. వావిలాల సుబ్బారావు మాట్లాడుతూ.. సమాజానికి చలం రచనలు ఎప్పటికీ అవసరమేనన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, రచయిత్రి గోటేటి లలితాశేఖర్ సభలో పాల్గొన్నారు.

11న గుంటూరులో వడ్డే ఓబన్న జయంతి

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఈ నెల 11న రాష్ట్ర స్థాయిలో, అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేస్తూ విశ్వకర్మ, వాల్మీకి, కనకదాస జయంతులను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఇదే తీరులో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఈ నెల 11న రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరంలోని ఎ1 కన్వెన్షన్ హాలులో, అన్ని జిల్లా కేంద్రాల్లోను ఘనంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఇడబ్ల్యూఎస్‌లో ఉన్న బిపిఎల్ కుటుంబాలను అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బ్రాహ్మణ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ తరహాలో వీరికి సొసైటి ఏర్పాటు చేసి వ్యక్తిగత, గ్రూపు రుణాలు అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఎపి ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ కోపరేటివ్ సొసైటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పునరుత్పాదక విద్యుత్‌కు పెద్దపీట

- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ రంగానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని రూపొందించిందని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ రూపొందించిన కొత్త సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో కలిసి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని విడిచి వెళ్లిన పునరుత్పాదక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఎమ్‌డి కెవి చక్రధర్ బాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చెకూరి, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పఠాన్‌శెట్టి రవిసుభాష్, సోలార్ పవర్ కార్పొరేషన్ ఎమ్‌డి కమలాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ డైరీ ఆవిష్కరణ

ఎపిఎస్‌ఇబి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన డైరీని మంత్రి రవికుమార్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ఆవిష్కరించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి)తో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఎకెవి భాస్కర్, జెన్‌కో డైరెక్టర్ పి నవీన్ గౌతమ్, విటిపిఎస్ సిఇ టి నాగరాజు, అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శివకుమార్, ఎవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

నూతన ఆవిష్కరణలకు యువత ముందుకు రావాలి

- ఎపి డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్‌లో రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

నూతన ఆవిష్కరణలకు యువత ముందుకు రావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖపట్నంలోని విఎంఆర్‌డిఎ వేదికగా రెండు రోజులపాటు జరిగిన ఎపి డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2025 గురువారంతో ముగిసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ) సంయుక్తంగా నిర్వహించిన ఈ సమ్మిట్‌ను డీప్టెక్ నైపుణ్య ఫౌండేషన్ (డిటిఎన్‌ఎఫ్) విజయవంతంగా నిర్వహించింది.

ముగింపు కార్యక్రమానికి రామ్మోహన్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను గమనిస్తూ భవిష్యత్తు తరాలకు టెక్నాలజీని అందించడంలో స్టార్టప్‌ల పాత్ర ప్రధానమైందని తెలిపారు. సాంకేతికతను దేశీయంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. దేశంలో ప్రధాన సమస్యగా మారిన సైబర్ క్రైమ్‌ను నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ సదస్సులో ఇన్నోవేషన్, డీప్‌టెక్ స్కిల్స్, కన్వర్జెన్స్‌కు మన రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా నిలిపేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలను చర్చించారు. చివరి రోజున సెమీకండక్టర్ల తయారీ, ఆవిష్కరణల్లో భారతదేశం అగ్రగామిగా ఎదగగల సామర్థ్యాన్ని నొక్కిచెబుతూ రాజీవ్ చంద్రశేఖర్ "ది ఫ్యూచర్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్స్" అంశంపై ప్రసంగించారు. డాక్టర్ జితేంద్రశర్మ డిస్ట్రప్టివ్ 'ఇన్నోవేషన్స్ మెడ్ టెక్' హెల్త్ కేర్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర పాత్రను వివరించారు. అనంతరం డిజిటల్ టెక్నాలజీ ల్యాండ్ స్కేప్‌ను పునర్నిర్వచించిన స్టార్టప్‌లు సాధించిన విజయాలకుగాను డీప్‌టెక్ స్టార్టప్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మందికిపైగా వక్తలు భవిష్యత్తు తరాలకు టెక్నాలజీ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. 200కు పైగా కంపెనీల ప్రతినిధులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమంలో ఎస్‌టిపిఐ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ బాధా, ఎపిడిటిఐ కన్వీనర్, శ్రీధర్ కొసరాజు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల్లో 31,590 ఎకరాల ఆక్రమణ

- బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు 65,783 ఎకరాలకు, 31,590 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నట్లు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. విజయవాడ వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... వక్ఫ్ బోర్డు ఆస్తులను దాతలు దానంగా ఇచ్చారని, వాటి నుంచి వచ్చే ఆదాయాన్ని ముస్లిం మతానికి చెందిన పేదలకు, వితంతువులకు, అనాథలకు ఖర్చు చేస్తాం తప్ప ఇతరులు ఆక్రమించుకోవడానికి అవకాశం ఇవ్వకూడదని అన్నారు. ఇప్పటి వరకూ జిల్లాల్లో 651 ఎకరాల భూమికి సంబంధించి 40 ఫిర్యాదులు వచ్చాయని, ఆయా జిల్లాల కలెక్టర్, ఎస్‌పిలు ఈ ఫిర్యాదులపై దర్యాప్తు చేయాలని కోరారు. జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్లు చేయాల్సిన పనులను ఆక్రమణదారులు అడ్డుకుంటున్నట్లు చెప్పారు.

జివో 117 రద్దు

మొదటి పేజీ తరువాయి

ఉంటారు. ఈ రెండు కమిటీలు పాఠశాలల హెచ్‌ఎం, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలల ఏర్పాటు గురించి చర్చిస్తారు.

పాత విధానం	కొత్త విధానం
1.శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ (పిపి1,పిపి2)	శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ (పిపి1,పిపి2)
2.ఫౌండేషన్ స్కూల్ (పిపిఎ,పిపి2, 1,2 తరగతులు)	ఫౌండేషన్ స్కూల్ (పిపిఎ,పిపి2, 1,2 తరగతులు)
3. ఫౌండేషన్ ప్లస్ స్కూల్ (పిపి1,పిపి2, 1 నుంచి 5వ తరగతి)	బేసిక్ ప్రైమరీ స్కూల్ (పిపి1,పిపి2, 1 నుంచి 5వ తరగతి)
4.ప్రిహైస్కూల్ (3 నుంచి 8వ తరగతి వరకు)	మోడల్ ప్రైమరీ స్కూల్ (పిపి1,పిపి2 1 నుంచి 5వ తరగతి)
5.హైస్కూల్ (3 నుంచి 10వ తరగతి వరకు)	హైస్కూల్ 6 నుంచి 10వ తరగతి వరకు)
6. హైస్కూల్ ప్లస్ (3 నుంచి 12వ తరగతి వరకు)	--

కరువుతో 1.44 లక్షల మంది రైతులకు నష్టం

- రూ.151.77 కోట్లు సాయం చేయాలి
- ఖరీఫ్ 2024 కరువు సాయంపై కేంద్రానికి నివేదిక
- రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా
- కేంద్ర బృందంతో సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర బృందం సభ్యులు రైతులకు సాయం అందించేలా ఉదారంగా స్పందించాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా కోరారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో గురువారం కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ జాయింట్ సెక్రటరీ పెరిన్ దేవి నేతృత్వంలోని కేంద్ర బృందంతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను వారికి వివరించారు. ఖరీఫ్ 2024 కరువు పరిస్థితులు, పంట నష్టం వివరాలపైనా నివేదిక అందించారు. ఐదు జిల్లాల్లో 1.06 లక్షల హెక్టార్లలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. వారిని ఆదుకునేందుకు రూ.151.77 కోట్లు సాయం చేయాలని కోరారు. ఐదు జిల్లాల్లో 54 మండలాలు (అన్నమయ్య 19, చిత్తూరు 16, సత్యసాయి 10, అనంతపురం 7, కర్నూలు 2) మండలాను ప్రకటించామని తెలిపారు. వాటిల్లో 27 తీవ్ర కరువు మండలాలుగానూ, 22 మధ్యస్థ కరువు మండలాలుగానూ కేంద్ర నిబంధనల ప్రకారమే కరువుగా ప్రాంతాలుగా ప్రకటించామని తెలిపారు. పత్తి, జొన్న, వేరుశనగ, ఎర్రశనగలు, మొక్కజొన్న వంటి 14 రకాల పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో 80 శాతం సబ్సిడీకి విత్తనాలు, రూ.55 కోట్ల వ్యయంతో పశుగ్రాసం విత్తనాలు 60 శాతం సబ్సిడీపై అందించామని తెలిపారు. 40 శాతం సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టామని సిసోడియా వివరించారు. వ్యవసాయశాఖ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ.90.52 కోట్లు, రూరల్ వాటర్ సరఫరా కోసం రూ.0.72 కోట్లు, అర్బన్ వాటర్ సరఫరా కోసం రూ.4.89 కోట్లు, పశు సంవర్థకశాఖకు రూ.55.47 కోట్ల ఆర్థికసాయం అవసరమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని రైతులను ఆదుకోవడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ పెరిన్‌దేవి మాట్లాడుతూ కరువు వల్ల నష్టపోయిన పంటల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వెల్లడించారు. పంట నష్టం జరిగి రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు చూస్తామని చెప్పారు. కరువు ప్రాంత జిల్లాల్లో వాస్తవ పరిస్థితులను గమనించామని, అన్ని విషయాలనూ సమగ్రంగా కేంద్రానికి నివేదిస్తామని చెప్పారు. వీలైనంత త్వరంగా సాయం అందించేందుకు సహకారాన్ని అందిస్తామని హామీనిచ్చారు. కేంద్రం బృందంలో సుప్రియా మాలిక్, అనూరాధ బట్నా, దీపాంకర్ సేథ్, ప్రదీప్‌కుమార్, మన్నూజీ ఉపాధ్యాయ, జయంతి, కె.పొన్నుస్వామి తదితరులు ఉన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

రాష్ట్ర బడ్జెట్లో ప్రజారోగ్యానికి 6శాతం నిధులు

- ప్రజారోగ్య వేదిక డిమాండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ అర్బన్)

ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు, మందులు, సిబ్బందిని అందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను, జిల్లా ఆస్పత్రులను బలోపేతం చేయాలని.. రాష్ట్ర బడ్జెట్లో కనీసం 6 శాతం నిధులు ఆరోగ్య రంగానికి కేటాయించాలని ప్రజారోగ్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్య వేదిక (జన స్వస్త్ అభియాన్) ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య బడ్జెట్ - ప్రజారోగ్యం" అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ప్రజారోగ్య రంగంలోని ప్రజాసంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవి.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.హనుమయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తే సామాన్యులకు వైద్య సేవలు మరింత దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రయివేటీకరించడమే అవుతుందన్నారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 31.2 శాతం మంది ఐదేళ్లలోపు పిల్లల్లో సరైన శారీరక మానసిక ఎదుగుదల లేదని, 29.6 శాతం మందిలో ఎత్తుకు తగిన బరువు లేరని, 54 శాతం మంది గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లల్లో బరువు తక్కువ పిల్లలు రాష్ట్రంలోనే అత్యధిక మంది ఉన్నారని, ఇది గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపం తీవ్రతను సూచిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సరిపడా సిబ్బంది, పరికరాలు, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు, ప్రజారోగ్య వేదిక ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.విజయ ప్రకాష్, ఐద్వా నాయకులు రమాదేవి తదితరులు మాట్లాడారు.

ఆర్‌టిజిఎస్ సహకారం ముఖ్యం : నాదెండ్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పనితీరులో ఆర్‌టిజిఎస్ సహకారం ముఖ్యమైందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను ప్రజలకు ఒక పద్ధతి ప్రకారం అందించడంలో ఇది సహకరిస్తుందన్నారు. సచివాలయంలోని ఆర్‌టిజిఎస్‌ను మంత్రి గురువారం సందర్శించారు. శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్టమైన కాలపరిమితి పెట్టుకుని, జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఆర్‌టిజిఎస్‌తో అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ఇది తన వద్ద ఉన్న డేటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు. వివిధ శాఖల్లోని అపారమైన డేటా లభ్యమవుతోందని, దీనిని ఒకేచోట అనుసంధానం చేసేందుకు ఆర్‌టిజిఎస్ డేటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డీప్ టెక్ సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని ఈ డేటాను విశ్లేషించి ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం అందించడానికి సహకరిస్తుందని చెప్పారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిజిఎస్ సిఇఒ కె.దినేష్‌కుమార్, డిప్యూటీ సిఇఒ ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం, పాలనా వైఫల్యం

- తిరుపతి ఘటనపై రోజా, అంబటి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిర్లక్ష్యం, పాలనా వైఫల్యం వల్లే తిరుపతిలో తొక్కిసలాట జరిగిందని, ప్రమాదాన్ని తక్కువ చేసి చూపేందుకు ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రులు ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. ఘటనపై పూర్తి పారదర్శకంగా దర్యాప్తు చేయాలని, నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తొక్కిసలాటకు కారకులైన వారికి శిక్ష పడేదాకా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తోందని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు బిఎన్‌ఎస్ 194 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని, దాన్ని 105 కింద మార్చాలని డిమాండ్ చేశారు. కుప్పం పర్యటనలో జిల్లా అధికారులు ఆయన చుట్టూ తిరిగి తిరుపతిలో ఏర్పాట్లు మర్చిపోయారని అన్నారు. . హైదరాబాద్‌లో అల్లు అర్జున్ వెళ్లిన సినిమాలో మహిళ చనిపోతే ఆయన్ను బాధ్యుడిని చేశారని, ఇక్కడ కూడా అంతే చేయాలన్నారు. హైందవ శంఖారావం నిర్వహించిన పెద్దలు ఇప్పుడు బయటకు వచ్చి నిర్లక్ష్యంపై నిలదీయాలని అన్నారు. తొక్కిసలాట జరిగితే అధికారులపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేయడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. టిటిడి ఛైర్మన్, ఇఒ, జెఇఒలను నియమించిందే చంద్రబాబు అని, ఆయనే అధికారులపై నిందలు మోపి తప్పించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడుతానన్న పవన్ ఏమయ్యారని ప్రశ్నించారు. తిరుపతి ఎస్‌పి వైసిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ తన విధులను మర్చిపోయారని విమర్శించారు. ఇదే అంశంపై ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి, లిడ్‌క్యాప్ మాజీ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ కూడా స్పందించారు. కేసు నమోదుచేసిన సెక్షన్లు మార్చాలని డిమాండ్ చేశారు. ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDL. DISTICT JUDGE AT KARIMNAGAR.
I.A.No. 281 - 2024
in
I.A.No. 116 - 2024
in
M.V.O.P. No. 260 - 2019

Between:-
MOHD FASIUDDIN ...Petitioner.
And
Thooti Kanakeswara Rao and others ...Respondents.

To
1. Thooti Kanakeswara Rao, S/o. Venkarao, Age 38 years, Occupation; Driver R/o. H.No. 15-37/1, Konerupalli village o Nuzvid of Krishna District, A.P. State. (Driver of Lorry bearing No. AP-20-V-7477)
2. Shaik Gouse, S/o. Karimulah, Age 50 years, R/o. H.No. 12-354, Gandhinagar, Nuzividu Village and Mandal, Krishna District. (Owner of Lorry bearing No. AP-20-V-7477)
3. The Oriental Insurance Company Limited, Represented by its Branch Manager, D.No. 7-64. Siri Arcade, Busstand Road, Near Apsara Theatre, Nuzvid 521021. *(Insurance Policy No.462193/31/2018/594, Valid from 26-12-2017 to 25-12-2018.)* ...Respondents.

Whereas the above named Petitioner filed a Petition Under Section 166 (1) (a) of M.V. Act for grant of compensation on account of the injuries Mohd Fasiuddin in a motor vehicle accident involving the **Lorry bearing No. AP-20-V-7477** above mentioned driver, owner, Insurence company Repondents 1 to 3 whereas the Notices sent to you by the Court several times and by post are returned as un-served. Hence substitute service is ordered against you.

Take Notice that the above O.P. is stands **posted to 22-01-2025** for your appearance and Counter if any, and in case your failure to appear by person or through an Advocate on the said date at 10.30 a.m. before the Court mentioned above, the matter will be heard and determined in accordance with law.

//BY ORDER OF THE COURT//
Sd/-
(E. DILLESHWAR REDDY)
Advocate, Karimnagar,
Telangana State.

తొక్కిసలాట వెనుక...

అసలేం జరిగింది?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన చీకటిరోజుగా మిగిలిపోయింది. ఆరుగురు మృతి చెందగా 35 మంది క్షతగాత్రులయ్యారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా వైకుంఠ ద్వారాల ద్వారా వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటే పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏకాదశి, ద్వాదశే కాకుండా పదిరోజుల పాటు పర్వదినాలుగా ప్రకటిస్తూ వైకుంఠ ద్వార దర్శనాలను తెరచే ఉంచేలా నిర్ణయం తీసుకున్నారు. గత టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హయాంలో ఐదేళ్ల పాటు తిరుపతి నియోజకవర్గం ఆధార్ కార్డు ఉన్న అందరికీ 8 నుంచి 10వేల టికెట్లను తిరుపతిలోనే కౌంటర్లు పెట్టి ఇచ్చేవారు. కేవలం 'లోకల్' వారికే ఈ టోకెన్లు ఇచ్చే విధానం నడిచేది. అయితే ఈసారి భక్తులకు నిబంధనలు విధించారు. టోకెన్ ఉంటేనే శ్రీవారి దర్శనం ఉంటుందని నెలరోజులుగా సమీక్షల పేరుతో ప్రచారం చేశారు. తిరుపతిలో ఎనిమిది చోట్ల, తిరుమలలో ఒకచోట టోకెన్ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భక్తులంతా తమ ఆధార్‌కార్డులతో టోకెన్ పొందాలని భారీ ప్రచారం చేశారు. దీంతో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి, ఉత్తరాది ప్రాంతాల నుంచి తిరుపతి భక్తులు తరలివచ్చారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి కావడంతో ఆఖరి టోకెన్లు 70 వేలను గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఇస్తామని ప్రకటించారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచే క్యూలైన్లలో భక్తులు నిల్చున్నారు. బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్లోని కౌంటర్ జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా ఈ కౌంటర్‌కు వేలాదిగా చేరుకున్నారు. రాత్రి ఎనిమిది గంటల సమయంలో భక్తుల రద్దీగా ఉండడంతో వచ్చిన జనాలను ఎదురుగా ఉన్న పార్కులో ఉంచి తాళాలు వేశారు. ఓ పక్క ఆకలి, మరో పక్క టోకెన్లు అందవేమోనన్న ఆందోళన. ఈ నేపథ్యంలోనే 8.40 గంటలకు 50 సంవత్సరాల వయస్సున్న ఓ మహిళ తనకు గుండెల్లో నొప్పిగా ఉందని, ఊపిరాడలేదని, తనను బయటకు తీసుకెళ్లాలని పోలీసులను ప్రాధేయపడింది. అప్పటివరకూ మూసి ఉన్న మెయిన్ గేటును క్రైం డిఎస్‌పి రమణకుమార్ ఆదేశాల మేరకు గేటు తీసి మహిళను బయటకు తీసుకొచ్చారు. 50 మంది జనసేన కార్యకర్తలు వాళ్లంతా తమ వాళ్లను, లోనికి పంపించాలని ఆ సందర్భంగా జనసేన ద్వితీయశ్రేణి నాయకుడు డిఎస్‌పిని కోరారు. ఆ 50 మందిని లోపలికి అనుమతించారు. దీంతో వెనక ఉన్న భక్తులు టోకెన్లు ఇచ్చేస్తున్నారని, తాము వెనుకబడిపోతామని, కొత్తవారిని లోనికి ఎలా అనుమతిస్తారని మండిపడ్డారు. ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. 50 మందిని పైగా తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అక్కడే విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్య స్వాతి (37), కంచరపాలెం శాంతి (35), మద్దెలపాలెం రజని (47), నరసరావుపేట రామచంద్రాపురానికి చెందిన బాబునాయుడు (51), తమిళనాడు రాష్ట్రం పొల్లాచ్చి గ్రామానికి చెందిన నిర్మల (45) స్పృహ తప్పి కోమాలోకి వెళ్లిపోయారు. వీరితో పాటు అస్వస్థతకు గురైన 35 మందిని బయటకు తీసుకొచ్చారు. అంబులెన్స్ కోసం 45 నిమిషాల పాటు వేచి ఉండాల్సి వచ్చింది. వేరే అంబులెన్స్‌లు రప్పించి బాధితులను ఆస్పత్రులకు తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందారని నిర్ధారించారు. ఇదే ఘటన శ్రీనివాసంలోనూ జరిగింది. అక్కడ జరిగిన స్వల్ప తొక్కిసలాటలో తమిళనాడు రాష్ట్రం మేచారి గ్రామం సేలంకు చెందిన మల్లిక (50) ఆస్పత్రికి తీసుకెళ్లేలోపు అంబులెన్స్‌లో మృతిచెందారు. అయితే టిటిడి చైర్మన్ మాత్రం డిఎస్‌పి గేటు తీయడం వల్లనే ఈ ప్రమాదానికి కారణమని వెల్లడించారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో భక్తులకు టోకెన్లు ఇచ్చి టైంస్లాట్ ఇస్తారు. అయితే ఈసారి ఎక్కడా టికెట్లను అనుమతించకుండా, టోకెన్ల జారీ కేంద్రాలను ఏర్పాటు చేసి లోకల్, నాన్‌లోకల్ వారినందరినీ రప్పించడంతో తొక్కిసలాట ఘటన జరిగిందన్నది జనవాక్యం.

విశాఖ, నర్సీపట్నంలో విషాదం

ప్రజాశక్తి-విశాఖపట్నం

తిరుమల తిరుపతి దేవస్థానం వైకుంఠ ఏకాదశి టోకెన్ల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో విశాఖ నగరానికి చెందిన ముగ్గురు మహిళలు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందడంతో ఆయా ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. జివిఎంసి 55వ వార్డు పరిధి కంచరపాలెం ఇందిరానగర్-5కు చెందిన సుమారు 15 మంది వైకుంఠ ద్వార దర్శనానికి వెళ్లారు. బుధవారం జరిగిన తొక్కిసలాటలో కండిపల్లి శాంతి (35) మృతి చెందారు. ఆమె భర్త వెంకటేష్ కంచరపాలెం మెట్ట వద్ద ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. జివిఎంసి 43వ వార్డు పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన సూరిశెట్టి లావణ్య స్వాతి (38) ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఆమె భర్త సతీష్ విశాఖలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మద్దిలపాలెం రామాలయం ప్రాంతానికి చెందిన జి.రజని(47) భర్త జి.లక్ష్మణ రెడ్డి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లికి చెందిన బొడ్డేటి నాయుడుబాబు (55) బీరువాల షాపులో పని చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు.

సహకార రుణాలలో అక్రమాలు

- **నకిలీ రైతులు, డాక్యుమెంట్లు ఫోర్జరీ**
- **30 మందిపై కేసు, 11 మంది అరెస్టు : ఎస్‌పి**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి నకిలీ రుణాలు పొందిన, వారికి సహకరించిన 30 మందిపై గుంటూరు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటి వరకు ఒక రిటైర్డు తహాశీల్దార్‌తో సహా 11 మందిని అరెస్టు చేశామని, ఇంకా 19 మందిని అరెస్టు చేయాల్సి ఉందని ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్తిపాడు మండలం చినకొండ్రుపాడు సొసైటీతోపాటు పలు సొసైటీల ద్వారా రూ.5 కోట్ల వరకు నకిలీ రుణాలు ఇచ్చారని తెలిపారు. రైతుల పేరు మీద పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఇతర డాక్యుమెంట్లను నకిలీవి సృష్టించి క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులంతా వాటాలు పంచుకుని నకిలీ రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పశ్చిమ వీరాయాపాలెం గ్రామానికి చెందిన ఉన్నగిరి. లింగేశ్వరరావు పేరు మీద చిన్నకొండ్రుపాడు ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీలో రూ.6 లక్షలు రుణం తీసుకున్నట్టు తెలుసుకుని గత ఏడాది సెప్టెంబరు 18న ఫిర్యాదు చేయగా ఈ కుంభకోణం వెలుగుచూసిందన్నారు. రుణమాఫీ పథకాన్ని ఉపయోగించుకుని నకిలీ రైతులను సృష్టించి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. 30 మంది నిందితులను గుర్తించామని, వీరిలో 11 మందిని అరెస్టు చేశామని చెప్పారు. మండ్రు సీతారామాంజనేయులు అనే వ్యక్తి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేస్తారని, ఆవుల తిరుపతిరెడ్డి ఆధార్ కార్డులో అడ్రస్‌లు పాన్ కార్డులను క్రియేట్ చేస్తారని, నకిలీ రైతులను తిరువీధుల యోగయ్య, తురుమెల్ల వెంకట సందీప్ సమకూరుస్తారని తెలిపారు. మాచవరం మాజీ తహాశీల్దార్ గర్నెపూడి లేవి, ప్రతిపాడు సహకార సంఘం మాజీ బ్రాంచ్ మేనేజరు బొల్లినేడి రవికుమార్ నిందితులకు సహకరించారని వెల్లడించారు. అరెస్టైన వారిలో సోమేపల్లి నాగరాజు, జిల్లెళ్లమూడి ప్రభాకర్, తిరువీధుల యోగయ్య, ముండ్రు సీతా రామాంజనేయులు, సుంకర వెంకటేశ్వర్లు, తురుమెళ్ల వెంకట సందీప్ కుమార్, ఎ సందీప్, నేమలపురి శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు, బత్తుల లక్ష్మీ నారాయణ, ఆవుల తిరుపతి రెడ్డి, గర్నపూడి లేవీని అరెస్టు చేసినట్టు ఎస్‌పి వివరించారు.

మాతృభాషను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం

- **కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ**

ప్రజాశక్తి - రాజానగరం

తెలుగు మహాసభలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ శాఖ మంత్రి శ్రీనివాసవర్మ

మాతృభాషను నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని, మాతృభాషపై పట్టు ఉంటే మిగిలిన భాషలు వస్తాయనే నిజాన్ని గుర్తించాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) ప్రాంగణంలో చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న 2వ ప్రపంచ తెలుగు మహాసభ గురువారంతో ముగిసింది. జిజియు కులపతి కెవివి.సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా శ్రీనివాసవర్మ, ప్రత్యేక అతిథులుగా మాజీ ఎంపి కనుమూరి బాపిరాజు, అన్నపూర్ణ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడుతూ.. మమ్మీడాడీ సంస్కృతి నుంచి అమ్మానాన్న అని పిలిపించుకునేలా విధానం మారాలన్నారు. ఎన్‌టిఆర్ తెలుగు భాషకు ప్రాధ్యాన్యత ఇచ్చారని, దాన్ని కొనసాగించాలని తెలిపారు. వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా తెలుగు భాష అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణకు టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీని కోసం ఉత్తరాంధ్రలో, కోస్తాలో, రాయలసీమలో ఉన్న మాండలికాలను అధ్యయనం చేయించి గ్రంథస్తం చేయాలనే ఆలోచన చేస్తున్నామని ఎతలిపారు. తెలుగు భాషాభివృద్ధికి, వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నంది నాటకోత్సవాలను మళ్లీ పునరుద్ధరిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి మాట్లాడుతూ తెలుగు భాషను రక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

ప్రాథమిక విద్యను పునరుద్ధరించి తెలుగు భాషాలోనే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, బండారు సత్యానందరావు, దాట్ల సుబ్బరాజు, , జిజియు ఉపకులపతి ఉదయగిరి చంద్రశేఖర్, జిజియు ప్రో ఛాన్సలర్ కె .శశికిరణ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కార్యక్రమాలు

ద్విసహస్రావధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ, శతావధాని కడిమెళ్ల వరప్రసాద్, కవి అందెశ్రీ తెలుగు పద్యాలు ఆలపించారు. వాటి అర్థాలను వివరించారు. తమిళనాడుకు చెందిన ప్రముఖ కవి అందెశ్రీ పాడిన 'మాయమై పోతున్నాడమ్మ మనిషి అన్నవాడు' అనే పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ తెలుగులో చెప్పిన కవిత్వం ఆహుతులను ఆకట్టుకుంది. చిన్నారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథు లును నిర్వాహకులు సత్కరించి జ్ఞాపికలు అందించారు.

మరణించిన యాత్రికులకు నివాళి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తొక్కిసలాటలో మృతిచెందిన తిరుమల యాత్రికులకు తిరుపతి పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ఎదురుగా గురువారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ టి.సుబ్రమణ్యం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మృతులకు జోహార్లు అర్పిస్తూ, కుటుంబాలకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, క్షతగాత్రులకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఉన్నతస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రిపబ్లికన్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పూతలపట్టు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి పి. సాయి లక్ష్మి, సిఐటియు నేతలు జయచంద్ర, మాధవ్, ఆర్ లక్ష్మి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రవి పాల్గొన్నారు.

చెత్తను తరలించే వాహన డ్రైవర్లను విధుల్లో కొనసాగించాలి

- **ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణాల్లో చెత్త తరలించే వాహన డ్రైవర్లను విధుల్లో కొనసాగించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండు చేశారు. చెత్తపన్నును రద్దు చేయడం పట్ల తమ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో దానిని సాకుగా తీసుకుని చెత్తను తరలించే వాహన డ్రైవర్ల ఉపాధికి గండికొట్టే చర్య లు సబబుకావని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లందరు మూడు నాలుగేళ్ల నుండి ప్రమాదకరమైన విషవాయువుల మధ్య కూడా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఇన్నాళ్లూ కాంట్రాక్టర్ల దోపిడీకి గురయ్యారని, ఒక్కో వాహనానికి నెలకు 62 నుండి 63 వేల రూపాయలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంటే వారు డ్రైవర్లకు రూ.10 వేల నుండి రూ.15 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఒక్కో వాహనంపై నెలకు రూ.30 వేల నుండి రూ.33 వేలు కాంట్రాక్టర్లకు మిగులుతున్నాయని తెలిపారు. ఇటువంటి సమయంలో కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు ఆదా చేయడంతోపాటు డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్రైవర్లతో వెట్టి చాకిరీ చేయించడమే కాకుండా ఐదు ఆరు నెలలు జీతాలు చెల్లించలేదని, అడిగిన వారిని విధుల నుండి తొలగించారని తెలిపారు. క్లాప్ డ్రైవర్ల ఉపాధిని కాపాడి మున్సిపాలిటీల నుండి జీతాలు చెల్లించాలని కోరారు.

మూగజీవాలపైకి దూసుకెళ్లిన లారీ

15 గొర్రెలు మృతి, కాపరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై జ్వాలాపురం క్రాస్ సమీపంలో గొర్రెల మందపై ఓ లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో 15 మూగజీవాలు మృతి చెందాయి. కాపరి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం కోడేకండ్ల గ్రామానికి చెందిన ఓబుళపతి తన భార్యతో కలిసి జీవాలకు మేత కోసం వాటిని తీసుకువెళ్తుండగా జ్వాలాపురం క్రాస్ నుంచి రోడ్డు దాటిస్తున్న సమయంలో కదిరి నుంచి బత్తలపల్లికి వెళ్తున్న లారీ వేగంగా వచ్చి మందపైకి దూసుకెళ్లింది. లారీ వస్తున్న విషయాన్ని గుర్తించి దానిని ఆపేందుకు ఓబుళపతి అడ్డుగా వెళ్లగా అతన్ని ఢీకొట్టింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో 15 మూగ జీవాలు మరణించాయి. మరో 25 తీవ్రంగా గాయపడ్డాయి. సమీప రైతులు, కూలీలు ఘటనాస్థలికి చేరుకుని ఓబుళపతిని చికిత్స నిమిత్తం ఆర్‌డిటి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని వదిలి లారీ డ్రైవర్ పారిపోయాడు. ప్రమాదంపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల కొనుగోలుకు రుణం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **28.08.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. పఠాన్ జానీబాషా, 2. పఠాన్ మస్తాన్‌బి** లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **24.08.2024** నాటికి **రూ.4,62,834.63పై.లు (రూపాయలు నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మరియు అరవై మూడు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **07 జనవరి, 2025న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు డిమాండ్ నోటీసు తేదీ నుండి తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలు **౦24.08.2024** నాటికి **రూ.4,62,834.63పై.లు (రూపాయలు నాలుగు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మరియు అరవై మూడు పైసలు మాత్రమే)** లను మరియు దానిపై వడ్డీతోసహా చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ:
పల్నాడు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపాలిటీ, ఆం.ప్ర-522616 వద్ద దానిలో 397చ.అ.ల సైటులో ఏదైతే ఏసిసి ఫ్లేక్స్ రూఫ్డ్ ఇంటిలో 51.51చ.గ.లు లేదా 43.27చ.మీ.ల విస్తీర్ణపు సైటు, బ్లాక్ నం.9, పురుషోత్తంపట్నం గ్రామం, డోర్ నం.79/2, డోర్ నం. 9-141/ఎ, అసెస్మెంట్ నం.1020018639 గల ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు: షేక్ ఇమామ్ సాహెబ్ గోడ-17.10అ.లు, పడమర: షేక్ మస్తాన్ సైటు-17.10అ.లు, ఉత్తరం:** కొత్తూరి నాగ రత్నమ్మ ఇంటి గోడ-**26.00అ.లు, దక్షిణం:** దాసరి జీవరత్నం సైటు-**26.00అ.లు.,**

తేది: 07.01.2025,
ప్రదేశం: ఆం.ప్ర.
లోన్ ఖాతా నం: 89339883.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: శ్రీ బాజీ షేక్, తండ్రి: ఖాసిం, 2-20, ఇందిరా నగర్, పోరంకి, విజయవాడ, కృష్ణా-520007, ఆంధ్రప్రదేశ్.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ బాజీ షేక్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.04-12-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.26-02-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.04-12-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, ఎస్.ఆర్.ఓ పటమట, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 122/1ఏ, ప్లాట్ నెం.9లో 288.88 చ.గ.లలో 45.97 చ.గ.ల అవిభక్త, అనిశ్చితపు ఉమ్మడి స్థలంకు హద్దులు: **తూర్పు:** 30.0 అడుగుల వెడల్పు పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** చల్లగుళ్ళ హైమావతి గారి ఆస్తి, **పడమర:** కానూరు మధుసూదనరావు గారి ఆస్తి, **ఉత్తరం:** అడుసుమిల్లి రమాదేవి గారి ఆస్తి. **షెడ్యూల్-బి:** కృష్ణాజిల్లా,ఎస్.ఆర్.ఓ పటమట, పెనమలూరు మండలం, కానూరు గ్రామపంచాయితీ, షెడ్యూల్-ఏ లో నిర్మించిన శారదా నిలయం, రెండవ అంతస్తు 120 చ.అడుగుల విస్తీర్ణం మరియు 100 చ.అడుగుల కార్ పార్కింగ్, 1100 చ.అడుగుల ప్లింత్ ఏరియా, బాల్కనీతో సహా గల ఫ్లాట్ నెం.ఎస్.ఎఫ్-1కు హద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 07-01-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. ఫేవరెట్ ఫ్లెక్స్, ప్రొ. కాసిన సూర్య ప్రకాష్ రెడ్డి, డి.నెం.7-14-38, 6వ లైన్, 2వ క్రాస్ రోడ్డు, వల్లూరివారితోట, గుంటూరు-522002. **2. శ్రీ కాసిన సూర్య ప్రకాష్ రెడ్డి,** తండ్రి: రామకృష్ణ రెడ్డి, డి.నెం.25-16-48/ఏ, పొగాకు బోర్డు ఎదురుగా, 12/3 లేన్, శ్రీనివాసరావుపేట, గుంటూరు-522004. **3.శ్రీమతి షేక్ సబీహా భాను,** భర్త: కాసిన సూర్య ప్రకాష్ రెడ్డి, డి.నెం.25-16-48/ఏ, పొగాకు బోర్డు ఎదురుగా, 12/3 లేన్, శ్రీనివాసరావుపేట, గుంటూరు-522004.
విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కాసిన సూర్య ప్రకాష్ రెడ్డి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.
చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.18-03-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.
పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.09-09-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.
ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.
మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.
విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.
ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.18-03-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
డాక్యుమెంట్ నెం.5825/2016, తేది: 17-10-2016: గుంటూరు, అమరావతి రోడ్డు, కొరిటెపాడు, టెలికాం నగర్, 2వ లేన్, డి.నెం.145/2, దగ్గరి డోర్.నెం.11-286లో పడమర వైపు 25 అడుగుల వెడల్పు రోడ్డు ఉంది, 150.00 చ.గ.ల నివాస ఖాళీ స్థలం కాసిన సూర్య ప్రకాష్ రెడ్డికి చెందినది, హద్దులు: **తూర్పు:** విక్రేత ఇతరులకు అమ్మిన ఆస్తి-27'-00", **ఉత్తరం:** కరసాని రామి రెడ్డి, కరసాని జయ చంద్ర రెడ్డి గారికి చెందిన ఆస్తి-50'-00", **పడమర:** 25 అడుగుల రోడ్డు-27'-00", **దక్షిణం:** కాంతం నిర్మలా దేవి గారికి చెందిన ఆస్తి-50'-00".

తేది: 06-01-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు
NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) / హామీదారు(లు): 1) **శ్రీ బసవ వెంకట రాజు (ఋణగ్రహీత),** తండ్రి: బసవ రాధాకృష్ణ, ఫ్లాట్ నెం. ఎఫ్.ఓ.ఎఫ్-3, 4వ అంతస్తు, కస్తూరి స్కూల్ దగ్గర, శ్రీ లక్ష్మీ కృష్ణ రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణా-521108. 2) **శ్రీ బసవ వెంకట రాజు,** తండ్రి: బసవ రాధాకృష్ణ, హెచ్.ఐ.జి-152, హౌసింగ్ బోర్డ్ కాలనీ దగ్గర, భవానీపురం విజయవాడ, కృష్ణా-520012. 3) **శ్రీమతి బసవ స్వరాజ్య కుమారి,** భర్త: బి.రాధాకృష్ణ, ఓల్డ్-ఎం.ఐ.జి-71/5, హెచ్.బి కాలనీ, భవానీపురం, విజయవాడ-520012. 4) **శ్రీ గల్లా ఫణి భూషణరావు,** తండ్రి: జి.వెంకటేశ్వరరావు, డి.నెం. 77-52-2, ప్రకాష్ నగర్, పాయకాపురం, విజయవాడ-520015.

నేచర్ ఆఫ్ లిమిట్	ఎన్.పి.ఏ తేదీ 29-12-2022 నాటికి బకాయి మొత్తం(రూ.)	ది. 30-12-2022 నుండి ది. 30-11-2024 వరకు వర్తించని వడ్డీ	బకాయి మొత్తం (రూ.)
హౌసింగ్ లోన్	రూ. 27,22,684.24 పై	రూ. 5,05,368.00 పై	రూ. 32,28,052.24 పై

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: ఏ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం.78/1, మొత్తం 290.4 చ.గ.లు లేదా 242.81 చ.మీ.లలో అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా గల 24 చ.గ.లు లేదా 20.06 చ.మీ.ల ఇంటి స్థలం, సబ్ రిజిస్ట్రార్, గుణదల ఫైల్‌పై 290.4 చ.గ.ల స్థలం ఉంది దానికి హద్దులు **తూర్పు:** కర్ల శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** లావు సరోజిని గారి ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** వీరెళ్ళ కమల గారి ఆస్తి. బి-షెడ్యూల్: పై షెడ్యూల్-ఏ లోనిర్మించిన శ్రీ లక్ష్మీ కృష్ణ రెసిడెన్సీ, 4వ అంతస్తులో ఫ్లాట్ ప్లింత్ ఏరియా 730 చ.అ.లు, కామన్ ఏరియా 70 చ.అ.లు, పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు, సాధారణ వినియోగాలు నీరు, డ్రైనేజీ, లిఫ్ట్, మెట్లు మరియు కామన్ ఏరియాస్ మొదలైన వాటితో గల ఫ్లాట్ నెం. ఎఫ్.ఓ.ఎఫ్-3కు హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్ & మెట్లు, **దక్షిణం:** శూన్యాకాశము.

అమ్మా/ అయ్యా,
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్** అకౌంట్ క్రింద మా **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైన దున మీ ఖాతాను ది.29-12-2022న నిరర్ధక ఆస్తిగా (NPA) వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములలో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి **తేది.30-12-2022** నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 18-01-2023 & 10-12-2024 తేదీన జారీ చేసిన మునుపటి డిమాండ్ నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది : 04-01-2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

వంచన తగునా?

కార్పొరేట్లకు ప్రజాసంపద కట్టబెట్టడమే అభివృద్ధిగా ప్రచారం చేసుకోవడం మినహా, ప్రజల మనోభావాలకు ఏమాత్రం విలువనివ్వని ప్రధాని మోడీ తీరు మరోసారి బట్టబయలైంది. విశాఖలో ఆర్భాటంగా రోడ్‌షో, భారీ బహిరంగ సభ నిర్వహించి... మాటమాత్రంగానైనా విశాఖ ఉక్కు కర్మాగారం గురించి ప్రస్తావించకుండా వెనుదిరగడం దారుణం. ఆంధ్రుల హక్కుగా, ప్రజా ఉద్యమ ఫలంగా సాకారమైన విశాఖ ఉక్కు గొంతు నులిమేందుకు గత పదేళ్ల నుంచి మోడీ సర్కారు చేయని ప్రయత్నమే లేదు! 32 మంది ప్రాణత్యాగంతో పురుడుపోసుకుని... తూర్పుతీరాన ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ పరిశ్రమగా విశాఖ అభివృద్ధిలో సమున్నత పాత్ర పోషిస్తున్న ఈ సంస్థకు సొంత గనులివ్వకపోగా, ప్లాంట్‌లోని విభాగాలన్నింటినీ నిర్వీర్యం చేస్తుండటం, దశలవారీగా కార్మికులను తొలగిస్తుండటం, సిబ్బందికి సక్రమంగా వేతనాల్వికపోవడం కేంద్రం విద్రోహ చర్యే! భారీసభలో ప్రధాని నోరుమెదపకపోవడం, ఆయన ముందు సిఎం, డిప్యూటీ సిఎం పల్లెత్తు మాట్లాడకపోవడం నమ్మి గెలిపించిన ప్రజలను వంచించడమే.

20 మిలియన్ టన్నుల ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ ఉండి, 22 వేల ఎకరాలకుపైగా భూమి ఉన్న విశాఖ ఉక్కు భవితను చిదిమేసేందుకు సిద్ధమైన ఎన్‌డిఎ సర్కారును ఏమనాలి? ప్రధానిని గ్లోబల్ లీడర్ అంటూ కీర్తించిన చంద్రబాబు... ప్రైవేటురంగంలో నక్కపల్లిలో కొత్తగా ఆర్సిలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం చేసిన వినతులను, ప్రధాని ఆమోదాలనూ గొప్పగా చెప్పుకున్నారే! దానికి ఎటువంటి మౌలిక వసతులు లేని విషయం గుర్తులేదా? మిట్టల్ కోసం పైపులైన్ ద్వారా ఐరన్ ఓర్ సరఫరా చేయాలని కోరగా, ప్రధాని సరేనన్నారని, 'ఇంతకంటే... విశాఖ ప్రజలకు ఏం కావాలి?' అని సభా ముఖంగా ముఖ్యమంత్రి ప్రశ్నించడం ఎంతవరకు సబబు? మిట్టల్ పరిశ్రమ విశాఖ ఉక్కును బలిగోరుతుందని, ఆ ఐరన్‌ఓర్ ఈ ప్రభుత్వరంగ సంస్థకు రావాల్సిందేనని, దీని పరిరక్షణకు నాలుగేళ్లకుపైగా సాగుతున్న ఉద్యమం, ప్రజల మనోభావాలు తెలియనట్టు ప్రధాని, సిఎం వ్యవహరించడం తగునా? నాలుగు నెలలుగా జీతాల్లేక 12 వేల మంది పర్మినెంట్ కార్మికుల కుటుంబాలు విలవిల్లాడుతున్నా కూటమికి పట్టదెందుకు? ప్రత్యేక హోదా సహా రాష్ట్రానికి అన్నింటా శఠగోపం పెట్టి, ఉక్కును కార్పొరేట్లకు పందేరం చేస్తున్న ప్రధాని మోడీ పట్ల ఎక్కడ లేని విధేయత చూపుతూ... అఖండ మెజారిటీతో అసెంబ్లీ, పార్లమెంట్లకు పంపిన విశాఖ వాసుల పట్ల చూపే కృతజ్ఞత ఇదేనా? రెండేళ్ల క్రితం ప్రధాని సభలో విశాఖ ఉక్కు అంశాన్ని ప్రస్తావించలేదంటూ అప్పటి సిఎం జగన్ పార్టీని దుమ్మెత్తిపోసిన కూటమి ఇప్పుడు అందుకు భిన్నంగా చేసిందేమిటి? అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో ఒక్కసారైనా కేబినెట్‌లో ఈ అంశాన్ని చర్చించారా? నక్కపల్లి వద్ద మిట్టల్ కంపెనీకి ఎంత రాయితీలు, భూమి, విద్యుత్ ఇవ్వాలి? పోర్టు లింకేమిటి? అన్న విషయాలు రెండుసార్లు చర్చించినా... ఒక్కసారి కూడా ఎందుకు విశాఖ ప్లాంట్ గురించి చర్చించదు? నిలదీయడానికి... ప్రశ్నించడానికే పార్టీ పెట్టానన్న జనసేన అధినేత నోరుమెదపరెందుకు? విభజన హామీల్లో ఇచ్చినట్లు, గత ప్రభుత్వం చెప్పినట్లు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? మిట్టల్ పరిశ్రమను అక్కడే ఏర్పాటు చేస్తే ప్రాంతీయ అసమానతలకు కూడా నిలువరించవచ్చు కదా? విశాఖ ఉక్కుతో పాటు, రాష్ట్రాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల విషయాల ప్రస్తావన లేదెందుకు? గత పాలకుడి పాపాలన్నీ సరిదిద్దుతున్నామని చెప్పుకుంటున్న కూటమి పెద్దలు గంగవరం పోర్టులో 16 శాతంగా ఉన్న రాష్ట్రప్రభుత్వ వాటాను వదిలేసుకోవడం గురించి ఎందుకు మాట్లాడరు? 2033 నాటికి చట్టప్రకారం రాష్ట్రప్రభుత్వానికి స్వాధీనం కావాల్సిన ఆ పోర్టును కుంభకోణాలతో అలరారుతున్న అదానీకి వైఎస్‌ఆర్‌సిపి సర్కారు వదిలేసుకోవడం వల్ల విశాఖ ఉక్కుకు ఏర్పడిన ముప్పు అర్థం కావడం లేదా? గంగవరం పోర్టును అనుసంధానించడంతోపాటు కేటాయించిన భూములు, వాటాలు వెనక్కి తీసుకుని విశాఖ ఉక్కుకు కేటాయించాలి. 'జీ హుజూర్' అనడం మాని... వ్యూహాత్మక విక్రయాలపై, ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గేలా మెడలు వంచాలి. పరిశ్రమ ఉసురుతీసే ఎత్తుగడలు మాని, ఊపిరిపోసే విధానం తీసుకోవాలి. మిట్టల్ స్టీల్‌ను రాయలసీమకు తరలించాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

మహనీయుల మాట



సమాజం మతం మత్తులో పడకుండా వుండాలంటే... మూఢ నమ్మకాలు తొలగిపోవాలంటే..
విద్యా విధానంలో మార్పు రావాలి.
చిన్న పిల్లలకు మతం బోధించకూడదు.
పాఠ్య ప్రణాళికలో మార్పు రావాలి.
శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి.

- థామస్ అల్వా ఎడిసన్,
ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Thomas A Edison

మానవ తప్పిదమే విషాదానికి కారణం

విమర్శ

మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని స్పష్ట మవుతున్నది. తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడు భక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తున్నది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు అపారమైన అనుభవం వున్నది. అయితే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తింది? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా చర్చ జరుగుతున్నది.

జరిగిన ఘటనలో వ్యక్తులకు, సంస్థలకు దురుద్దేశాలు ఆపాదించలేం. ఏ ఒక్కరూ ఇలాంటివి జరగాలనుకోరు. కాకపోతే ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం తదితర కారణాలతో తిరుపతిలో ఆరుగురు భక్తులు చనిపోయారు. 40 మంది క్షతగాత్రులయ్యారు.

కందారపు మురళి

వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికై చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది. తిరుపతిలో ఏర్పాటు చేసే టికెట్ కేంద్రాలు స్థానికులకు మాత్రమేనని గతంలో ప్రకటించేవారు. ఎవరైనా ఇతర ప్రాంతాల భక్తులు కౌంటర్ల దగ్గరకు వచ్చినా టికెట్లు ఇచ్చేవారు. ఈ దఫా లోపం ఏమంటే... టికెట్ లేని వారిని తిరుమల కొండకు అనుమతించబోమని యాజమాన్యం ప్రకటించింది. దీనివల్ల ముఖ్యంగా తమిళనాడు ప్రాంతం నుంచి చాలా పెద్ద సంఖ్యలో ఎలాగైనా వైకుంఠ ద్వారాలలో ప్రవేశం పొందాలనే ఆతృతతో భక్తులు తిరుపతి చేరుకున్నారు. బుధవారం ఉదయానికి దూర ప్రాంతాల నుంచి రాత్రంతా ప్రయాణం చేసి అలసిపోయిన భక్తులు టికెట్ కౌంటర్లకు చేరుకున్నారు. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి టికెట్లు ఇస్తారని ముందస్తుగా అధికారులు ప్రకటన చేసినా బుధవారం ఉదయం 10 గంటలకే కౌంటర్ల దగ్గరకు భక్తులు చేరుకోవడం మొదలైంది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి కనబడుతూనే ఉంది. పెరుగుతున్న సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ఘటన జరిగేది కాదు.

టిటిడి ఉన్నతాధికారులు, బోర్డు చైర్మన్ పలుమార్లు ప్రకటనలు చేశారు. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని ఏర్పాట్లు చేపట్టామని, 3,000 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో ప్రశాంతమైన వాతావరణంలో దర్శన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. ఇన్ని వేల మంది పోలీసులను కేటాయించామని చెబుతున్నా కౌంటర్ల దగ్గర భక్తులను నియంత్రించడానికి, క్రమబద్ధీకరించడానికి పోలీసులు పరిమిత సంఖ్యలో ఉండటం ఈ దుస్థితికి కారణంగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. టిటిడి టికెట్ కౌంటర్లను

తిరుపతిలోని మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్నది. వేల సంఖ్యలో జనం రావడం టికెట్లు పొందడం అనేది ప్రతి రోజూ జరిగేది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మూడు కౌంటర్లకు అదనంగా మరో ఐదు కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది. తిరుమల కొండపై స్థానికులకు బాలాజీ నగర్‌లో కౌంటర్ ఏర్పాటు చేశారు. మొత్తం తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది.

వాస్తవంగా ఒక్కో కౌంటర్ దగ్గర పది వేల మంది జనం వచ్చినా లైన్ కదులుతూ ఉంటే మేనేజ్ చేయడం పెద్ద సమస్య ఏమీ కాదు. ఇది టిటిడి ఉద్యోగులకు తెలిసిన విద్యే. వచ్చిన జనాన్ని నియంత్రించకపోగా కౌంటర్లకు తాళాలు వేసి లైన్లోకి జనాన్ని పంపకపోవడం దారుణం.

జన సమ్మర్ధంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో, నివాస ప్రాంతాల్లో సన్నని ఇరుకు దారులలో వీటిని ఏర్పాటు చేయడం, మలమూత్ర విసర్జనకు కూడా అవకాశం లేకుండా ఉండటం, ఆఖరుకు ఆహారం, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఎక్కడి నుంచో దూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి ఉండటం అడుగడుగునా కనిపించింది.

బైరాగి పట్టెడ లోనైతే గడ్డి తొక్కేస్తారన్న కారణంతో పార్కులో నీళ్లు పట్టేయడంతో ఎక్కడ కూర్చోవాలో తెలియక బురద నీళ్లలోనే వేల మంది నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. గంట గంటకు జనం విపరీతంగా పెరుగుతున్నా పోలీసుల సంఖ్యను పెంచాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆలోచన టిటిడి కి, ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీసులకు రాకపోవడం అన్యాయం. తిరుపతిలో ఏర్పాటు చేసిన దాదాపు అన్ని కేంద్రాల్లో ఈ తొక్కిసలాటలు, ఘర్షణలు జరిగాయి.

రెండు కేంద్రాల్లో భక్తులు మరణించారు. బైరాగి పట్టెడ కేంద్రంలో తొక్కిసలాట తర్వాత అంబులెన్స్ కోసం అర గంటకు పైగా నిరీక్షించాల్సి వచ్చిందంటే నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. దాదాపు అన్ని కేంద్రాల్లో గాయాలపాలైన వాళ్ళు, ఊపిరాడక ఇబ్బందులు పడిన వాళ్ళు, టికెట్లు వద్దని వెనక్కు వెళ్లిపోయిన వారు వందల సంఖ్యలో కనిపించారు. క్యూలైన్ల నిర్వహణలో అడుగడుగునా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది.

గతంలో క్యూలైన్ల ఏర్పాటును తిరుమల జెఇఓ ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు, టిటిడి ఉద్యోగులు సమన్వయంతో నిర్వహించేవారు. ఈ దఫా ప్రతిరోజూ సమీక్షలు చేయడం, గొప్పగా నిర్వహిస్తున్నామని ప్రకటనలు చేయడం వల్ల విపరీతమైన ప్రచారం లభించింది. పూర్వం వైకుంఠ ఏకాదశికి వచ్చేవాళ్ళకి టిక్కెట్ లేకపోయినా సర్వదర్శనానికి అనుమతించేవారు. ఈ దఫా టిక్కెట్ లేకపోతే తిరుమలకు రావడానికి వీల్లేదని ప్రకటన చేయడంతో ప్రతి ఒక్కరూ 'ఏదో రకంగా టిక్కెట్టు సంపాదించాలి. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాల'న్న ఆత్రుత ఈ తొక్కిసలాటకి కారణమైనట్టుగా కనిపిస్తున్నది.

గతంలో క్యూలైన్ల ఏర్పాటును తిరుమల జెఇఓ ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు, టిటిడి ఉద్యోగులు సమన్వయంతో నిర్వహించేవారు. ఈ దఫా ప్రతిరోజూ సమీక్షలు చేయడం, గొప్పగా నిర్వహిస్తున్నామని ప్రకటనలు చేయడం వల్ల విపరీతమైన ప్రచారం లభించింది. పూర్వం వైకుంఠ ఏకాదశికి వచ్చేవాళ్ళకి టిక్కెట్ లేకపోయినా సర్వదర్శనానికి అనుమతించేవారు. ఈ దఫా టిక్కెట్ లేకపోతే తిరుమలకు రావడానికి వీల్లేదని ప్రకటన చేయడంతో ప్రతి ఒక్కరూ 'ఏదో రకంగా టిక్కెట్టు సంపాదించాలి. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాల'న్న ఆత్రుత ఈ తొక్కిసలాటకి కారణమైనట్టుగా కనిపిస్తున్నది.

దర్శనం జరిగే పది రోజులూ టికెట్లు ఇచ్చే పద్ధతి గతంలో ఉండేది. ఇప్పుడు మూడు రోజులకు కుదించడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణంగా భక్తులు అంటున్నారు. దర్శనాల విషయంలో టిటిడి కి నిర్దిష్టమైన విధానాలు ఉన్నాయి. వాటి ప్రకారమే నడుస్తుంటుంది. టిటిడి ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం కంటే శ్రీవారి సేవకులను, పోలీసుల్ని నమ్ముకోవటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు ఉద్యోగులు వ్యాఖ్యానించారు.

స్థానికేతరులు తిరుపతి నగరంలో ఎక్కడ చూసినా కనబడ్డారు. జనం పెరిగిపోవడంతో స్కూలు నుంచి ఇళ్లకు వచ్చే పిల్లల బస్సులు సైతం ఆలస్యంగా నడిచాయి. ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. తిరుపతి నగర ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇలాంటి కేంద్రాలు నివాస ప్రాంతాల్లోనూ జనసమ్మర్ధం ఉండే ప్రాంతాల్లోనూ ఇరుకు వీధుల్లోనూ కాకుండా తారకరామా స్టేడియంలోనూ, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లలోనూ ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం, ప్రత్యామ్నాయాలను ఆలోచించక పోవడం వంటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

తిరుపతి ఘటన ఎవరికి ఎంత నష్టం? ఎంత లాభం? అనే లెక్కలు వేసుకుంటూ అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలు చేసుకోవడం దురదృష్టకరం. జరిగిన ఘటనలో బాధితులను ఆదుకోవడం, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన విధంగా వ్యవహరించాలన్న ఆతృత కంటే ఈ ఘటన నుంచి లాభం ఎంత పొందాలి? ఎదుటి వాళ్లకు నష్టం ఎంత చేయాలి? అన్న దాని మీద ఆత్రుత కనిపిస్తున్నది.

రానున్న పది రోజులలోను ఇదే రకంగా జనం వచ్చే పరిస్థితులు ఉన్నందున, మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విఐపి దర్శనాలు రద్దు చేశామని ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో తిరుమల కొండ మొత్తం వారితోనే నిండిపోయింది. విఐపి సంస్కృతి విపరీతంగా పెరిగిపోవడం, ప్రతిదానికీ లెక్కలు కట్టి డబ్బులు వసూలు చేయడం, దర్శనానికి సిఫార్సుల లేఖలు పెరిగిపోవడం పట్ల సామాన్య భక్తుల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. దైవ సన్నిధిలో సామాన్యుడికి సమానత్వం లేకపోతే ఎలా అనే ప్రశ్న అడుగడుగున సంధిస్తున్నారు. ఏ పాపం తెలియని అమాయకులైన భక్తులు వందలు, వేల మైళ్ళ దూరం నుంచి స్వామివారిని దర్శించుకోవాలన్న కాంక్షతో వచ్చి ప్రాణాలు కోల్పోయారు. మృతుల నష్టపరిహారం విషయంలో ప్రభుత్వ ప్రకటన సమంజసంగా లేదు. చనిపోయిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఆధ్యాత్మిక సంస్థ టిటిడి పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా వ్యవహరించాలి.

/ వ్యాసకర్త టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు, తిరుపతి /

కవిత్వం

హీరోలు జీరోలు

తెర మీద వాళ్ళు హీరోలే కానీ...
వాస్తవంలో మాత్రం జీరోలు
జీరోలను భుజాన మోస్తూ
చేజార్చుకుంటే విలువైన కాలం
మిగిలేను కడకు తుది లేని శోకం.

వేలంవెర్రి వ్యాపకాల్లో
కొట్టుకుపోతే యవ్వనం
అయ్యేను బతుకు గందరగోళం
ఇది పెట్టుబడి పన్నుతున్న బూటకం
రాజ్యం ఆడుతున్న దొంగాటకం.

అధికారంతో అంటకాగాలంటే
దారి మళ్ళించాలి,
భ్రమలు కల్పించాలి
అందుకోసమే పట్టిస్తోంది
జనం బుర్రలకు తుప్పు.

కోట్లకు పడగలు ఎత్తాలన్నా
లాభాల కోటలు కట్టాలన్నా
నిరవధిక దోపిడీ సాగాలి
అందుకు జొప్పించక తప్పదు
వ్యవస్థ బుర్రలో బూజు.

సినిమా విజ్ఞాన సాధనమే కానీ... !
ఇప్పుడది దోపిడీ వ్యవస్థ చేతిలో
అయిపోయింది మరి బందీ.
విజ్ఞానం చెర వీడి పోవాలంటే
నవతరం పట్టాలి భూమార్గం
చేపట్టాలి నవజీవనానికి నీరాజనం.

- వి.రాజగోపాల్,
విజయనగరం.
సెల్ : 9133084262

మీ వ్యాసాలను
పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

ప్రకృతి నియమాలూ పర్యావరణ రాజకీయాలూ

వ్యాఖ్య

తీవ్ర వాతావరణ సంఘటనల సంవత్సరంగా, అత్యంత ఉష్ణోగ్రతల కాలంగా చరిత్రలో నిలిచిపోతూ 2024 మన నుంచి సెలవు తీసుకుంది. ఎప్పుడూ ఎరగని వడగాడ్పులు, భయంకరమైన చలిగాలులు మనల్నే కాదు శ్రీలంక, మాల్దీవుల్ని కూడా ఈ ఏడాది అతలాకుతలం చేశాయి. మొన్నటికి మొన్న 'ఫంగల్' తీరం దాటుతున్నప్పుడు పాండిచ్చేరిలో ఒకేసారి 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది! 2023లో ఆకాశానికి రంధ్రం పడినట్లు ఒకే రోజు 95 సెంటీమీటర్ల వాన కాయపట్నాన్ని (తూత్కుడి) ముంచెత్తింది! ప్రతి ఏటా ఈశాన్య రుతుపవనాల కాలంలో దక్షిణ ద్వీపకల్పంలో సగటున ఇలాంటి నాలుగు తుఫాన్లు తప్పవని ఇటీవల భారత వాతావరణ శాఖ మొహమాటం లేకుండా ప్రకటించింది.

ఇక మొత్తం భూమండలాన్ని పరిశీలిస్తే 1.5 డిగ్రీలకు మించి భూమి ఉష్ణోగ్రత పెరగరాదని మనం పెట్టుకున్న లక్ష్మణ రేఖ ఉత్తుత్తి గీతగా మిగిలిపోయిందనీ, 2035 నాటికి 3.1 సెల్సియస్ డిగ్రీలు పెరిగినా ఆశ్చర్య పోనక్కరలేదని హెచ్చరిస్తున్నారు. ఇదే జరిగితే ఆంత్రోపోసిన్ యుగం మనల్ని అంతుబట్టని తీరాలకు చేర్చడం ఖాయం.

మాంట్రియల్ ప్రోటోకాల్ (1989) ముందుకు తెచ్చిన ఓజోన్ పొర రక్షణ, క్యోటో ప్రోటోకాల్ (2005) ప్రతిపాదించిన గ్రీన్‌హౌస్ ఉద్గారాల తగ్గింపు, పారిస్ ఒప్పందపు (2016) ఉష్ణోగ్రతల తగ్గింపు, గ్లాస్గో క్లైమేట్ ప్యాక్ లోని శూన్య ఉద్గార దేశాలకు నష్టపరిహార చెల్లింపు వంటివి పర్యావరణ ప్రియులందరూ గొప్ప మైలురాళ్ళుగా చెప్పుకుంటారు. వాటి విలువను తక్కువ అంచనా వెయ్యలేము. మొన్నటికి మొన్న 'బాకు' నగర అంతర్జాతీయ సదస్సులో ఆమోదించిన 'ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ కార్బన్

విచిత్రం ఏమంటే సంపన్న దేశాల్లో ఎంత శాస్త్ర సాంకేతికత పెరిగినా కర్బన ఉద్గారాలేమీ తగ్గడం లేదు. ఉద్గారాల 'లెక్కల్లో లాఘవం' మాత్రం పెరుగుతోంది. ఏకీకృత అంతర్జాతీయ వ్యవస్థ ఏదీ మన భూగోళం గురించి పట్టించుకునేది లేకపోవడం పెద్ద విషాదం.

మార్కెట్' స్థాపన, కార్బన్ ఉద్గారాల నికర డేటా డాక్యుమెంటేషన్ వ్యవస్థ ఏర్పాటు కూడా గొప్ప ముందడుగుగా భావించవచ్చు.

కానీ పేద దేశాలకు అందించే నష్టపరిహారంపై ధనిక దేశాలు గొప్ప ఉదారతను ప్రదర్శించినట్టు అంతర్జాతీయ మీడియా కొనియాడ్డమే ఆశ్చర్యం కలిగిస్తుంది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షైన్ బమ్ (ఆమె పర్యావరణ శాస్త్రవేత్త కూడా) లాగా 2050 నాటికి తాము శూన్య ఉద్గార దేశంగా మారి తీరుతామని బల్ల గుద్ది మరీ చెప్పిన అధినేత ఒక్కరంటే ఒక్కరూ లేరు. అలాగే 2040 కల్లా బొగ్గు గనులన్నీ మూసేస్తామని చెప్పిన ఇండోనేషియా లాంటి దేశం ధనిక దేశాల్లో ఒక్కటంటే ఒక్కటీ లేదు. ఉద్గారాల వరుసలో ముందున్న 24 దేశాలన్నీ పేద దేశాలకు ఆర్థిక సాయం గురించి మాట్లాడాయే తప్ప 'నెట్ జీరో' సాధిస్తామని మాట వరసకైనా చెప్పలేదు. "మేం పర్యావరణ ధ్వంసం చేస్తాం. పేద దేశాలు విలవిలలాడుతాయి. వాటికి అంతో ఇంతో సాయం చేస్తాం" ఇదీ వాటి తీరు! ఇక నష్టపరిహారం కిందా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసమూ ఇస్తామంటున్న నిధులు కూడా బ్యాంకులో, కార్బన్ మార్కెట్లో, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో సమకూరుస్తాయి తప్ప ప్రభుత్వాలు మాత్రం పూర్తి బాధ్యత తీసుకోవట!

విచిత్రం ఏమంటే సంపన్న దేశాల్లో ఎంత శాస్త్ర సాంకేతికత పెరిగినా కర్బన ఉద్గారాలేమీ తగ్గడం లేదు. ఉద్గారాల 'లెక్కల్లో లాఘవం' మాత్రం పెరుగుతోంది. ఏకీకృత అంతర్జాతీయ వ్యవస్థ ఏదీ మన భూగోళం గురించి పట్టించుకునేది లేకపోవడం పెద్ద విషాదం.

ఇక కాప్ 29 సదస్సులో ఆయిల్ గ్యాస్ కంపెనీల అధినేతలు "మేం లేకుంటే మానవుడు మళ్ళీ గుహల్లో బతకాల్సిందే" అంటూ ప్రారంభ సభలోనే బెదిరింపులకు దిగడం విచిత్రాల్లోకల్లా విచిత్రం. కాలం అలా వుంది మరి! ఎప్పుడూ ఎరగని అసమానతల వైపరీత్యం ఒకవైపు, బహుళ జాతి కంపెనీల విశ్వరూపం మరోవైపు, పర్యావరణ సమస్యనే అంగీకరించని నాయకులు పీఠాలెక్కడం ఇంకోవైపు ముప్పేట ముసురుకొస్తున్న కాలం మనది. ఇలా ప్రకృతి నియమాలూ పర్యావరణ రాజకీయాలూ శత్రు శిబిరాలుగా మారిన కాలం మనది. సమస్య మన అభివృద్ధి నమూనాలో, ఆర్థిక విధానాల్లో, మితవాద రాజకీయ పోకళ్ళలో వుందని చెప్పే వారే కరువైన కాలం కూడా మనది.

దీనికి సమాధానంగా ప్యారిస్ పరిసరాల్లో పదేళ్ళ క్రితం ఏడు రోజుల పాటు స్వేచ్ఛగా చర్చోప చర్చలు జరిపిన దేశ విదేశీ విద్యార్థులు "అందరూ అడిగే రోజు ఒకటి వస్తుంది. అప్పుడు సముద్రాలూ అమెరికాను నిలదీస్తాయి. వాతావరణమూ చైనాను నిగ్గదీస్తుంది" అంటారు. చూడ్డానికిది భావకవిత్వంగా కనిపించవచ్చునేమో గాని ఇలాంటి భావితరం కన్నా పుడమి తల్లి రక్షణకు ప్రస్తుతానికి భరోసా ఎక్కడుంది?

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్ష !

అభిప్రాయం

అమెరికా కోసం లేదా స్వేచ్ఛా ప్రపంచ రక్షణ కోసం పనామా కాలువను తిరిగి తమకు అప్పగించాలని, డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్, కెనడాలు తమకు కావాలని, మెక్సికో గల్ఫ్ పేరును అమెరికాగా మారుస్తానని తద్వారా ఆ ప్రాంతంపై తమ ఆధిపత్యం, ప్రపంచ నాయకత్వం మరింతగా ప్రతిబింబిస్తుందని డోనాల్డ్ ట్రంప్ చెప్పాడు. మంగళవారం నాడు విలేకర్ల సమావేశంలో చెప్పిన ఈ మాటలు సామ్రాజ్యవాద కాంక్ష వెల్లడి తప్ప మరొకటి కాదు. అమెరికాకు తగులుతున్న ఎదురుదెబ్బల పూర్వ రంగంలో ప్రమాద ఘంటికలను గుర్తుచేసింది. స్వీయ రక్షణ సాకుతో ప్రపంచ మంతటా 80 దేశాల్లో 800కు పైగా చిన్నా పెద్ద మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా ఆ ముసుగులో ఆధిపత్యం చెలాయించటానికి పూనుకున్న పూర్వ రంగంలో ఈ మాటలు ఆశ్చర్యం కలిగించటం లేదు. అంతరంగాన్ని బయటపెట్టాయి. అయితే అది ఆచరణ సాధ్యమా అంటే కాదని వేరే చెప్పనవసరం లేదు. అయినప్పటికీ ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వ రంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్ర స్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు.

కెనడా రక్షణకు తాము బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నామని, అక్కడి నుంచి వచ్చే దిగుమతులు తమను దెబ్బ తీస్తున్నందున తమ దేశంలో ఒక రాష్ట్రంగా ఉండాలన్న ట్రంప్ ప్రతిపాదనను కెనడా ప్రధాని ట్రూడో తిరస్కరించాడు. అందుకు ఏమాత్రం అవకాశం లేదన్నాడు. డెన్మార్క్ కూడా అదే చెప్పింది. తమ భవిష్యత్‌ను గ్రీన్‌లాండర్స్ మాత్రమే నిర్ణయించుకుంటారన్నది. ఆర్కిటిక్ ప్రాంతంలో వ్యూహాత్మకంగా కీలకంగా ఉండటమే గాక కేవలం 57 వేల మంది జనాభా మాత్రమే ఉన్న ప్రపంచంలోని అతి పెద్ద దీవి గ్రీన్‌లాండ్‌పై అమెరికా కన్ను పడటానికి హైటెక్, విద్యుత్ బ్యాటరీల తయారీకి అవసరమైన ముడిసరకు అక్కడ పుష్కలంగా ఉండటమే కారణం. భవిష్యత్ విద్యుత్ వాహనాలదే అని తేలిపోయిన కారణంగానే ఆ ప్రాంతం మీద అమెరికా కార్పొరేట్ల కన్ను పడింది. ట్రంప్ ద్వారా తమ వాంఛను వెల్లడించాయి. పైకి మాత్రం చైనా, రష్యా నౌకల రాకపోకలను తెలుసుకొనేందుకు అది తమకు

ట్రంప్ ఎందుకు ఇలా ఎందుకు మాట్లాడుతున్నట్లు? రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా పెద్దన్నగా ఉన్నప్పటికీ ఎక్కడా అది పైచేయి సాధించిన ఉదంతం లేదు. చిన్న దేశాలైన వియత్నాం నుంచి ఆఫ్ఘనిస్తాన్ వరకు ఆక్రమించి చివరకు పారిపోయి ప్రాణాలు దక్కించుకోవటాన్ని చూశాము. ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వ రంగంలో అనేక దేశాలు అమెరికాను ఖాతరు చేయటం లేదు. ఆ ఉక్రోషంతో మరోసారి అమెరికాకు అగ్ర స్థానం తెస్తా అనే నినాదంతో రెండోసారి అధికారానికి వచ్చిన ట్రంప్ అమెరికన్లను ఆకట్టుకొనేందుకు చూస్తున్నాడు.

మిలిటరీ రీత్యా ఎంతో అవసరమని ట్రంప్ చెప్పాడు. గ్రీన్ లాండ్ కోసం అవసరమైతే మిలిటరీ, ఆర్థిక బలాన్ని వినియోగిస్తామన్నాడు. అమెరికాలో విలీనం కావాలని గ్రీన్‌లాండర్స్ ఓటింగ్ నిర్వహించాలని కూడా చెప్పాడు. అక్కడ పెద్ద అమెరికా అంతరిక్ష కేంద్రం కూడా ఇప్పటికే ఉంది. ట్రంప్ ప్రకటనకు ముందు ఆయన కుమారుడు ఒక ప్రైవేట్ జెట్‌లో వ్యక్తిగతం పేరుతో గ్రీన్ లాండ్ పర్యటన జరిపాడు. పనామా కాలువ హాంకాంగ్‌కు చెందిన సికె హచిసన్ కంపెనీ ఆధీనంలో ఉంది. రెండు వైపులా ఉన్న రేవులను నిర్వహిస్తున్నది. అమెరికా నౌకలకు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నదని, అది చైనా కంపెనీ అని ట్రంప్ ఆరోపించాడు. దీన్ని పనామా అధ్యక్షుడు జోస్ రావుల్ ములినో ఖండిస్తూ చైనా జోక్యం ఏ మాత్రం లేదని స్పష్టం చేశాడు. పసిఫిక్– అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ 1910వ దశకంలో ఈ కాలువను అమెరికా నిర్మించింది. 2000 సంవత్సరం జనవరి ఒకటి నుంచి పనామా ఆధీనంలోకి వచ్చింది. దాన్ని తమ మిలిటరీ కోసం నిర్మించినందున తమకు తిరిగి కావాలని గతంలో కూడా ట్రంప్ అన్నాడు. తిరిగి తీసుకొనే సమయం వచ్చిందన్నాడు. తానేం మాట్లాడినా అమెరికన్లు గుడ్డిగా నమ్ముతారనే భ్రమలో ఉన్న కారణంగానే 2021లో అమెరికా అధికార కేంద్రం కాపిటోల్ భవనంపై జరిగిన దాడిలో హిజ్బుల్లా తీవ్రవాదులు పాల్గొన్నట్లు ఆరోపించాడు. వైట్‌హౌస్‌లో ఇంకా అడుగు పెట్టక ముందే ఇలా మాట్లాడుతున్నాడంటే జనవరి 20 తరువాత ఏమంటాడో తెలియదు. డోనాల్డ్ ట్రంప్ తీరుతెన్నులు ప్రపంచానికి ముప్పు తెచ్చిన నియంత హిట్లర్‌ను గుర్తుచేస్తున్నాయి. యావత్ భూ మండలాన్ని చాప మాదిరి చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన ఆ నాజీ చివరకు దిక్కులేని చావు చచ్చాడు. ఈ ఉన్మత్తుడిని ఏం చేయాలనేది కాలమే నిర్ణయిస్తుంది.

- సత్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
ఆర్‌సి నెం.4959/స్టోర్స్-ఎస్3/2022-25, టెండరు ఐడి: 778000 తేది:09.01.2025
ఇంటెలిజెన్స్ శాఖ, ఆం.ప్ర,విజయవాడ వారు ఇంటెలిజెన్స్ ఆఫీసులలో సేవలను చేపట్టుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ టెండరు ద్వారా ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్ సమర్పించుటకు చివరి తేది: 20.01.2025న మ.12.00గం.లు. టెండర్లను వెబ్‌సైట్: www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సం/- అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ శాఖ, ఆం.ప్ర, విజయవాడ
DIPRNo.15112/CL/ADVT/1/1/2021-22

HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి.
బ్రాంచి : డిపార్టుమెంట్ ఫర్ స్పెషల్ ఆపెరేషన్ పెనిసుల బిజినెస్ పార్క్, బి-టవర్, 4వ అంతస్తు, దాన్ మిల్స్ కాంపౌండు, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్) ముంబయి-400 013.
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.
టు,
1. మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్, ఒక భాగస్వామ్య సంస్థ ("రుణగ్రహీత")
గట్ నం.740/21, పింపల్‌గావ్న్ వాని హైవే, ఎన్‌డి వైన్స్ దగ్గర, పోస్టు-ఖేడ్‌గావ్న్, తాలూక-దిండోరి, నాషిక్-422206, మహారాష్ట్ర.
మరియు : ప్లాట్ నం. ఎఫ్‌డి 17, ఫుడ్ పార్క్, వించూర్, ఔరంగాబాద్ రోడ్, నాషిక్, మహారాష్ట్ర-422305.
2. శ్రీ చెరుకూరి సాంబశివ రావు, తండ్రి శివ రామయ్య చెరుకూరి ("పార్టనర్", "తాకట్టుదారు" & "హామీదారు")
మరణించారు, వీరి చట్టబద్ధ వారసుల ద్వారా :
ఎ. శ్రీమతి చెరుకూరి శివ కుమారి భర్త మరణించిన చెరుకూరి సాంబశివ రావు, డోర్ నం.5-60-2/15, 4/2, అశోక్‌నగర్, గుంటూరు, ఆం.ప్ర-522002.
బి. శ్రీ చెరుకూరి నరేశ్ సాంబశివ ఛౌదరి తండ్రి మరణించిన చెరుకూరి సాంబశివ రావు, డోర్ నం.5-60-2/15, 4/2, అశోక్‌నగర్, గుంటూరు, ఆం.ప్ర-522002. మరియు
సి. ఎవరైనా ఇతర చట్టబద్ధవారసులు, డోర్ నం.5-60-2/15, 4/2, అశోక్‌నగర్, గుంటూరు, ఆం.ప్ర-522002.
3. శ్రీమతి చెరుకూరి శివ కుమారి భర్త శ్రీ సాంబశివ రావు చెరుకూరి, ("పార్టనర్" & "హామీదారు")
డోర్ నం.5-60-2/15, 4/2, అశోక్‌నగర్, గుంటూరు, ఆం.ప్ర-522002.
4. శ్రీ చెరుకూరి నరేశ్ సాంబశివ ఛౌదరి ("తాకట్టుదారు" & "హామీదారు")
డోర్ నం.5-60-2/15, 4/2, అశోక్‌నగర్, గుంటూరు, ఆం.ప్ర-522002.
ఇందుమూలంగా మీకు నోటీసు ఇవ్వడమేమనగా, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత జారీచేయబడిన తేది: 05.08.2024 నాటి నోటీసు కలిగియున్న ఎన్వలప్‌ను స్పీడ్ పోస్టు అక్నాలెజిమెంట్ డ్యూ / రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపిన సాధారణ విధానంలో స్పందనలేదు.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 ఆధారంగా మీకు ఇందుమూలంగా నోటీసు బట్వాడాచేయబడినది. సెక్యూరిటీ పై మీరు క్యాష్ క్రెడిట్, టర్మ్ లోన్, పోస్టు షిప్మెంట్ క్రెడిట్, ప్రి షిప్మెంట్ క్రెడిట్ మరియు డబ్ల్యుసిటిఎల్ జిఇసిఎల్ ఎక్స్‌టెన్షన్ సదుపాయం పొందియున్నారు మరియు మీరు ఖాతాలో తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందినందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క మార్గదర్శకాలననుసరించి, 30.03.2024న "నాన్ పెర్ఫామింగ్ అసెట్స్" (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడనైనది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించునాటికి కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు, దానిపై ఇన్సిడెంటల్ వ్యయాలుతోపాటు **31.03.2024 నాటికి పూర్తి మొత్తాలు రూ.110,58,81,339.89 (రూపాయలు నూటా పది కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఒక వేల మూడు వందల ముప్పై తొమ్మిది మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, లాస్ ఆఫ్ ది ల్యాండ్ క్రింద ఇవ్వబడిన ఎవేని ఇతర హక్కులకు పక్షపాతంలేకుండా, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన హక్కులు మరియు అధికారాలన్నింటిని వినియోగించుకొని మరియు దిగువ వివరించినట్లుగా సెక్యూర్డ్ (తాకట్టు/హైపోతికేటెడ్) అసెట్స్‌ను స్వాధీనంచేసుకొందుము. సెక్షన్ 13(13) క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా సదరు అసెట్‌ను మీరు బదిలీచేయలేరని మీరు గమనించగలరు.
సెక్యూర్డ్ అసెట్స్ :
ఎ. ప్రైమరీ సెక్యూరిటీ :- స్టాకులు, బుక్ డెట్స్ & ప్లాంట్ & మిషనరీల హైపోతికేషన్
బి. కొల్లెటెరల్ సెక్యూరిటీ :-
1. మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్‌కు లీజ్‌హోల్డ్ హక్కులతోపాటు చెరుకూరి సాంబశివ రావు స్వంతమైన, ఖేడ్‌గావ్న్, తాలూక : దిండోరి, పిన్ 422202, జిల్లా: నాషిక్, మహారాష్ట్ర వద్దగల నిర్మాణంతోపాటు ఏదైతే పూర్తి ఏరియా విస్తీర్ణం హెచ్.02.21.ఆర్ + పి.కె.హెచ్.00.39.ఆర్. పూర్తి ఏరియా విస్తీర్ణం హెచ్.02.60.ఆర్‌తో గట్ నం.740/21 యొక్క బయటి వైపు నుండి హెచ్.00.60.ఆర్ విస్తీర్ణం కలిగియున్న ఇండస్ట్రియల్ వినియోగం కొరకు ల్యాండ్ కలిగిన ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు :** తూర్పు : ఒజార్‌ఖెడ్ కాలువ, పడమర : వాణి పింపలగావ్న్ రోడ్, దక్షిణం : గట్ నం.740/21(పి), ఉత్తరం : టిస్గావ్న్ డ్యామ్ కొరకు సేకరించిన ఏరియా.
2. మెసర్స్ శివసాయి ఎక్స్‌పోర్ట్స్‌చేత స్వంతమైన 69800.00 చ.మీ.ల విస్తీర్ణం కలిగియున్న జిల్లా నాసిక్, తాలూక నిఫాడ్, నిఫాడ్ మున్సిపల్ కౌన్సిల్ పరిధుల్లో వించూర్ గ్రామ పరిధిలో ప్లాట్ నం.ఎఫ్‌డి 17, ఫుడ్ పార్క్, అదనంగా వించూర్ ఇండస్ట్రియల్ ఏరియాతో ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు :** తూర్పు వైపు : ప్లాట్ నం. ఎఫ్‌డి-18 & ఎంఐడిసి రోడ్, పడమర వైపు : గట్ నం.124/పార్ట్, దక్షిణం వైపు : అడవి ల్యాండ్, ఉత్తరం వైపు : ఎంఐడిసి సరిహద్దు.
3. చెరుకూరి సాంబశివ రావుచేత స్వంతమైన ఎస్ఆర్ఓ పెద కాకాని పరిధిలో గుంటూరు జిల్లా, ఉప్పలపాడు గ్రామం & గ్రామపంచాయతి ఏరియా వద్దగల డోర్ నం.లు 211 & 212 లో కవరైన అన్ని ఈజిమెంట్ హక్కులు మొ।। వాటితోపాటు ఎక.0.36 సెంట్లు లేదా 1742 చ.గ.ల విస్తీర్ణపు సైటు మరియు **సరిహద్దులు :** తూర్పు : ప్రభుత్వ డొంక, దక్షిణం : డొనీ ఆస్తి, పడమర : వాగు, ఉత్తరం : సక్కుర్తి అమలా రాణి ఆస్తి.
4. చెరుకూరి సాంబశివ రావుచేత స్వంతమైన ఎస్ఆర్ఓ పెదకాకాని పరిధిల్లో గుంటూరు జిల్లా, ఉప్పలపాడు గ్రామం & గ్రామపంచాయతి ఏరియా వద్దగల డోర్ నం.లు 211 & 212 లో కవరైన అన్ని ఈజిమెంట్ హక్కులు మొ।। వాటితోపాటు 1790.80 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం మరియు **సరిహద్దులు :** తూర్పు : ప్రభుత్వ డొంక, దక్షిణం : ఓరుగంటి శ్రీకృష్ణ ప్రసాద్ ఆస్తి, తిరిగి తూర్పు : చిగురుపాటి మాధవిలత & ఇతరుల ఆస్తి, తిరిగి దక్షిణం : వాగు, పడమర : వాగు, ఉత్తరం: డోనర్ ఆస్తి.
5. శ్రీ చెరుకూరి సాంబశివ రావుచేత స్వంతమైన, గుంటూరు జిల్లా, గుంటూరు-522050, ఆం.ప్ర వద్ద గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అశోక్ నగర్ వద్ద 4వ లైన్, రెవెన్యూ వార్డు నం.7, ప్రస్తుతం వార్డు నం.5, కొత్త అసెస్మెంట్ నం.1021016830, సక్కు గ్రూప్ కాంప్లెక్స్, అసెస్మెంట్ నం. 5327/సి ఆధారంగా, డోర్ నం. 5-60-2/93 తో డోర్ నం.4-ఎఫ్ లో కవరైన దానిలో ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్‌తోపాటు 127.50 చ.గ.ల విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు :** తూర్పు : ఈ ఆస్తి & చెరుకూరి విజయ లక్ష్మి మధ్యలో ఉమ్మడి ప్రహారీగోడ, దక్షిణం : శ్రీ అపార్టుమెంట్ ఆస్తి, పడమర : చెరుకూరి పద్మజా ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్.
6. శ్రీ చెరుకూరి నరేశ్ ఛౌదరిచేత స్వంతమైన సంగడిగుంట, గుంటూరు సిటీ, గుంటూరు 522050, ఆం.ప్ర. వద్ద ఐపిడి కాలనీ రోడ్, డోర్ నం.19-16-85 దగ్గర, టిఎస్ నం.534, పాత మున్సిపల్ వార్డు నం.14, బ్లాక్ నం.8 లో కవరైన 826 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.9గల సైటు **సరిహద్దుల ః:** తూర్పు : షేక్ మహ్మద్ జియావుద్దీన్ ఆస్తి, దక్షిణం : 25 అ.ల వెడల్పు రోడ్, పడమర : పెద్ది నాగేశ్వర రావు యొక్క ప్లాట్ నం.1 ఆస్తి, ఉత్తరం : ఎ.పి.ఎస్.పి.డి.ఇ.ఎల్ ఆస్తి.
(వాటన్నింటినీ సేకరణలో "సెక్యూర్డ్ అసెట్స్" అని పేర్కొనబడుతుంది)
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపైకూడా మీరు దృష్టిపెట్టవలసిందిగా కోరబడుచున్నది.
తేది : 10.01.2025
ప్రదేశం : గుంటూరు (ఆం.ప్ర.)
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున, రూపేశ్ వాఘే - అధీకృత అధికారి, డిపార్టుమెంట్ ఫర్ స్పెషల్ ఆపెరేషన్ మొబైల్ : 87672 57037

రాజధాని అభివృద్ధి పనులకు 55 టెండర్లు

- ఖరారు చేసిన సిఆర్‌డిఎ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపడుతున్న రాజధాని పనులకు సంబంధించి మొత్తం 55 టెండర్లు పిలవాలని సిఆర్‌డిఎ నిర్ణయించింది. వీటిలో సివిల్ వర్కులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే 28 టెండర్లను పిలిచారు. గురువారం కూడా రెండు టెండర్లు పిలిచారు. ఇంటీరియర్‌కు పనులకు సంబంధించిన టెండర్ల విషయంలో కాంట్రాక్టర్లతో చర్చలు జరుపుతున్నామని, ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత వాటిని ఖరారు చేస్తామని సిఆర్‌డిఎ అధికారులు తెలిపారు. ఈ టెండర్లపై ప్రపంచబ్యాంకు ప్రతినిధులు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలను అధికారులు వారికి వివరించారు. ఇప్పటి వరకూ సుమారు రూ.5000 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచామని చెప్పినట్లు సమాచారం. ప్రతి టెండర్‌కూ ఒక కన్సల్టెన్సీని నియమించాల్సిన అంశంపైనా ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ప్రశ్నించగా, ఇప్పటికే కన్సల్టెంట్ల నియమకాన్ని ఖరారు చేశామని అధికారులు వివరించినట్లు సమాచారం. నిధుల జమకు సంబంధించిన అంశంపైనా అధికారులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు చర్చించారు. టెండర్ల వివరాలను పరిశీలించిన అధికారులు నిధులను సిఆర్‌డిఎకు బదిలీ చేసే అవకాశం ఉందని తెలిసింది. సంక్రాంతి పండుగలోపు ఈ ప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

కరకట్ట విస్తరణ పనులపై సమీక్ష

అమరావతికి కీలకమైన కరకట్ట విస్తరణ పనులపైనా అధికారులు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను నాలుగులైన్లుగా విస్తరించాల్సిన అంశంపై ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ చర్చించినట్లు తెలిసింది. ఉద్దండ్రాయునిపాలెం వైపు నుండి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే విస్తరణ అంశంలో ప్రస్తుతం జాతీయ రహదారి వద్ద కరకట్ట ఎత్తు సరిపోయినంతగా లేకపోవడంతో అదో సమస్యగా ముందుకు వచ్చినట్లు తెలిసింది. వెంకటపాలెం పరిధిలో విస్తరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలపై స్పష్టత కోసం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. ఇక్కడ జాతీయ రహదారి దిగువన కరకట్ట ఎత్తు తగ్గించడమా లేక దానికి సమాంతరంగా మరొక కరకట్టను నిర్మించాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. గ్రీన్ ట్రిబ్యునల్‌తో ముడిపడిన అంశం కావడంతో అధికారులు కొంత తటపటాయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ వస్తే జాతీయ రహదారికి దిగువన సమాంతరంగా మరొక కరకట్టను నిర్మించి ప్రస్తుతం ఉన్న దాన్ని రహదారిగా మార్చాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది.

కనుచూపు మేరలో కానరాని పరిష్కారం!

- గాజాలో 15 మాసాల దాడుల్లో 46 వేల మంది పాలస్తీనియన్ల మృతి
- లక్ష దాటిన క్షతగాత్రులు

గాజా : ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో సాగిస్తున్న అమానవీయ దాడులకు ఇప్పట్లో తెర పడేలా లేదు. గాజాలో కొనసాగిస్తున్న ఈ దాడులకు ఇప్పటికే 15 మాసాలు ముగిసింది. 16వ నెల్లోకి అడుగు పెట్టినా ఇంకా ఎక్కడా ఈ దాడులకు ముగింపు అనేది కనిపించడం లేదు. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46,006 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గాయపడిన వారి సంఖ్య 1,09,378కి చేరింది. మృతి చెందిన వారిలో సగానికి పైగా మహిళలు, పిల్లలే వున్నారు. కాగా హమాస్ వద్ద ఇంకా వంద మంది వరకు బందీలు వున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా విచక్షణారహితంగా కొనసాగుతున్న దాడుల్లో గాజాలో మెజారిటీ ప్రాంతాలు భూస్థాపితమయ్యాయి. 23 లక్షల మంది ప్రజల్లో దాదాపు 90 శాతం మంది నిర్వాసితులయ్యారు. వీరిలో చాలామంది పదే పదే దాడులకు గురవుతూ పలు ప్రాంతాలకు వలసలు వెళ్ళాల్సి వస్తోంది. వందలు వేల సంఖ్యలో ప్రజలు తాత్కాలిక శిబిరాల్లో తల దాచుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పైగా ఆహారం, ఇతర నిత్యావసరాలు కూడా వారికి సరిగా అందని పరిస్థితి నెలకొంది. ఇదిలావుండగా కాల్పుల విరమణకు, బందీల విడుదలకు జరుగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రానున్నట్లు కనిపిస్తోంది. అమెరికా, కతార్, ఈజిప్ట్‌ల మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చలు గత ఏడాది కాలంలో అనేక కారణాలతో పదే పదే స్తంభిస్తూ వచ్చాయి. గత 24 గంటల్లో గాజాలో 70 మంది పాలస్తీనియన్లు మరణించగా, 104 మంది గాయపడ్డారు. ఈ యుద్ధాన్ని ఇక ముగించాలంటూ 800 మంది పైగా ఇజ్రాయిలీ సైనికుల తల్లిదండ్రులు ప్రధాని నెతన్యాహూను డిమాండ్ చేశారు. గాజా తమ పిల్లల సమాధిగా మారకూడదని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. కాగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కాల్పుల విరమణ, బందీల విడుదల పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ చెరలో వున్న బందీ యూసుఫ్ జియాద్నె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ మిలటరీ తెలిపింది. 15 మాసాలుగా కొనసాగుతున్న దాడుల తర్వాత పరిస్థితులు అత్యంత భయంకరంగా వున్నాయని గాజా డాక్టర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి చికిత్సనందించడం దుర్లభమవుతోందని అన్నారు.

లోపభూయిష్టంగా జిఎస్టి విధానం

- ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వస్తు సేవా పన్ను (జిఎస్టి) పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్, మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి అన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేదలను, ధనికులను ఒకే విధంగా చూస్తూ పన్ను వసూలు చేస్తున్నారని చెప్పారు. ఒక థియేటర్‌కు వెళ్లి టిక్కెట్ కొన్న ధనికుడు, పేదవాడు ఇద్దరు 18 శాతం జిఎస్టిని చెల్లించాల్సి వస్తుందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న విధానంలో పేదలపై అధిక భారం పడుతోందన్నారు. జిఎస్టిని బ్యాడ్ ట్యాక్స్‌గా ఆయన అభివర్ణించారు. ఇన్‌కం ట్యాక్స్‌ను గుడ్ ట్యాక్స్‌గా పేర్కొన్న ఆయన ఇతర దేశాలలో ప్రభుత్వాలు గుడ్ ట్యాక్స్ పెంచి, బ్యాడ్ టాక్స్‌ను తగ్గింస్తుంటే, దేశంలో మాత్రం దీనికి విరుద్ధమైన విధానం అమలు జరుగుతోందని చెప్పారు.

ఒకే కేసులో రెండోసారి అరెస్టు

- యుపిలో వ్యక్తికి మళ్లీ బెయిల్

న్యూఢిల్లీ : ఒకే కేసులో ఒక వ్యక్తిని రెండు సార్లు అరెస్టు చేసిన ఉత్తరప్రదేశ్ పోలీసుల తీరుపై ఎన్ఐఎ కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండోసారి అరెస్టు చేసిన నాలుగు రోజుల వ్యవధిలోనే బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు పూర్తి వివరాల ప్రకారం... ప్రయాగ్ రాజ్‌కు చెందిన శ్రీవాత్సవ అనువాదుకులుగానూ, రాజకీయ కార్యకర్తగానూ పనిచేస్తున్నారు. 2019లో ఉపా చట్టం కింద ఉత్తరప్రదేశ్ తీవ్రవాద వ్యతిరేక బృందం (ఎటిఎస్) శ్రీవాత్సవను అరెస్టు చేసింది. ఈ కేసులో 2020లోనే అతనికి బెయిల్ మంజూరయింది. అయితే ఈ జనవరి 5న శ్రీవాత్సవను ఎటిఎస్ మరోసారి అరెస్టు చేసింది. 2019 నమోదు చేసిన కేసులోనే మరో రెండు సెక్షన్లను చేర్చి ఈసారి అరెస్టు చేసింది. అయితే అరెస్టుపై రాష్ట్రంలోని ఎన్ఐఎ, ఎటిఎస్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2019 కేసులో కొత్తగా ఏం ఆధారాలు సంపాదించారని ప్రశ్నించింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, కనీసం కోర్టుకు సమాచారం ఇవ్వకుండా శ్రీవాత్సవను అరెస్టు చేయడాన్ని ఖండించింది. గురువారం బెయిల్ మంజూరు చేసింది.

తిరుపతి మృతులకు రూ.కోటి పరిహారం

- కాంగ్రెస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతి తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.25 లక్షల పరిహారం ప్రకటించడాన్ని ఆమె తప్పు పట్టారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఘటనపై వెంటనే అత్యున్నత స్థాయి విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళితే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారని వ్యాఖ్యానించారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి, కనీస ఏర్పాటు చేయకపోవడం పాలనా యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనకు నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు.

తలశిల రఘురామ్‌కు ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

విజయవాడ, గొల్లపూడిలో తెలుగుదేశం నాయకుడు కారంపూడి రవీంద్ర ఆత్మహత్య కేసులో వైసిపి ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 వేలతో రెండు పూచీకత్తులు, చార్జిషీట్ దాఖలు చేసేవరకు వారంలో ఒక రోజు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశిస్తూ, జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి గురువారం బెయిల్ మంజూరు జారీ చేశారు. గత ఏడాది నవంబర్‌లో రవీంద్ర ఆత్మహత్య చేసుకోడానికి తలశిల రఘురాం, ఇతరులు కారణమని రవీంద్ర సోదరుడు రాధాకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీస్ శాఖలో ఖాళీల వివరాలివ్వండి

పోలీసుల సంక్షేమం, పోలీసు శాఖలో ఖాళీలపై హైకోర్టు సుమోటో విచారణ చేపట్టింది. సమగ్ర వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 3కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది. పోలీసుల సంక్షేమం కోసం, పోలీసు శాఖలో ఖాళీల భర్తీపై ఏం చర్యలు తీసుకునేదీ తెలియజేయాలని సుప్రీంకోర్టు గతంలో అన్ని హైకోర్టులను ఆదేశించింది. దీంతో సుమోటోగా విచారణ చేపట్టింది.

ప్రమాదం వెనుక కుట్రకోణం

- వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి)లో తొక్కిసలాట వెనుక కుట్ర కోణం ఉన్నట్లు తమకు అనుమానంగా ఉందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భక్తుల తోపులాట వెనుక గంజాయి మూక 15 మంది వరకు ఉన్నట్లు తెలుస్తుందన్న ఆయన అందుకు కారణమైన వారిని గుర్తించారని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే జాతీయ మీడియాకు సమాచారం వెళ్లడంపై అనుమానం ఉందని, కావాలనే ప్లాన్ చేసి తొక్కిసలాట జరిగేలా చేసి వీడియోలను తీసి పంపారనే అనుమానం ఉందన్నారు. ఇటువంటి పెద్ద కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

ఉద్యోగుల వైద్యసేవలను పునరుద్ధరించాలి

- ఎపిటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు ఇహెచ్‌ఎస్ కార్డుల ద్వారా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎపిటిఎఫ్ కోరింది. దీర్ఘకాలిక, అత్యవసర వ్యాధుల చికిత్సను ఆస్పత్రుల్లో ఇహెచ్‌ఎస్ కార్డులపై వైద్యం నిరాకరిస్తున్నారని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే సమస్య పరిష్కరించి వైద్యం పునరుద్ధరించాలని కోరారు. నెట్‌వర్క్ ఆస్పత్రులు చికిత్సలను నిలుపుదల చేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. కిడ్నీ డయాలసిస్ చికిత్స, అత్యవసర చికిత్సలకు ఈహెచ్‌ఎస్ కార్డులను అంగీకరించబోమని హాస్పటల్ యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో సొంత డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ప్లాట్ నెం. 50, 1వ అంతస్తు, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్ నెం. 3, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.
ఫోన్: 040-23755686/040-23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128
స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై 15.02.2025 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా రణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
బ్రాంచ్: విజయవాడ - గవర్నపేట్ బ్రాంచ్- 9490743457 (బిఎం), 9030003619 (ఎబిఎం)
వ.సం. 1: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, బ్రాంచ్ పేరు, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: 1. శ్రీ కార్తీక్ రాజపుత్ర, ప్రొప్రైటర్ మెస్సర్స్ శ్రీ పద్మజ టెక్స్‌టైల్స్, తండ్రి శ్రీ ఆర్. నాగేంద్ర బాబు, 2. శ్రీమతి దేవి ప్రియాంక, భర్త శ్రీ కార్తీక్ రాజపుత్ర, ఇరువురి చిరునామా: నెం. 76-8/9-12, అప్సి పద్మజ టవర్స్, ఫ్లాట్ నెం. సి1, 3వ అంతస్తు, క్రాంబే రోడ్డు, స్వాతి థియేటర్ ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 18.01.2024.** బకాయి మొత్తం: **టర్మ్ రుణ ఖాతా నెం. 7957001600162701** క్రింద **రూ. 16,55,653.00 (రూపాయలు పదహారు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల యాభై మూడు మాత్రమే) +** 02.01.2025 నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వర్తించును.
స్థిరాస్తుల వివరణ: శ్రీ కార్తీక్ రాజపుత్ర కి చెందిన ఆస్తి. కృష్ణా జిల్లా-520012, విజయవాడ, భవానిపురం, వాసవి కళ్యాణ మండపం రోడ్డు, వాటర్ ప్లాంట్ దగ్గర, డోర్ నెం. 76-4-18 దగ్గర, ఆర్ ఎస్ నెం. 66లో 100 చ।।గ।।ల విస్తీర్ణము గల నివాస ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** కె. ఉదయ భాస్కరరావు మరియు ఇతరులు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపల్ రోడ్డు, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు మరియు **పడమర:** పాపరాజు వీర రాఘవయ్య యొక్క ఆస్తి. **లొకేషన్: అక్షాంశము: 16.531856' N మరియు రేఖాంశము: 80.593933'E.**
రిజర్వు ధర: రూ. 56,56,000.00 (రూపాయలు యాభై ఆరు లక్షల యాభై ఆరు వేలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 5,65,600.00 (రూపాయలు ఐదు లక్షల అరవై ఐదు వేల ఆరు వందలు మాత్రమే)
బ్రాంచ్: విజయవాడ - భవాణిపురం బ్రాంచ్- 0866-2411488 (బి), 9581116617 (బిఎం)
వ.సం. 2: ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు & చిరునామా, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: 1. శ్రీ కునపులి ప్రసాద్ తండ్రి శ్రీ కునపులి సుబ్రహ్మణ్య శర్మ, 2) శ్రీ కునపులి సుబ్రహ్మణ్య శర్మ తండ్రి శ్రీ కునపులి సత్యనారాయణ శర్మ, 3) శ్రీమతి కునపులి కామేశ్వరి భర్త శ్రీ కునపులి సుబ్రహ్మణ్య శర్మ, అందరి నివాసం: డి.నెం. 88-10-3200, ఫ్లాట్ నెం. 503, 4వ అంతస్తు, సాయి సన్నిధి రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 7 నుండి 12, అంకిరెడ్డి పాలెం గ్రా।।, సాయి నగర్, నల్లపాడు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 12.08.2021. బకాయి మొత్తం: టర్మ్ రుణ ఖాతా నెం. 8137001600004501** క్రింద **రూ. 14,81,486.29 (రూపాయలు పధ్నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల నాలుగు వందల ఎనభై ఆరు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) +** 28.06.2021 నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వర్తించును.
స్థిరాస్తుల వివరణ: శ్రీ కునపులి ప్రసాద్ కి చెందిన ఆస్తి. గుంటూరు సిటీ, పాత గుంటూరు, బాలాజీ నగర్, 9వ లేన్ పొడిగింపు ఏరియా, డి.నెం. 16-31-137/18 దగ్గర, డి.నెం. 700 వద్ద మొత్తం ఎ. 15.16 సెంట్లలో ఎ. 2.51 సెంట్ల విస్తీర్ణము, 119.44 చ।।గ।।ల విస్తీర్ణము కలిగిన నివాస ప్లాట్ నెం. 18 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 25 అడుగులు, **దక్షిణం:** వంగ పురుషోత్తం శాస్త్రి యొక్క ప్లాట్ నెం. 17-43 అడుగులు, **పడమర:** మోదుగుల సువర్ణలక్ష్మీ మరియు మోదుగుల రామ ల యొక్క మిగిలిన స్థలం -25 అడుగులు మరియు **ఉత్తరం:** కంచర్ల రవిశంకర్ యొక్క ప్లాట్ నెం. 19 - 43 అడుగలు. **లొకేషన్: అక్షాంశము: 16.286266 మరియు రేఖాంశము: 80.471004.**
రిజర్వు ధర: రూ. 14,40,000.00 (రూపాయలు పధ్నాలుగు లక్షల నలభై వేలు మాత్రమే)
ధరావత్తు: రూ. 1,44,000.00 (రూపాయలు ఒక లక్ష నలభై నాలుగు వేలు మాత్రమే)
బాంచ్: హైదరాబాద్ - రాజ్‌భవన్ రోడ్డు బ్రాంచ్ -040-23300548 (బి), 040-23320642 (బిఎం), 9849998635 (బిఎం), 9676411180 (ఎబిఎం)
వ.సం. 3: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేరు & చిరునామా, బ్రాంచ్ పేరు, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డైరెక్టర్లు: i) శ్రీమతి వైదేహి తెలపోలు (డైరెక్టర్) ii) శ్రీ పవన్ చరిత అఖిల్ తెలపోలు (డైరెక్టర్), చిరునామా: నెం. 6-3-688/10/23, 2వ అంతస్తు, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ అదే విధంగా మరియొక్క చిరునామా ఫ్లాట్ నెం. 302, ఎంసిహెచ్ నెం. 8-3-977/2, క్రియేటివ్ సదన్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ. **(2) శ్రీమతి వైదేహి తెలపోలు భర్త శ్రీ తెలపోలు రాంప్రసాద్, డైరెక్టర్: మెస్సర్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, (3) శ్రీ పవన్ చరిత్ అఖిత్ తెలపోలు తండ్రి శ్రీ తెలపోలు రాంప్రసాద్, డైరెక్టర్: మెస్సర్స్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 4) శ్రీ తెలపోలు నిహార్ తండ్రి శ్రీ తెలపోలు రాంప్రసాద్,** నెం. (2), నెం. (3) మరియు నెం. (4) ల చిరునామా: నెం. 76-8-2-2, మానవ మందిర్ రోడ్డు, భవానిపురం, కామకోఠినగర్, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్, **5) శ్రీ ధావల మధుసూధన రావు తండ్రి శ్రీ ధావల రామ సోమయాజులు,** చిరునామా: నెం. 36-99-37/5, కంచరపాలెం, విశాఖపట్నం-530008, ఆంధ్రప్రదేశ్. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 02.11.2022, 03.11.2022 మరియు 04.11.2022. బకాయి మొత్తం: రూ. 13,05,50,014.91 (రూపాయలు పదమూడు కోట్ల ఐదు లక్షల యాభై వేల పధ్నాలుగు మరియు పైసలు తొంభై ఒక్కటి మాత్రమే)** ఈ క్రింది విధంగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/c No. 3347001800019201	1,11,88,574.82	01.06.2024
PSTL A/c No. 3347001800019301	11,24,01,729.09	17.06.2024
PSTL A/c No. 3347001800019401	66,06,853.00	17.06.2024
OD A/c No. 8127000100000201	3,52,858.00	01.06.2024
మొత్తం	**13,05,50,014.91**	

+ ఖర్చుల క్రింద వర్తించును.
స్థిరాస్తుల వివరణ: ఐటం నెం. 5: శ్రీ తెలపోలు రాంప్రసాద్ (మరణించినప్పటి నుండి) ప్రతినిధిగా చట్టబద్ధవారసులు 1) శ్రీ పవన్ చరిత్ అఖిల్ తెలపోలు, 2) శ్రీమతి వైదేహి తెలపోలు మరియు 3) శ్రీ తెలపోలు నిహార్ లకి చెందిన ఆస్తి. కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం, తోటపల్లి గ్రా।। & పంచాయతీ వద్ద డోర్ నెం. 5-73 దగ్గర, ఆర్.ఎస్. నెం. 52/2ఎ, 52/2బిలలో 10 ఎకరాల 33 సెంట్ల విస్తీర్ణము కలిగిన నివాస యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** మొక్కపాటి నిర్మల కుమారి మొ।।గు।। వారి స్థలం మరియు **ఉత్తరం:** ఎన్ లక్ష్మీ కుమారి మొ।।గు।। వారికి అమ్మిన భూమి. **లొకేషన్: అక్షాంశము: 16.648763 & రేఖాంశము: 80.778136**
రిజర్వు ధర: రూ. 3,76,00,000.00 (రూపాయలు మూడు కోట్ల డెబ్బై ఆరు లక్షలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 37,60,000.00 (రూపాయలు ముప్పై ఏడు లక్షల అరవై వేలు మాత్రమే)
(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద రుణగ్రహీతలు/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము **15.02.2025న ఉ. 11.00 గం।।ల నుండి ఉ. 11.20 ని।।ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 14.02.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెం. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.
తేది: 08.01.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com
దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి తాకట్టు ద్వారా రుణం పొందియున్నారు మరియు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతగా దిగువ పేర్కొన్న మీరు ఉన్నారు. మీరు చెల్లించుటలో డిఫాల్టి చెందియున్నారు, దీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (సర్ఫేసి యాక్ట్) యొక్క నియమాల క్రింద, మీ రుణ ఖాతా **03.01.2025**న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ మీచే చూపిన చిరునామాలకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(13) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసు **03.01.2025**న జారీచేయబడినది మరియు అట్టి నోటీసులో పేర్కొన్నది ఏమనగా మీకు మంజూరైన వివిధ రుణాలను తిరిగిచెల్లించుటలో మీరు డిఫాల్టి చెందారని ఉంది. కావున ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)కు నియమాలలో సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) యొక్క నియమాల ప్రకారం ప్రస్తుత ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు & చిరునామా	స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి పూర్తి బకాయి ప్లస్ తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు (రూ.లలో)
1	ఉండవల్లి నాగరాజు, ఉండవల్లి సుహాసిని, ఉండవల్లి పెద్ద శేషగిరి రావు	ఇల్లు-డోర్ నెం:66 దగ్గర, బ్లాక్ నెం:21, డి.నెం.328/3, తాడికొండ గ్రామం, తాడికొండ గ్రామ పంచాయితీ ఏరియా, తాడికొండ రెవెన్యూ మండలం, తాడికొండ ఉప జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా: 522236, గుంటూరు-522236. సరిహద్దులు: తూర్పు: శృంగారపాటి నాగేశ్వరరావు ఆస్తి-36', దక్షిణం: కలారి నరసింహారావు ఆస్తి -38', పడమర: పులివర్తి నాగేశ్వరరావు ఆస్తి-36', ఉత్తరం: నా ఆస్తి -35'.	Rs. 6,37,794
2	దివంగత గుర్రం బ్రహ్మం (మరణించిచారు), గుర్రం జ్యోతి, గుర్రం తిరుపతమ, దివంగత గుర్రం బ్రహ్మం (మరణించారు) యొక్క ఇతర చట్టపరమైన ప్రతినిధులు	ఇల్లు-గుర్రం బ్రహ్మం రెండవ డోర్ నెం.20-122, కానూరు గ్రామం జిపి, పెనమలూరు మండలం, ఎస్ఆర్ఓ పటమట, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521002. సరిహద్దులు: తూర్పు: 10అ.ల వెడల్పు ఉమ్మడి మార్గం- 68'-4, దక్షిణం: గుర్రం నరసింహారావు ఆస్తి-30', పడమర: 1గుర్రం సుబ్బారావు ఆస్తి-68'-4", ఉత్తరం: గుర్రం తిరుపతమ్మ ఆస్తి-30 '.	Rs.11,20,882

పై పేర్కొన్న మొత్తాలను వడ్డీ& ఖర్చులతో ఈనోటీసు ప్రచురణ తేది నుండి 5196 (పాతది), న్యూ మున్సిపల్ నెం.17-2-180, విస్తీర్ణం 300చ.గ.లు, చవాని నది అలీ బేగ్, హైదరాబాద్, తెలంగాణ-500023 నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో, ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసు కొనుటతోసహా సెక్యూర్డ్ అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని పై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** తీసుకొంటుంది. దిగువ వాటితోపాటు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్‌రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారలతో సహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొంటుంది (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ మరియులీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారాలతోసహా సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ మరియు మీచే బదిలీచేయబడినట్లైతే బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ రియలైజేషన్ మరియు అన్ని హక్కుల్లో రద్దుఅవుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా హోమ్ ఫైస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు హైపోతికేటెడ్/ తాకట్టుచేసిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ఏదేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలు (మీ వ్యాపారంకు ఇతరత్రా)గా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.
ప్రదేశం: విజయవాడ
తేది: 10-01-2025
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com
దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి తాకట్టు ద్వారా రుణం పొందియున్నారు మరియు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతగా దిగువ పేర్కొన్న మీరు వాన్నారు. మీరు చెల్లించుటలో డిఫాల్టి చెందియున్నారు, దీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (సర్ఫేసి యాక్ట్) యొక్క నియమాల క్రింద, మీ రుణ ఖాతా **03.10.2024**న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ మీచే చూపిన చిరునామాలకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(13) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసు **03.01.2025**న జారీచేయబడినది మరియు అట్టి నోటీసులో పేర్కొన్నది ఏమనగా మీకు మంజూరైన వివిధ రుణాలను తిరిగిచెల్లించుటలో మీరు డిఫాల్టి చెందారని వాంది. కావున ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)కు నియమాలలో సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) యొక్క నియమాల ప్రకారం ప్రస్తుత ప్రకటన ద్వారా మీకు నోటీసు ఇవ్వబడుచున్నది.

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు & చిరునామా	స్వాధీనం చేసుకొను సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి పూర్తి బకాయి ప్లస్ తదుపరి వడ్డీ & ఇతర వ్యయాలు (రూ.లలో)
1	బొడ్లపాటి సిద్దయ్య, బొడ్లపాటి ఆదిమ్మ	ఇంటి డి.నెం:142-1, డోర్ నెం:2-234, అసిస్ట్ నెం:452, డి.నెం.142-1, భ్రుగుబండ గ్రామం, భ్రుగుబండ గ్రామపంచాయతీ ప్రాంతం, సత్తెనపల్లె మండలం, సత్తెనపల్లె ఉప జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ 17'-9", దక్షిణం: మేకల వెంకటరావు ఆస్తి -53'-6", పడమర: చీరబోయిన బాల రాజు ఆస్తి 14'-9", ఉత్తరం: తులవ వెంకట రామయ్య ఆస్తి 55-6.	Rs.649,792
2	మేడా ఆంజనేయులు, మేడా పార్వతి	ఇంటి డి.నెం.390-1, డోర్ నెం:5-223, అసిస్ట్‌నెం: 640/2, డి.నెం:390-1, పటుబండ్ల గ్రామం, పటుబండ్ల గ్రామ పంచాయితీ ప్రాంతం, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు ఉప జిల్లా ఎన్‌సి ఎల్లక, గుంటూరు-522402 . సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మేడా కృష్ణ ఆస్తి, పడమర: నల్లగొండ్ల నాగేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: పాలపర్తి నారాయణ ఆస్తి.	Rs.781,807

పై పేర్కొన్న మొత్తాలను వడ్డీ& ఖర్చులతో ఈనోటీసు ప్రచురణ తేది నుండి 5196 (పాతది), న్యూ మున్సిపల్ నెం.17-2-180, విస్తీర్ణం 300చ.గ.లు, చవాని నది అలీ బేగ్, హైదరాబాద్, తెలంగాణ-500023 నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, లేనిచో, ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసు కొనుటతోసహా సెక్యూర్డ్ అసెట్స్ అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని పై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యను **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** తీసుకొంటుంది. దిగువ వాటితోపాటు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్‌రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారలతో సహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొంటుంది (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ మరియులీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయు అధికారాలతోసహా సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ మరియు మీచే బదిలీచేయబడినట్లైతే బదిలీచేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ రియలైజేషన్ మరియు అన్ని హక్కుల్లో రద్దుఅవుతాయి. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా హోమ్ ఫైస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు హైపోతికేటెడ్/ తాకట్టుచేసిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ ఏదేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలు (మీ వ్యాపారంకు ఇతరత్రా)గా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 10-01-2025
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

రూమన్ టెక్నాలజీస్‌తో జెఎన్‌టియు ఒప్పందం

ప్రజాశక్తి -అనంతపురం

బెంగళూరు రూమన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అనంతపురం జెఎన్‌టియు అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ ఒప్పందంతో అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్‌తో పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఒప్పందాన్ని విద్యార్థులు అందరూ సద్వియోగం చేసుకునేలా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ సహకరించాలని కోరారు.

ORIX
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారుడు **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్‌సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బాకీమొత్తాలు చెల్లింపు/రియలైజేషన్ తేదివరకు డిమాండ్ నోటీసు తేది నుండితదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోకలిపి **రూ.42,01,448.41/- (రూపాయలు నలబైరెండు లక్షల ఒకవెయ్యి నాలుగువందల నలబై ఎనిమిది& నలబైఒక పైసలు మాత్రమే)**లను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీత లు/ తాకట్టుదారులుగా **అన్నబత్తుల గణేష్, అన్నబత్తుల సునిత, మెసర్స్ ప్రియా ఫ్యాన్సీ** వారిని కోరుతూ **తేది.22.10.2024నాటి** డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

1) రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు పంపబడినప్పటికిని తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా పూర్తి నోటీసు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్కరూల్ 9తో చవదగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **09 జనవరి, 2025**న **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకోవడమైనది.

2) ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు **ఓరిక్స్ లీజింగ్&ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** వారికి బాకీ మొత్తాలు చెల్లింపు/ రియలైజేషన్ తేది వరకు డిమాండ్‌నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోకలిపి **రూ.42,01,448.41/- (రూపాయలు నలబైరెండు లక్షల ఒకవెయ్యి నాలుగువందల నలబై ఎనిమిది& నలబైఒక పైసలు మాత్రమే)** లను చెల్లించుటకు లోబడి వాంటుంది.

ఆస్తి వివరణ:

ఐటం నెం.1: రాధ నగర్ కాలనీ, గ్రామం: పాయకపురం గ్రామం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా: విజయవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా: కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015లోని బ్లాక్ నెం.86, ఆర్.ఎస్.నెం.6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పిలోని 72.00చ.గ.లు లేదా 60.19చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ ఏరియాతో డోర్ నెం.77-86-11, ప్లాట్ నెం.2214 మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** 2205, **పడమర**: రోడ్డు, **ఉత్తరం:** 2215, **దక్షిణం:** 2213.

ఐటం నెం.2: రాధ నగర్ కాలనీ, గ్రామం: పాయకపురం గ్రామం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా: విజయవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా: కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520015లోని బ్లాక్ నెం.86, ఆర్.ఎస్.నెం.6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పి లోని 72.00చ.గ.లు లేదా 60.19చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ ఏరియాతో డోర్ నెం.77-86-11, ప్లాట్ నెం.2215 మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** 2204, **పడమర**: రోడ్డు, **ఉత్తరం:** 2216, **దక్షిణం:** 2214.

మొత్తం ఆస్తి ఏరియా 144 చదరపు గజాలు లేదా 120.38 చదరపు మీటర్లు (ప్లాట్ నెం.2214 విస్తీర్ణం 72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్లు + ప్లాట్ నెం.2215 విస్తీర్ణం 72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్లు) డోర్ నెం.7746-11.

వీ విధేయులు,
తేది: 09-01-2025 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

క్వార్టర్స్‌కు సాత్విక్-చిరాగ్

• మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

కౌలాలంపూర్: మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ దూసుకెళ్లారు. గురువారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో చిరాగ్-సాత్విక్ 21-15, 21-15తో మలేషియాకు చెందిన టాన్-ఆయుజ్‌లను చిత్తుచేశారు. క్వార్టర్స్‌లో వీరు మలేషియాకే చెందిన ఇ.వై.జెన్-వై.ఎస్ ఆనితతో తలపడనున్నారు. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్‌కు ప్రి క్వార్టర్స్‌లో నిరాశ తప్పలేదు. మూడుసెట్ల హోరాహోరీ పోరులో ప్రణయ్ లీ(చైనా) చేతిలో ఓటమిపాలయ్యారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో ప్రణయ్ 8-21, 21-15, 21-23తో పరాజయాన్ని చవిచూశాడు. దీంతో ఈ టోర్నీలో ప్రణయ్ పోరాటం ముగిసింది. ప్రి క్వార్టర్స్‌లో మాళవిక 18-21, 11-21తో వై.యన్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. ఇక మహిళల డబుల్స్‌లోనూ ట్రీసా జోలీ-గాయత్రి జంటకు నిరాశ తప్పలేదు. వీరు 21-15, 18-21, 19-21తో చైనా జంట చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో కరుణాకరన్-ఆధ్యా ధ్రువ్ కపిల-తనిషా క్రాస్టో జంటలు ఓటమిపాలయ్యారు. ఈ టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిన ఏకైక జంట సాత్విక్-చిరాగ్ మాత్రమే.

'గాంధీతాత చెట్టు' ట్రైలర్ విడుదల

స్టార్ డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతివేణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీతాత చెట్టు'. ఈ మూవీ ట్రైలర్‌ను కథానాయకుడు మహేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి మనస్సులను హత్తుకునేలా ఈ చిత్రం ఉండేలా ఉందన్నారు. సుకృతి, చిత్ర యూనిట్ అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ట్విట్టర్లో పోస్టుచేశారు. తాజాగా విడుదలైన గాంధీతాత చెట్టు ట్రైలర్ చూస్తే ఓ బాలిక ఇచ్చిన మాట కోసం గాంధీ మార్గాన్ని ఎంచుకున్న కథగా తెరకెక్కించినట్టు అర్థమవుతోంది. గాంధీ పేరు పెట్టుకున్న ఓ అమ్మాయి.. ఆయన బాటను, సిద్ధాంతాలను అనుసరిస్తూ, తన తాతకు ఇష్టమైన చెట్టును, తన ఊరును ఎలా రక్షించుకుంది అనే కథాంశంతో సినిమా తెరకెక్కినట్లుగా తెలుస్తోంది. ఈనెల 24న సినిమాను విడుదల చేస్తున్నామని దర్శకురాలు పద్మావతి తెలిపారు.

క్వార్టర్స్‌కు హర్యానా, రాజస్తాన్

విజయ్ హజారే టోర్నీ

వడోదర: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌లు ఖరారయ్యాయి. గురువారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో హర్యానా జట్టు 72పరుగుల తేడాతో బెంగాల్‌పై, రాజస్తాన్‌ను జట్టు 19పరుగుల తేడాతో తమిళనాడు జట్టును ఓడించాయి. రాజస్తాన్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి మ్యాచ్‌లో 267పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ అభిజిత్(111) సెంచరీకి తోడు కెప్టెన్ లోమ్రోర్(60) అర్ధసెంచరీతో రాణించారు. తమిళనాడు బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఐదు, వాషింగ్టన్, సాయి కిషోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో భాగంగా తమిళనాడు 47.1ఓవర్లలో 248పరుగులకు కుప్పకూలింది. జగదీశన్(65), విజయ్ శంకర్(49), మహ్మద్ అలీ(34) రాణించారు. రాజస్తాన్ బౌలర్లు అమన్‌కు మూడు, అంకిత్, అజయ్‌సింగ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అభిజిత్ తోమర్‌కు దక్కింది. మరో మ్యాచ్‌లో హర్యానా జట్టు నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 298పరుగులు చేయగా.. ఛేదనలో భాగంగా బెంగాల్ 43.1ఓవర్లలో 226పరుగులకే కుప్పకూలింది. బెంగాల్ బౌలర్ మహ్మద్ షమీ(3/61) బౌలింగ్‌లో మెరిశాడు. శని, ఆదివారం క్వార్టర్‌ఫైనల్స్, 15, 16న సెమీఫైనల్స్ జరగనున్నాయి. 18(శని) ఫైనల్ పోరు జరగనుంది.

క్వార్టర్‌ఫైనల్స్: 11(శని): మహారాష్ట్ర × పంజాబ్, కర్ణాటక × బరోడా
12(ఆది): గుజరాత్ × హర్యానా, విదర్భ × రాజస్తాన్

ఫైనల్‌కు తమిళనాడు, కర్ణాటక

జాతీయ అండర్-19 బాలికల వాలీబాల్ టోర్నీ

ప్రజాశక్తి-విజయవాడ స్పోర్ట్స్

పి బి సిద్ధార్థ కళాశాలలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ జాతీయ అండర్-19 బాలికల వాలీ బాల్ పోటీల్లో తమిళనాడు, కర్నాటక జట్టు ఫైనల్స్‌కు చేరుకున్నాయి తొలి సెమీఫైనల్లో తమిళనాడు జట్టు హర్యానాపై 3-0 (25-14,25-12, 25-16)తో వరుస సెట్లలో విజయాన్ని సాధించింది. తమిళనాడు జట్టులో సాధన, మౌనిహ, పవిత్ర అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చి జట్టును ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. హోరాహోరీగా జరిగిన రెండో సెమీ ఫైనల్స్ పోటీలో కర్ణాటక 3-0 (25-18, 25-16, 25-22) స్కోర్‌తో కేరళపై గెలుపొందింది. కర్ణాటక క్రీడాకారిణులు అద్భుతమైన డిఫెన్స్ ఆటతీరు ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. కేరళ అటాకింగ్‌లో రాణించినా కర్ణాటక డిఫెన్స్‌తో కట్టడి చేసింది. మొదటి రెండు సెట్లను కర్ణాటక అలవోకగా గెలిచినా మూడోసెట్ గెలవడానికి చెమటోడ్చాల్సి వచ్చింది. కర్ణాటక జట్టులో లీబ్రో అన్విత డిఫెన్స్‌లో, దిశ, హులిగమ్మ, ధవి అటాకింగ్ లో అద్భుతమైన ఆటతో జట్టుకు విజయాన్ని చేకూర్చారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు హర్యానా, కేరళ జట్ల మధ్య తతీయ స్థానం(కాంస్య పతకం)కోసం 10 గంటలకు, తమిళనాడు, కర్ణాటక జట్ల మధ్య ఫైనల్స్ పోటీ జరుగుతుందని చీఫ్ రిఫరీ డి. దయాకర్ తెలిపారు.

నిబంధనలతో 'గేమ్ ఛేంజర్' అదనపు షోలు

శుక్రవారం విడుదల కానున్న 'గేమ్ చేంజర్'కు ఎపి ప్రభుత్వం అన్ని రకాలుగా సాయం అందించనున్నట్లు ప్రకటించింది. అయితే తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతివ్వలేదు కానీ.. టికెట్ల ధర పెంచుకోవచ్చంటూ కొన్ని నిబంధనలతో తెలంగాణ ప్రభుత్వం జిఒ విడుదల చేసింది. ఈ సినిమాకు జనవరి పదో తేదీ ఒక్కరోజు మాత్రమే ఉదయం నాలుగు గంటల నుంచి ఆరు షోలకు అనుమతిచ్చిన ప్రభుత్వం, జనవరి 11 నుంచి జనవరి 19వ తేదీ వరకు 9 రోజుల పాటు 5 షోలకు అనుమతిచ్చింది. జనవరి పదో తేదీన నిర్వహించే ఆరు షోలకు టికెట్ల ధరలను పెంచుకునే వెసులుబాటును కల్పించింది.

ఆ ఒక్క రోజు మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.150, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.100 పెంచుకునేందుకు అనుమతి జారీ చేసింది. జనవరి 11 నుండి జనవరి 19 వరకు 9 రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.100 పెంచు కునేలా వెసులుబాటుని కల్పించిన ప్రభుత్వం.. బెనిఫిట్ షోలకు మాత్రం అనుమతివ్వలేదు. అయితే ఈ సినిమాకు ఎపిలో టికెట్ల ధరలు, బెనిఫిట్ షోలకు అనుమతి లభించింది. టికెట్ల ధరలు పెంచుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో ఫ్యాన్స్ గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవానికి 'పుష్ప 2' సంధ్య థియేటర్ ఘటన తర్వాత టికెట్ల ధర పెంచడం కానీ, బెనిఫిట్ షోలు ఉండవని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఖరాఖండీగా చెప్పినా.. భారీ బడ్జెట్ సినిమా కావడంతో పాటు, ఎఫ్‌డిసి ఛైర్మన్ వినతి మేరకు టికెట్ల ధరలను పెంచు కునే వెసులుబాటుని ప్రభుత్వం కల్పించింది.

అద్భుత చిత్రం 'డాకు మహారాజ్' : ప్రగ్యా

'నా కెరీర్‌లోనే అద్భుత చిత్రంగా 'డాకు మహారాజ్' నిలుస్తుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. మంచి సినిమాలో నటించినందుకు ఎంతో ఆనందంగా ఉంది. బాలకృష్ణ గారితో కలిసి పనిచేసే అవకాశం రావటం గౌరవంగా భావిస్తున్నా. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమాలు చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి నా సినీ కెరీర్‌ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణతో కలిసి పనిచేసే అవకాశం రావటం ఎంతైనా గొప్ప విషయం. ఈ సినిమా కూడా ఘన విజయం సాధిస్తుంది. ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారు. ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామరస్ రోల్ చేశా. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్రను బాబీ కొల్లి డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతోపాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది' అని కథానాయిక ప్రగ్యా జైస్వాల్ అన్నారు. కథానాయకుడు నందమూరి బాలకృష్ణ, కథానాయికలు ప్రగ్యాజైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కలిసి నటించిన చిత్రం 'డాకు మహారాజ్'. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రానికి బాబీ కొల్లి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమన్ సంగీతం అందించారు. చిత్రం విడుదల రోజే ఆమె పుట్టినరోజు కూడా. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రగ్యా జైస్వాల్ మీడియాతో మాట్లాడారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) శ్రీ తురిమెళ్ల యేసుదాస్,** తండ్రి: యోసేపు, డి.నెం.17-7-18, ఆనందపేట, 4వ లైన్, గుంటూరు. **2) శ్రీమతి చెల్లా జెరూషా (సహ దరఖాస్తుదారు),** భర్త: టి.యేసుదాస్, 17-7-18, ఆనందపేట, 4వ లైన్, గుంటూరు. **3) శ్రీమతి చెల్లా జెరూషా (సహ-దరఖాస్తుదారు),** భర్త: టి.యేసుదాస్, ప్రభుత్వ మహిళా కళాశాల (వొకేషనల్ జూనియర్ కళాశాల) సాంబశివరావు పేట, గుంటూరు. **సహ అబ్లిగెంట్: 1) టి. భాస్కరరావు,** తండ్రి: బాలయ్య, డి.నెం. 935, డి.ఎల్ యార్డ్స్, 8వ లేన్, శ్రీనగర్ కాలనీ, గుంటూరు-522002, వారు **ది.02-12-2019** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,50,819.82 పై** (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 02-12-2019**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారము **తేదీ. 08-01-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన **తేదీ: 02-12-2019** నుండి బకాయి మొత్తం **రూ.29,50,819.82 పై** (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు క్రింద వివరించబడ్డాయి:
షెడ్యూల్: గుంటూరు, జి.బి.సి రోడ్డు, ఆనందపేట, 4వ లైన్, మున్సిపల్ పాత వార్డు నెం-9, కొత్త వార్డు నెం-14, బ్లాక్ నెం-5, టి.ఎస్.నెం.357, మున్సిపల్ ఎ.ఎస్ నెం.24915, డి.నెం.17-7-18లో ఉన్న 120 చ.గ.లు లేదా 100.33 చ.మీ.ల ఇంటి స్థలంలో ఆర్.సి రూఫ్ నివాస గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ తురిమెళ్ళ యేసుదాస్ & చెల్లా జెరూషా గార్లకు చెందినది హద్దులు: స్థలం హద్దులు: **తూర్పు:** వీర్పణ సంతోషరావు గారి ఆస్తి-51'-6", **దక్షిణం:** గొల్ల పెద రామస్వామి గారి ఆస్తి-20'-60", **పడమర:** ఎన్. అనంతయ్య గారి ఆస్తి-51' -60", **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు-21'-90".
గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 26-02-2020 తేదీన జారీ చేసిన మునుపటి స్వాధీనం నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది: 08-01-2025 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీ పఠాన్ హబీబుల్లా ఖాన్, తండ్రి: సత్తార్ ఖాన్, డి.నెం: 2-3-11/ఏ, పాత పోస్ట్ ఆఫీస్ లైన్, స్తంభాల గరువు, గుంటూరు జిల్లా-522004. **సహ-దరఖాస్తుదారు: 2) శ్రీమతి పఠాన్ రిజ్వానా ఫాతిమా ఖాన్,** డి.నెం: 2-3-11/ఏ, పాత పోస్ట్ ఆఫీస్ లైన్, స్తంభాల గరువు, గుంటూరు జిల్లా-522004.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ పఠాన్ హబీబుల్లా ఖాన్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేదీ.21-11-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేదీ.02-03-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.21-11-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
షెడ్యూల్ ఐటమ్-1: ఎన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ ప్రాంతం, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం, ఆర్.ఎస్.నెం. 185/2, 185/3, 185/1బి లో "శ్రీ లక్ష్మీ నరసింహ హోమ్స్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ లో అన్ని సౌకర్యాలతో గల ఏ,బి,సి బ్లాక్‌కు హద్దులు: **తూర్పు:** ఆవుల శ్రీనివాసరావు గారి ఆస్తి, **దక్షిణం:** గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి, **పడమర:** కొంత భాగం రోడ్డు, వేగండ్ల శివశంకర్ గారి ఆస్తి, **ఉత్తరం:** గోగినేని అరుణాదేవి గారి ఆస్తి & ఇతరుల భూమి & రోడ్డు కొన్ని భాగాలు. **షెడ్యూల్ ఐటమ్-2:** ఎన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ ప్రాంతం, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం, ఆర్.ఎస్.నెం. 185/2, దగ్గరి డి.నెం.20-35లో గల 5566 చ.గ.ల భూమికి హద్దులు: **తూర్పు:** భీమిరెడ్డి కోటిరెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి, **పడమర:** కొంత భాగం రోడ్డు, వేగండ్ల శివశంకర్ గారి ఆస్తి, **ఉత్తరం:** గోగినేని అరుణా దేవి గారి ఆస్తి & ఇతరులు భూమి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో ఎకరా 1.15 సెంట్లు లేదా 5566 చ.గ.లు లేదా 4563.899 చ.మీ.ల భూమిలో అవిభక్త వాటా 36.00 చ.గ.లు లేదా 30.10 చ.మీ.లు. **షెడ్యూల్ ఐటమ్-3:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో ఇబ్రహీంపట్నం, "శ్రీ లక్ష్మీ నరసింహ హోమ్స్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ సి బ్లాక్ 3వ అంతస్తులో ఫ్లాట్ నెం.320కు హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, ఫ్లాట్ నెం. 319, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** కారిడార్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో 940 చ.అ.ల ప్లింత్ ఏరియా, 285 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సౌకర్యాలు & సౌలభ్య హక్కులతో.

తేది: 06-01-2025 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమోదిత కార్యాలయం : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 6వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013.
రీటైల్ అసెట్ కలెక్షన్ డిపార్టుమెంట్ : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 8-2-120/84, 2వ అంతస్తు, జ్యోతి మ్యాజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

డిసిబి బ్యాంక్

ఇ-వేలం విక్రయ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (9)తో చదువుతూ రూల్ 8(6) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తి **డిసిబి బ్యాంక్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినది, బ్యాంక్ అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క నిబంధన క్రింద స్వాధీనపరుచుకోవడమైనది. దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం క్రింద పేర్కొన్న బకాయి మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు ఇతరత్రములు తిరిగిరాబట్టుకొనుటకు **"ఏది ఎక్కడ ఉందో"** మరియు **"ఆ పద్దతి ప్రకారం" "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** ప్రాతిపదికన ప్రాతిపదికన టెండర్ కం బహిరంగ ఇ-వేలం ద్వారా ఆస్తి అమ్మబడును.

క్ర సం.	రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు, హామీదారుల పేరు	బకాయి మొత్తం () నాటికి	రిజర్వు ధర (రూ.)	ఇఎండి (రూ.)	ఇ వేలం తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	శ్రీమతి జయలక్ష్మి తందు, శ్రీమతి తందు కృష్ణవేణి, శ్రీమతి జయలక్ష్మి మెస్ అండ్ హాస్టల్స్ మరియు నవీన్ కుమార్ టి	Rs.66,71,172/- as on 26th Nov 2024	Rs. 12,92,000/-	Rs.1,29,200/-	25th Jan 2025 11.30 AM	భౌతికం

స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, మచిలీపట్నం ఎస్ఆర్ఓ పరిధి మరియు గూడూరు మండలం, గూడూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న మూల్యాంకనం నం.1245, డో.నం.3/326-1, ఆర్ఎస్ నం.443/2 ఎ.ఆర్.సి.సి. రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం నిర్మాణ పరిధి 160 చ.గ.లు. లేదా 133.78 చ.మీ.లు. ఉన్న **హద్దులు : తూర్పు :** పెంద్ర పాప మరియు ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం :** మహమ్మద్ షరీఫ్ సాహెబ్‌కు చెందిన స్థలం, **పడమర :** గంగానమ్మ గుడి రోడ్డుగా పిలువబడే రోడ్డు, **ఉత్తరం :** తలుపుల హనుమంతరావుకు చెందిన స్థలం.

బయానా దాఖలుకు తేది మరియు సమయం 23 జనవరి, 2025న సా సా.5 గం.లకు ముందుగా లెటర్‌తో పాటుగా కెవైసి పాన్ కార్డు, బయానా యొక్క ప్రూఫ్, సంప్రదించాల్సిన వ్యక్తి - ఎ. తుమ్మల మురళి, నం.9963843212
ఆశక్తి ఉన్న కొనుగోలుదారు/బిడ్డరు అవసరం మేరకు డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజియస్ ద్వారా వారి పేరుతోటి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్ పేరుతో బయానాను డిపాజిట్ చేయగలరు. అకౌంట్ పేరు : డిసిబి బ్యాంక్ లోన్ అకౌంట్ పేరు, అకౌంట్ నెం: డిసిబి బ్యాంక్ లోన్ అకౌంట్ నంబరు, ఐఎఫ్‌యస్‌సి కోడ్ : DCBL0000037 లోవర్ పారెల్, శాఖ - ముంబై.

తనిఖీ తేది మరియు సమయం : 20 జనవరి, 2025, ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు క్రింద విధంగా :

1. ఇ-వేలం అనేది "ఆన్ లైన్" లో "ఏది ఎక్కడ ఉన్నదో" "అది అక్కడ అలాగే" జరుపడబడును. వేలం అనేది బ్యాంక్ వారు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మెసెర్స్.4 క్లోసర్ ఇండియా (సంప్రదించాల్సిన నెం. ..... వద్ద వెబ్ పోర్టల్ https://www.bankauctions.in ద్వారా జరుపబడును. ఇ-వేలం టెండర్ డాక్యుమెంటులో ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లేరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలు కలిగి వేలం మరియు అమ్మకం వెబ్‌సైట్ https://www.bankauctions.in ద్వారా అందుబాటులో ఉంటాయి.
2. అధీకృత అధికారి యొక్క వివరణ మేరకు, ఆస్తులకు సంబంధించి ఎటువంటి గొడవలు లేవు. ఏదైతే ఆసక్తి ఉన్న బిడ్డరు వారు సొంత పరిధిని ఉపయోగించి ఆస్తికి సంబంధించిన ఎలాంటి గొడవలు ఉన్నాయో బిడ్ దాఖలుకు ముందుగానే ఆస్తులకు సంబంధించిన వేలం మరియు గొడవలు/హక్కులు/బకాయిలు/ ఆస్తి ని పాడుచేసే విభాగాలును మీరు తెలుసుకొనగలరు, ఇ-వేలం యొక్క ప్రకటన తెలియపరచలేదు మరియు ఎటువంటి కమిట్‌మెంట్‌కు ఆధారపడలేదు మరియు బ్యాంకు వారు తరుపు నుంచి కూడా. ఆస్తికి సంబంధించి అన్ని ఉన్న మరియు లేని భవిష్యత్‌కు సంబంధించిన గొడవలు బ్యాంకు వారికి తెలిసినవి మరియు తెలియనివి అమ్మబడును. అధీకృత అదికారికి మరియు / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు మూడవ వ్యక్తి ద్వారా వచ్చిన గొడవలు/హక్కులు/బకాయిలకు ఎటువంటి సంబందం లేదు.
3. బిడ్ గనుక సత్ఫలితం ఇవ్వకపోతే ఎటువంటి వడ్డీ లేకుండానే బయానా తిరిగి ఇవ్వబడుతుంది. దిగువసంతకాదారుకు అన్ని ఆఫర్లను ఆమోదించే మరియు తిరస్కరనించే హక్కు కలిగి ఉంటుంది మరియు వేలం యొక్క అమ్మకం ఎటువంటి కారణం తెలుపకుండానే పోస్ట్ పోన్ చేయవలసి ఉంటుంది. ఆఫర్ కనుక ఆమోదించబడితే కొనుగోలుదారు 25 శాతం (బయానా కాకుండా) ను అమ్మకం ధరను వేలం రోజునే డిపాసిట్ చేయాలి మరియు లేదా కొనుగోలుదారు డిపాజిట్ చేయని యెడల బయానాను బహిష్కరించవలసి ఉంటది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. కొనుగోలు ధర యొక్క మిగతా ధర అమ్మకం అనేది పూర్తయిన 15 రోజుల తర్వాత కట్టవలసి ఉంటుంది మరియు ఉన్న సమయములో మీరు కట్టకపోతే బయానాను బహిష్కరించవలసి ఉంటుంది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. ఇతర స్టాట్యూటరీ బకాయిలు/పన్నులు/స్టాంప్ డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజు/ ఇతర బదిలీ ఫీజులు కొనుగోలుదారు కట్టవలసి ఉంటుంది.
4. అమ్మకం అనేది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమాలు/నిబందనలకు లోబడి ఉంటుంది.

తేది : 10-01-2025, ప్రదేశం : గూడూరు సం/- అధీకృత అధికారి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 6వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013.
రీటైల్ అసెట్ కలెక్షన్ డిపార్టుమెంట్ : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 8-2-120/84, 2వ అంతస్తు, జ్యోతి మ్యాజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

డిసిబి బ్యాంక్

ఇ-వేలం విక్రయ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (9)తో చదువుతూ రూల్ 8(6) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తి **డిసిబి బ్యాంక్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినది, బ్యాంక్ అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క నిబంధన క్రింద స్వాధీనపరుచుకోవడమైనది. దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం క్రింద పేర్కొన్న బకాయి మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు ఇతరత్రములు తిరిగిరాబట్టుకొనుటకు **"ఏది ఎక్కడ ఉందో"** మరియు **"ఆ పద్దతి ప్రకారం" "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** ప్రాతిపదికన ప్రాతిపదికన టెండర్ కం బహిరంగ ఇ-వేలం ద్వారా ఆస్తి అమ్మబడును.

క్ర సం.	రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు, హామీదారుల పేరు	బకాయి మొత్తం () నాటికి	రిజర్వు ధర (రూ.)	ఇఎండి (రూ.)	ఇ వేలం తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	1. శ్రీ ఓర్చు వెంకటరావు (రుణగ్రహీత) 2. శ్రీమతి ఓర్చు తులసి (సహ రుణగ్రహీత)	Rs.49,28,121/- (As of 12.11.2024)	Rs. 19,00,000/-	Rs.1,90,000/-	25.01.2025 From 11:30 am	భౌతికం

స్థిరాస్తి వివరణ : షెడ్యూల్ : గుంటూరు జిల్లా, పెద్దకాకాని రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, కొప్పురావూరు గ్రామ పంచాయతీ ఏరియా కొప్పురావూరు గ్రామంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.26, ఎ.లు. 3-18 సెంట్లు., డో.నం.27, ఎ.లు. 2-55 సెంట్లు., డో.నం.28/1,ఎ.లు. 0-66 1/2 సెంట్లు, డో.నం.30/1, ఎ.లు. 4-90 సెంట్లు. నాలుగు సంఖ్యలు మొత్తం ఒక ముక్క స్థలం పరిధి ఎ.లు. 11-29.1/2 సెంట్లు. మరియు డో.నం.26, ఎ.లు. 1-06 సెంట్లు. వి.జి.టి.ఎమ్.ఉడా ఫైల్ నం.ఇ2/120/2014 ప్రకారం మొత్తం ఎ.లు. 12-35.1/2, ఎల్.పి.నం.19/2014/ జిఎన్‌టి ప్లాన్ ప్లాట్ నం.65 విస్తీర్ణం 220 చ.గ.లు., ప్లాట్ నం.66 విస్తీర్ణం 220 చ.గ.లు., ప్లాట్ నం.67 విస్తీర్ణం 220 చ.గ.లు. ప్లాట్ నం.68 విస్తీర్ణం 220 చ.గ.లు., ప్లాట్ నం.69 విస్తీర్ణం 220 చ.గ.లు., ప్లాట్ నం.70 విస్తీర్ణం 210 చ.గ.లు., ప్లాట్ నం.71 విస్తీర్ణం 253.33 చ.గ.లు., ప్లాట్ నం.72 విస్తీర్ణం 240 చ.గ.లు., ప్లాట్ నం.73 విస్తీర్ణం 240 చ.గ.లు., ప్లాట్ నం.74 విస్తీర్ణం 240 చ.గ.లు., ప్లాట్ నం.75 విస్తీర్ణం 2764.16 చ.గ.లు. సైట్ లో "క్యాపిటల్ స్క్వేర్" బి-బ్లాక్ నిర్మాణ **హద్దులు : తూర్పు :** 40 అ.లు. వెడల్పు రోడ్డు 218'-0", **దక్షిణం :** శైమల కిషోర్‌రెడ్డికి సంబంధించిన సైట్ 115'-0", **పడమర :** 40 అ.లు. వెడల్పు రోడ్డు 214'-6", **ఉత్తరం :** ప్లాట్ నం.లు. 64.77కి సంబంధించిన సైట్ 115'-0".
బి-షెడ్యూల్ : అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలత 46 చ.గ.లు. లేదా 38.46 చ.మీ.లు. సైట్ మొత్తం పరిధి 2764.16 చ.గ.లు. లేదా 2311.11 తో పాటు పైన పేర్కొన్న సైట్ వాటా లో నిర్మించబడిన క్యాపిటల్ స్క్వేర్ బి-బ్లాక్ యొక్క రెండవ అంతస్తులో ఉన్న ఒక సెమీ ఫినిష్ రెండు పడక గదుల ఫ్లాట్ బేరింగ్ నం.305 తో మొత్తం ఏరియా 150 చ.అ.లు. (ప్లింత్ మరియు సాధారణ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియా) **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

బయానా దాఖలుకు తేది మరియు సమయం 20 జనవరి, 2025న సా సా.5 గం.లకు ముందుగా లెటర్‌తో పాటుగా కెవైసి పాన్ కార్డు, బయానా యొక్క ప్రూఫ్, సంప్రదించాల్సిన వ్యక్తి- ఎ. తుమ్మల మురళి, నం.9963843212
ఆశక్తి ఉన్న కొనుగోలుదారు/బిడ్డరు అవసరం మేరకు డిడి/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజియస్ ద్వారా వారి పేరుతోటి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్ పేరుతో బయానాను డిపాజిట్ చేయగలరు. అకౌంట్ పేరు : డిసిబి బ్యాంక్ లోన్ అకౌంట్ పేరు, అకౌంట్ నెం: డిసిబి బ్యాంక్ లోన్ అకౌంట్ నంబరు, ఐఎఫ్‌యస్‌సి కోడ్ : DCBL0000037 లోవర్ పారెల్, శాఖ- ముంబై

తనిఖీ తేది మరియు సమయం : 17 జనవరి, 2025, ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు క్రింద విధంగా :

1. ఇ-వేలం అనేది "ఆన్ లైన్" లో "ఏది ఎక్కడ ఉన్నదో" "అది అక్కడ అలాగే" జరుపడబడును. వేలం అనేది బ్యాంక్ వారు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మెసెర్స్.4 క్లోసర్ ఇండియా (సంప్రదించాల్సిన నెం. ..... వద్ద వెబ్ పోర్టల్ https://www.bankauctions.in ద్వారా జరుపబడును. ఇ-వేలం టెండర్ డాక్యుమెంటులో ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లేరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలు కలిగి వేలం మరియు అమ్మకం వెబ్‌సైట్ https://www.bankauctions.in ద్వారా అందుబాటులో ఉంటాయి.
2. అధీకృత అధికారి యొక్క వివరణ మేరకు, ఆస్తులకు సంబంధించి ఎటువంటి గొడవలు లేవు. ఏదైతే ఆసక్తి ఉన్న బిడ్డరు వారు సొంత పరిధిని ఉపయోగించి ఆస్తికి సంబంధించిన ఎలాంటి గొడవలు ఉన్నాయో బిడ్ దాఖలుకు ముందుగానే ఆస్తులకు సంబంధించిన వేలం మరియు గొడవలు/హక్కులు/బకాయిలు/ ఆస్తి ని పాడుచేసే విభాగాలును మీరు తెలుసుకొనగలరు, ఇ-వేలం యొక్క ప్రకటన తెలియపరచలేదు మరియు ఎటువంటి కమిట్‌మెంట్‌కు ఆధారపడలేదు మరియు బ్యాంకు వారు తరుపు నుంచి కూడా. ఆస్తికి సంబంధించి అన్ని ఉన్న మరియు లేని భవిష్యత్‌కు సంబంధించిన గొడవలు బ్యాంకు వారికి తెలిసినవి మరియు తెలియనివి అమ్మబడును. అధీకృత అదికారికి మరియు / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు మూడవ వ్యక్తి ద్వారా వచ్చిన గొడవలు/హక్కులు/బకాయిలకు ఎటువంటి సంబందం లేదు.
3. బిడ్ గనుక సత్ఫలితం ఇవ్వకపోతే ఎటువంటి వడ్డీ లేకుండానే బయానా తిరిగి ఇవ్వబడుతుంది. దిగువసంతకాదారుకు అన్ని ఆఫర్లను ఆమోదించే మరియు తిరస్కరనించే హక్కు కలిగి ఉంటుంది మరియు వేలం యొక్క అమ్మకం ఎటువంటి కారణం తెలుపకుండానే పోస్ట్ పోన్ చేయవలసి ఉంటుంది. ఆఫర్ కనుక ఆమోదించబడితే కొనుగోలుదారు 25 శాతం (బయానా కాకుండా) ను అమ్మకం ధరను వేలం రోజునే డిపాసిట్ చేయాలి మరియు లేదా కొనుగోలుదారు డిపాజిట్ చేయని యెడల బయానాను బహిష్కరించవలసి ఉంటది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. కొనుగోలు ధర యొక్క మిగతా ధర అమ్మకం అనేది పూర్తయిన 15 రోజుల తర్వాత కట్టవలసి ఉంటుంది మరియు ఉన్న సమయములో మీరు కట్టకపోతే బయానాను బహిష్కరించవలసి ఉంటుంది మరియు ఆస్తి అనేది మరలా తిరిగి వేలం వేయబడుతుంది. ఇతర స్టాట్యూటరీ బకాయిలు/పన్నులు/స్టాంప్ డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజు/ ఇతర బదిలీ ఫీజులు కొనుగోలుదారు కట్టవలసి ఉంటుంది.
4. అమ్మకం అనేది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమాలు/నిబందనలకు లోబడి ఉంటుంది.

తేది : 10-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు డిసిబి బ్యాంక్ లిమిటెడ్

DBS
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
హెడ్ ఆఫీసు : ఎక్స్‌ప్రెస్ టవర్, లెవెల్ 19, నారీమన్ పాయింట్, ముంబై - 400021
మహారాష్ట్ర శాఖ కార్యాలయం : ది రూబీ, 6వ అంతస్తు, దాదర్ (వె), ముంబై-400 028

డిమాండ్ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సర్ఫాసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద

నోటీసు డిబిఎస్ బ్యాంక్ లిమిటెడ్ తో క్రింది రుణగ్రహీతల అకౌంట్లు ఎన్‌పిఏగా వర్గీకరించబడ్డాయని క్రింద పేర్కొన్న తేదీలలో సర్ఫాసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద బ్యాంక్ జారీ చేసింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల చివరిగా తెలిసిన చిరునామాపై నోటీసు సర్వీస్ చేయని దృష్ట్యా, ఈ పబ్లిక్ నోటీసు సంబంధిత అందరి సమాచారం కోసం ప్రచురించబడింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్‌కి చెల్లించవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు క్రింద కాంట్రాక్టు రేట్లలో భవిష్యత్తు వడ్డీతో పాటుగా చెల్లించే తేదీ వరకు క్రింద సూచించిన మొత్తాలను తేదీలలో చెల్లించవలసి ఉంటుంది. సంబంధిత వ్యక్తులకు అమలు చేసిన రుణం/మరియు ఇతర ఒప్పందాలు మరియు పత్రాలు పేర్కొన్న ఒప్పందాల ప్రకారం రుణగ్రహీత యొక్క బకాయికి సెక్యూరిటీగా పేరుకు వ్యతిరేకంగా చూపబడిన సంబంధిత ఆస్తులు డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్‌కు ఛార్జ్ చేయబడ్డాయి. సంబంధిత రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు పైన పేర్కొన్న విధంగా డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్‌కి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, సెక్షన్ 13(4) క్రింద పేర్కొన్న అన్నీ లేదా ఏదైనా హక్కులను వినియోగించుకోవడానికి డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్‌కు అర్హత ఉంటుంది. చట్టం మరియు వర్తించే నియమాలు సంబంధిత రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు ఖర్చు మరియు పరిణామాలకు పూర్తిగా బాధ్యులు. చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 13లో పేర్కొన్న నిబంధనల ప్రకారం మీరు మా బ్యాంక్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ నోటీసులో పేర్కొన్న సెక్యూరిటీ క్రింద పేర్కొన్న ఏదైనా ఆస్తిని అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు. పైన పేర్కొన్న చట్టం నిబంధన ప్రకారం రుణగ్రహీత/హామీదారులు పైన పేర్కొన్న ఆస్తులను ఏ పద్ధతిలోనైనా, అమ్మకం, లీజు మొదలైన వాటి ద్వారా బదిలీ చేయడం నిషేధించడమైనది. పేర్కొన్న నిబంధనలకు ఏదైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత వ్యక్తికి సర్ఫాసీ చట్టం ప్రకారం శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది. మరిన్ని వివరాల కోసం దిగువసంతకందారు నుండి అందించబడని వ్రాతపూర్వక నోటీసులను సేకరించవచ్చు.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం.	రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత / హామీదారుల పేరు మరియు చిరునామా / లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు / ఎన్‌పిఏ తేది	బకాయి మొత్తం రూ. లో
1.	**లోన్ అకౌంట్ నం.: 0277611000000843 మరియు 0277798000000049** 1. మెసెర్స్.లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్... (రుణగ్రహీత), ప్రొప్రైటర్ : శ్రీమతి. పి.రాధిక చిరునామా : డో.నం.63/3, కేరాఫ్. శ్రీ రామ కాటన్ గిన్నింగ్ మిల్, యూనిట్ 1, ఏట్కూరు రోడ్డు, మహాలక్ష్మీపురం, గుంటూరు-522003. 2. శ్రీ పి. శ్రీనివాసరావు... (హామీదారులు/తనఖాదారులు), చిరునామా : ఫ్లాట్ నం.5, గ్రౌండ్ ఫ్లోర్, బృందావన్ ఎన్‌క్లేవ్, ఆర్చిడ్ నార్త్ బ్లాక్, ఏట్కూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003.	13.11.2024 / 29.03.2021	**రూ. 40,44,882.62/-** (నలభై లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై రెండు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) షెడ్యూల్ - 2 లో వివరించిన ప్రకారం 07.11.2024 నాటికి బకాయి ("బకాయి మొత్తం") తో పాటు 07.11.2024 నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు దానిపై చెల్లింపు వరకు డాక్యుమెంట్ లావాదేవీల ప్రకారం ప్లస్ జరిమానా వడ్డీ మరియు ఇతర వడ్డీ.

గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏట్కూరు రోడ్డు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క బేరింగ్ టి.ఎస్.నం.691, 692, 693, 694 మరియు 695 వద్ద ఉన్న "ఆర్చిడ్ నార్త్ బ్లాక్"లో ఉన్న ఒక ఫ్లాట్ బేరింగ్ నం.5 తో పాటు షెడ్యూల్ "బి1" బయట సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే పరిధి 50 చ.గ.లు. లేదా 41.80 చ.మీ.లు. **"బృందావన్ ఎన్‌క్లేవ్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ బయట ప్లింత్ ఏరియా 765 చ.అ.లు. (కామన్ ఏరియా కాకుండా) ఆస్తి నిర్మాణంతో సైట్ పరిధి 12,241 చ.మీ.లు. ఉన్న డో.నం.19-8-30, బృందావన్ ఎన్‌క్లేవ్, ఆర్చిడ్ నార్త్ బ్లాక్ మరియు **హద్దులు : తూర్పు :** మున్సిపల్ ఓపెన్ డ్రైన్, **పడమర :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం :** మున్సిపల్ ఓపెన్ డ్రైన్, **దక్షిణం :** బిఎస్ఎన్ఎల్ మరియు ఇతరులకు చెందిన సైట్.

తేది : 10.01.2025 అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

ప్రముఖ గాయకుడు జయచంద్రన్ ఇకలేరు

తిరువనంతపురం : ఆరు దశాబ్దాలుగా తన గాత్రంతో అలరించిన ప్రఖ్యాత పి జయచంద్రన్ (80) ఇకలేరు. కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కేరళలో త్రిశ్శూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జయచంద్రన్ మరణం దక్షిణాది సంగీతరంగానికి తీరని లోటు అని విజయన్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జయచంద్రన్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

తెలుగులో సూపర్ హిట్ పాటలు

జయచంద్రన్ తెలుగులో పాడిన పలు పాటలు హిట్‌గా నిలిచాయి. హ్యాపీ హ్యాపీ బర్త్‌డేలు (సుస్వాగతం), రోజావే చిన్ని రోజావే (సూర్యవంశం), అనగనగా ఆకాశం ఉంది (నువ్వే కావాలి) వంటి పాటలు విశేష ఆదరణ పొందాయి. తెలుగులో ఆయన పాడిన 'నా చెల్లి చంద్రమ్మ' (ఊరు మనదిరా) చివరి పాట 2002లో విడుదలైంది. మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీలో 16 వేలకు పైగా పాటలు పాడారు. ఇళయరాజా, ఎఆర్ రెహమాన్, ఎంఎం కీరవాణి, విద్యా సాగర్, కోటి తదితరుల సంగీత దర్శకత్వంలో ఆయన ఎక్కువగా పాటలు పాడారు.

1986లో బెస్ట్ మేల్ ప్లేబ్యాక్ సింగర్‌గా నేషనల్ అవార్డు (శ్రీ నారాయణ గురు సినిమాలోని పాటకుగానూ), 5 కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డులు వచ్చాయి. రెండు తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డులు కూడా జయచంద్రన్‌ను వరించాయి. గాయకుడిగానే కాకుండా తెరపై కూడా జయచంద్రన్ కనిపించారు. మలయాళ సినిమాలు 'నఖక్ష తంగళ్', 'త్రివేండ్రం లాడ్జ్' సినిమాల్లో చిన్న పాత్రల్లో నటించారు.

పాకిస్తాన్‌లో 16 మంది నిర్మాణ కార్మికుల కిడ్నాప్

పెషావర్ : పాకిస్తాన్‌లోని రెస్టివ్ ఖైబర్ ఫఖ్తూన్‌ఖవా ప్రావిన్స్‌లో గుర్తు తెలియని సాయుధాలు 16 మంది నిర్మాణ రంగ కార్మికులను కిడ్నాప్ చేశారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. ప్రభుత్వ నిర్మాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న వీరంతా నిర్మాణ ప్రాంతానికి వాహనంలో వెళుతుండగా అపహరించారు. ఆ వాహనానికి నిప్పంటించారు. ఈ ప్రాంతంలో నిషేధిత తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్తాన్ (టిటిపి) పనిచేస్తోంది, పైగా గతంలో ఇలాంటి అపహరణలకు పాల్పడిన సమాచారం వుంది. అల్‌ఖైదాకు సన్నిహితంగా పని చేస్తున్న ఈ సంస్థ అనేక రకాలుగా దాడులు సాగిస్తోంది. మరో సంఘటనలో ట్యాంక్ జిల్లాలో 25కిలోల బాంబును అధికారులు నిర్వీర్యం చేశారు. వాయవ్య పాకిస్తాన్‌లోని మారుమూల జిల్లాలో డజన్ల సంఖ్యలో సాయుధ బలూచ్ వేర్పాటువాదులు అరాచకం సృష్టించారు. ప్రభుత్వ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్ దోపిడీకి పాల్పడ్డారు. ఒక పోలీసు స్టేషన్‌ను పాక్షికంగా దగ్ధం చేశారని పోలీసులు గురువారం తెలిపారు. భద్రతా బలగాలు వచ్చేలోపు వారక్కడ నుండి పారిపోయారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే వుందని చెప్పారు. కాగా బలూచిస్తాన్‌లోని ఖుజ్దార్‌లో బుధవారం జరిగిన దాడికి తమదే బాధ్యత అని నిషేదిత బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఇటీవలి కాలంలో వాయవ్య ఖైబర్‌ఫఖ్తునువా ప్రావిన్‌ఐస, బలూచిస్తాన్‌ల్లో తీవ్రవాదుల హింస పెరిగింది. బలూచ్ ఆర్మీ, పాకిస్తాన్ తాలిబన్ ఇందుకు కారణమని భావిస్తున్నారు. ఆఫ్ఘన్ తాలిబన్ 2021లో పొరుగున వున్న ఆఫ్ఘనిస్తాన్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాక్ తాలిబన్‌కు ధైర్యం వచ్చింది. దాంతో వారు ఈ మధ్య ఎక్కువగా దాడులకు దిగుతున్నారు.

తొక్కిసలాటపై న్యాయవిచారణ

(మొదటి పేజీ తరువాయి)

టి. ఈశ్వరమ్మ అనే ఇద్దరి మహిళల పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలిపారు. వారి ఆరోగ్యం క్రమేణా మెరుగుపడు తున్నట్లు చెప్పారు. వీరిద్దరికి ఐదు లక్షల రూపాయల వంతున ఆర్థికసాయం అందిస్తామని మిగిలిన 33 మందికి రూ.రెండు లక్షల చొప్పున ఇస్తామని తెలిపారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా గాయపడిన వారికి ప్రత్యేక దర్శనం కల్పిస్తామన్నారు. టిటిడి సొంత వాహనాల్లోనే వారి ఇళ్లకు చేరుస్తామన్నారు.' నేను భక్తునిగా,సిఎంగా చెబుతున్నా.. తిరుమల పవిత్రతను కాపాడాలి' అని ఆయన అన్నారు. దేవుని దగ్గర సేవ ముఖ్యమని అన్నారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయమని చెప్పారు. 'వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచారు. ఎందుకు పెంచారో తెలియదు. మొదటి నుండి ఉన్న సంప్రదాయాలను మార్చడం మంచిది కాదు.ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్దతులు ఉండాలి' అని సిఎం అన్నారు. 'పవిత్ర దినాల్లో దర్శనాల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసే బాధ్యత అధికారులదే' అని ఆయన స్పష్టంచేశారు. ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మకాయల రామానాయుడు, అనిత, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు పాల్గొన్నారు.

అధికమౌతున్న ఆదాయ అసమానతలు

- జాతీయాదాయంపై సంపన్నుల పెత్తనం
- పేదల దరి చేరని అత్యవసర సేవలు



న్యూఢిల్లీ : దేశంలో ఆదాయ అసమానతలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని ఓ కార్యాచరణ పత్రం తెలిపింది. పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) అనే సంస్థ రూపొందించిన ఈ పత్రాన్ని ఇటీవలే విడుదల చేశారు. సమ్మిళిత వృద్ధి, సామాజిక-ఆర్థిక సమానత్వం కోసం సమర్ధవంతమైన విధానాలను రూపొందించడానికి ఆదాయ పంపిణీని కచ్చితత్వంతో లెక్కించాల్సిన అవసరాన్ని ఈ పత్రం గుర్తు చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ వంటి సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. వ్యక్తులు, కుటుంబాల మధ్య ఆదాయ అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోఎఫీషియంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది.

సమాజంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. 2015-16, 2020-21 మధ్యకాలంలో దేశంలో ఆదాయ అసమానతలకు సంబంధించిన గినీ సూచిక 0.395 నుండి 0.528కి పెరిగిందని ప్రైస్ సంస్థ సీఈఓ, కార్యాచరణ పత్రం రూపకర్త రాజేష్ శుక్లా తెలిపారు. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారు. కానీ భారతీయ కుటుంబ సర్వేలు మాత్రం సంపన్నుల వాటా జాతీయాదాయంలో 7.3 శాతమేనని చెబుతున్నాయి.

దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అంటే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉన్నదని అవి చెబుతున్నాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 15.8 (2020-21) నుండి 25.5 (1961-65) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కోవిడ్ సమయంలో ఈ సూచీ 22.8 శాతం మధ్య కొనసాగి మెరుగుదల కనబరచింది.

భారతీయ కుటుంబ సర్వేలు, వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ డాటాబేస్ అంచనాలను పరిశీలిస్తే దేశీయ, అంతర్జాతీయ సర్వేల మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ రెండు సర్వేలు ఇచ్చిన ముగింపు మాత్రం ఒకేలా ఉంది. దేశంలో అత్యధిక ఆదాయం పొందుతున్న వారి చేతిలోనే సంపద పోగుపడుతోంది. జనాభాలో అట్టడుగున ఉన్న 10 శాతం ప్రజలు మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఆదాయ అసమానతలు అధికంగా ఉన్న దృష్ట్యా స్థిరమైన, సమ్మిళిత ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని కార్యాచరణ పత్రం సూచించింది.

పిఎం-కిసాన్‌కు రైతు ఐడి లింక్ తప్పనిసరి

- కౌలుదార్లకు మోడీ సర్కార్ కొత్త చిక్కులు

న్యూఢిల్లీ : అన్నదాతలకు అందించే అరకొరసాయానికి కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త కొర్రీలు పెడుతోంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం-కిసాన్)కు దరఖాస్తు చేసుకోవాలంటే రైతుకు భూమి ఉన్నట్లుగా రైతు గుర్తింపు ఐడిని తప్పనిసరిగా అనుసంధానం చేయాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నిబంధనలు విధించింది. ఆంధ్రప్రదేశ్ సహా పది రాష్ట్రాలు ఈ నెల 1 నుంచి ఈ నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌తో పాటు అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, యూపీ వంటి రాష్ట్రాలున్నాయి. పిఎం-కిసాన్ లబ్ధిదారులు 11 కోట్ల మంది ఉంటే అందులో 9.25 కోట్ల మంది (అంటే దాదాపు 84 శాతం) ఈ పది రాష్ట్రాల నుంచే ఉండటం గమనార్హం. పిఎం-కిసాన్ కోసం ప్రతినెలా దాదాపు రెండు లక్షల మంది కొత్తగా దరఖాస్తు చేస్తుండటంతో ఈ నిబంధన తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అయితే దీనివల్ల భూయజమానులకే మాత్రమే సాయం అందుతుందని, వాస్తవ సాగుదారులైన కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని రైతు సంఘాల నాయకులు వాపోతున్నారు.

సినీ నటుడు మోహన్‌బాబుకు ఊరట

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జర్నలిస్ట్ పై దాడి కేసులో సినీ నటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ జరిగే వరకు పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. గతేడాది డిసెంబర్ 10 న జల్‌పల్లిలోని తన నివాసం వద్ద జర్నలిస్ట్‌పై దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ మోహన్ బాబు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 23న ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పోలీసులు నమోదు చేసిన కేసులో అభియోగాలు తీవ్రమైనందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మోహన్ బాబు డిసెంబర్ 24న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ ధర్మాసనం విచారించింది.

ఎవరైనా లోపలికి వస్తే దాడి చేస్తారా...?

ఈ వాదనలపై జస్టిస్ దులియా స్పందిస్తూ, ఎవరైనా ఇంటిలోకి వచ్చినంత మాత్రాన దాడి చేస్తారా? అని మోహన్ బాబు తరపు న్యాయవాది ముకుల్ రోహిత్గిని ప్రశ్నించారు. తదుపరి విచారణ జరిగేంతవరకు మోహన్ బాబుపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అలాగే మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి, జర్నలిస్టుకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 13కి వాయిదా వేసింది.

పంజాబ్‌లోని మోగాలో జరిగిన కిసాన్ మహా పంచాయతీకి భారీగా హాజరైన రైతులు

పంజాబ్‌లో భారీ కిసాన్ మహా పంచాయత్

- మార్కెటింగ్ విధాన ముసాయిదాకు వ్యతిరేకంగా అసెంబ్లీల్లో తీర్మానం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ముసాయిదాను వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళన రోజు రోజుకు ఉధృతం అవుతోంది. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పంజాబ్‌లోని మోగాలో భారీ కిసాన్ మహా పంచాయతీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతుల వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని కిసాన్ మహా పంచాయతీ పిలుపు ఇచ్చింది. అలాగే ఎస్‌కెఎంకి చెందిన ఆరుగురు సభ్యుల ప్రతినిధి బృందం ఈ నెల 10న శుక్రవారం శంభు, ఖన్నౌరి రైతుల ఆందోళన కేంద్రాలను సందర్శించాలని మహాపంచాయతీ తీర్మానం చేసింది. శంభు, ఖన్నౌరి సరిహద్దుల్లో రైతుల ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న రైతు సంఘాల ప్రతినిధులను 15న పాటియాలాలో జరిగే సంయుక్త సమావేశానికి ఆహ్వానించనున్నారు. నవంబర్ 26 నుండి ఖన్నౌరిలో నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఉంటే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మహాపంచాయతీ ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మొండి వైఖరి కారణంగా దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారింది. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ మార్కెటింగ్ విధానం ప్రతులను 13న అన్ని గ్రామాల్లో దగ్ధం చేయనున్నారు.

దుర్మార్గమైన ఈ మార్కెటింగ్ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీల్లో తీర్మానాలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఇందులో ముందడుగు వేయాలని, ఈ విషయంలో పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటనను మహాపంచాయతీ స్వాగతించింది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, దానిని తిరస్కరిస్తూ తీర్మానాన్ని ఆమోదించాలని కూడా డిమాండ్ చేసింది. వేలాది మంది హాజరైన మహా పంచాయతీలో ఎస్‌కెఎం బల్బీర్ సింగ్ రాజేవాల్, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, రాకేష్ టికాయత్, పి. కృష్ణ ప్రసాద్, దర్శన్‌పాల్, హర్మీత్ సింగ్ తదితరులు మాట్లాడారు. ఎస్‌కెఎం తన భవిష్యత్తు కార్యాచరణను ఈ నెల 24, 25 తేదీలలో ఢిల్లీలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రకటిస్తుంది.

దేశసేవకు ఇదేనా గుర్తింపు?

- బిఎస్‌ఎఫ్‌లో పాతికేళ్ల సర్వీస్
- విఆర్‌ఎస్ తీసుకొని 16 నెలలు గడిచినా అందని పెన్షన్
- పిడిఎఫ్ ఫైలు డ్యామేజ్ అయిందంటూ కుంటిసాకులు

న్యూఢిల్లీ : ఆయన పేరు హవల్దార్ గౌతమ్ బుచర్. సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్)లో పాతిక సంవత్సరాల 17 రోజుల పాటు పనిచేశారు. 2023 జూలై 31న స్వచ్ఛంద పదవీవిరమణ పొందారు. విఆర్‌ఎస్ తీసుకున్న వారికి సాధారణంగా ఒకటి రెండు నెలల సమయంలోనే పెన్షన్ రావడం మొదలవుతుంది. అయితే ఈ మాజీ హవల్దార్‌కు నేటికీ పెన్షన్ చేతికి అందలేదు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం శూన్యం. బిఎస్‌ఎఫ్‌కు చెందిన 31వ బెటాలియన్ ఆయన పెన్షన్ కేసును సంబంధిత విభాగానికి పంపింది. అక్కడి నుండి మరో కార్యాలయానికి వెళ్లింది. వారు ఆ ఫైలును వెనక్కి తిప్పిపంపారు. అందుకు వారు చూపిన కారణం వింటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) పిడిఎఫ్ రూపంలో పంపిన ఫైలు డ్యామేజీ అయిందని, అందువల్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం సాధ్యపడడం లేదని వారు తెలియజేశారు.

ఇపిఎఫ్ఓకు చెందిన 'భవిష్య పోర్టల్'లో మాజీ హవల్దార్ పిడిఎఫ్ ఫైలు కన్పించడం లేదు. ఫలితంగా ఆ మాజీ సైనికుడు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. బిఎస్‌ఎఫ్, తపాలా శాఖ, ప్రధానమంత్రి...ఇలా అన్ని విభాగాలకు, పాలకులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నా మాజీ హవల్దార్ గౌతమ్‌కు నేటికీ ఊరట లభించలేదు. సమస్య పరిష్కారం కోసం బిఎస్‌ఎఫ్ 31వ బెటాలియన్ కమాండెంట్ 'భవిష్య పోర్టల్' సాంకేతిక బృందాన్ని సంప్రదించారు. అయినా ఒరిగిందేమీ లేదు.

తనకు పెన్షన్ జారీ చేయడంలో జరుగుతున్న జాప్యానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గౌతమ్ కోరుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 30న ఆయన ప్రధాని మోడీకి ఓ లేఖ రాస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. పెన్షన్ అనేది అలవెన్సు కాదని, అది ప్రాథమిక హక్కు అని ఆయన ఆ లేఖలో తెలియజేశారు. దేశం కోసం రక్షణ, పౌర సేవలు అందించిన ఓ సైనికుడికి లభించిన గౌరవం ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

విదేశాల్లో సమాంతర ప్రభుత్వ ఏర్పాటుకు కుట్ర

- వెనిజులా మంత్రి కాబెల్లో

కారకస్ : దేశ రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా దేశానికి వెలుపల సమాంతర అధ్యక్ష అధికారాలను ఏర్పాటు చేసేందుకు కుట్ర పన్నారంటూ వెనిజులా పౌరుల భద్రతా వ్యవహారాల మంత్రి కాబెల్లో చెప్పారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిపక్ష అభ్యర్ధిని అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు మితవాదులు పన్నిన కుట్ర వివరాలను ఆయన బుధవారం వెల్లడించారు. ఓడిపోయిన అధ్యక్ష అభ్యర్ధి ఎడ్ముండో గొంజాలెజ్ ప్రమాణ స్వీకారంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారని కాబెల్లో చెప్పారు. దీనిపై 21పేజీల డాక్యుమెంట్‌ను అందచేశారు. విదేశాల్లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది వారి లక్ష్యంగా వుందన్నారు. దేశ రాజ్యాంగంలోని 231వ అధికరణ కింద దీన్ని రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా కాబెల్లో నిరసించారు. అధ్యక్షుని ప్రమాణ స్వీకారాలు పార్లమెంట్ వెలుపల, మన దేశ భూభాగంపై జరగాలన్నారు. కానీ వారు రాజ్యాంగాన్ని పక్క దోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. మాజీ అధ్యక్ష అభ్యర్ధి ఎన్‌రిక్ మార్క్వెజ్ కంప్యూటర్‌లో ఈ డాక్యుమెంట్‌ను కనుగొన్నారు. ప్రతిపక్ష నేతలను ఉద్దేశించి ఈ డాక్యుమెంట్ రూపొందించారు. ఇటీవల ఎఫ్‌బిఐ ఏజెంట్‌ను అరెస్టు చేయడానికి ఈ పరిణామాలకు సంబంధం వుందని కాబెల్లో పేర్కొన్నారు. వెనిజులాలో రెండు దశాబ్దాలకు పైగా కార్యకలాపాలతో ఆ ఏజెంట్‌కు సంబంధం వుందన్నారు. ఈ ఏజెంట్‌ను అరెస్టు చేయడంతో పాటూ ఇద్దరు కొలంబియా కిరాయి వ్యక్తులను నిర్బంధించారు.

తిరుపతి ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఆరవ తేది నుండి 8వ తేది మధ్యాహ్నం వరకు చంద్రబాబు కుప్పంలోనే ఉన్నారని, దీంతో అధికారులంతా బాబు వెంటే ఉన్నారని అన్నారు. దాదాపు 2వేల మంది పోలీసులు చంద్రబాబు బందోబస్తులో ఉన్నారని, తెలిపారు. ఎనిమిదవ తేది సాయంత్రం నుండే తిరుపతిలో శ్రీవారి భక్తుల రద్దీ పెరిగిందని చెప్పారు. దీంతో చాలినంత సిబ్బంది లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన పోలీసు అధికారులు ఆ పని చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా లడ్డు వివాదాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి టిటిడి ప్రతిష్టను దిగజార్చడానికి సిద్ధపడ్డారని చెప్పారు. గతంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటను గుర్తుచేశారు. అనేక దశాబ్దాలుగా వస్తున్న వైకుంఠ ఏకాదశి గురించి తెలిసి కూడా ఇఒ, అడిషనల్ ఇఒ, కలెక్టర్, ఎస్‌పి, టిటిడి ఛైర్మన్ పటిష్ట చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం కల్పించాలని, గాయపడిన వారికి ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించి, డిశార్చి సమయంలో ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఘటనకు కారణమైన అధికారులను, చైర్మన్‌ను తక్షణమే తొలగించాలని డిమాండు చేశారు.

జగన్ పర్యటనలో ఉద్రిక్తత

జగన్ పర్యటనలో కొంత ఉద్రిక్తత చోటుచేసుకుంది. జగన్ ఆస్పత్రికి వస్తున్న సమయంలోనే డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్నారు. దీంతో జగన్ కాన్వాయ్‌ను నిలిపివేసే ప్రయత్నాన్ని పోలీసు అధికారులు చేశారు. ట్రాఫిక్ క్లియరెన్స్ కూడా ఇవ్వలేదు. దీంతో వైసిపి నేతలే ట్రాఫిక్‌ను మళ్లించి, జగన్ వాహనాలకు దారి ఇచ్చారు. ఈ పరిణామంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి వాహనం దిగి కాలినడకన ఆస్పత్రికి బయలుదేరారు. ఆయన్ను భారీ సంఖ్యలో వైసిపి కార్యకర్తలు అనుసరించారు. కొంత దూరం నడిచిన తరువాత మరో కారు ఎక్కి ఆయన ఆస్పత్రికి చేరుకున్నారు. అప్పటికి పవన్‌కల్యాణ్ అక్కడి నుండి వెళ్లిపోయారు. అయితే, జగన్ వస్తున్న విషయం తెలియడంతో కొందరు క్షతగాత్రులను ఆస్పత్రి నుండి తరలించారని వైసిపి వర్గాలు ఆరోపించాయి.

మేధో వైకల్యం ఉంటే మాతృత్వం పొందకూడదా? : బాంబే హైకోర్టు ప్రశ్న

ముంబయి : 21 వారాల గర్భిణిగా ఉన్న యువతికి మేధో వైకల్యం ఉన్నదని తేలితే ఆమెకు మాతృత్వం పొందే హక్కు లేదని ఎలా చెబుతారని బాంబే హైకోర్టు ప్రశ్నించింది. ఆ యువతికి మేధో వైకల్యం ఉన్నప్పటికీ మతిస్థిమితం లేని వ్యక్తి కాదని హైకోర్టు నియమించిన మెడికల్ బోర్డ్ నిర్ధారించింది. దీనిపై జస్టిస్ ఆర్వీ ఘుగే, జస్టిస్ రాజేష్ పాటిల్‌తో కూడిన డివిజన్ బెంచ్ స్పందిస్తూ 27 సంవత్సరాల యువతికి మేధో వైకల్యం ఉన్నదని, అయితే ఆమె ఇంటెలిజెన్స్ కోషెంట్ (తెలివితేటలను తెలిపే సాధనం...ఐక్యూ) 75గా ఉన్నదని, పైగా ఆమె గర్భాశయంలో అసాధారణతలు లేదా క్రియాత్మక మార్పులు ఏవీ లేవని తెలిపింది.

'ఎవరూ అత్యంత మేధావులు, తెలివితేటలు కలిగిన వారు కారు. మనమంతా మానవులం. ప్రతి వారిలోనూ భిన్నమైన తెలివితేటలు ఉంటాయి' అని కోర్టు వ్యాఖ్యానించింది. తెలివితేటలు సగటు స్థాయి కంటే తక్కువగా ఉన్నంత మాత్రాన ఆమెకు తల్లి అయ్యే హక్కు లేదని చెప్పడం సరికాదని స్పష్టం చేసింది. సగటు కంటే తక్కువ స్థాయిలో తెలివితేటలు కలిగిన వారికి తల్లిదండ్రులయ్యే హక్కు లేదని అంటే అది చట్ట విరుద్ధమేనని చెప్పింది.

మహిళ మానసిక స్థితి సరిగా లేదని, ఆమె అవివాహితురాలని, కాబట్టి గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ మహిళ తండ్రి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే గర్భవిచ్ఛిత్తికి అంగీకరించడానికి ఆ మహిళ నిరాకరించింది. గర్భాన్ని కొనసాగించాలని కోరుకుంది. దీనిపై జనవరి 3న స్పందించిన న్యాయస్థానం మహిళ గర్భంలోని పిండాన్ని పరీక్షించి, నివేదిక అందజేయాలని జెజె ఆస్పత్రి మెడికల్ బోర్డును ఆదేశించింది. మహిళ తన గర్భాన్ని కొనసాగించవచ్చునని, అదే సమయంలో గర్భవిచ్ఛిత్తి కూడా సాధ్యమేనని మెడికల్ బోర్డు నివేదించింది. మహిళ ఓ పురుషుడితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించిందని, అయితే వారిద్దరూ మేజర్లే అయినందున అది నేరం కాదని కోర్టు అభిప్రాయపడింది. మహిళతో సంబంధాన్ని కొనసాగించిన వ్యక్తిని సంప్రదించి వివాహం చేసుకునేలా ఒప్పించడానికి ప్రయత్నించాలని తల్లిదండ్రులకు సూచించింది. బిడ్డ ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని న్యాయస్థానం తెలిపింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వోద్యోగులు కారు

- జస్టిస్ చంద్రచూడ్‌పై ఫిర్యాదును తోసిపుచ్చిన లోక్‌పాల్

న్యూఢిల్లీ : హైకోర్టులు, సబార్డినేట్ కోర్టుల జడ్జీలు తమ పరిధిలోకే వస్తారని, అయితే సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వోద్యోగులు కానందున వారికి మినహాయింపు ఉన్నదని లోక్‌పాల్ రూలింగ్ ఇచ్చింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు వ్యతిరేకంగా దాఖలైన ఫిర్యాదును తోసిపుచ్చుతూ లోక్‌పాల్ ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.జస్టిస్ చంద్రచూడ్ ఒక రాజకీయవేత్తకు, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం కోసం అవినీతికి పాల్పడ్డారని, తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ గత అక్టోబర్ 18న లోక్‌పాల్‌కు 382 పేజీల ఫిర్యాదు అందింది. అయితే దీనిని లోక్‌పాల్ తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తన పరిధిలోకి రారని తెలిపింది. సుప్రీంకోర్టు పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడినది కాదని, అది రాజ్యాంగంలోని 124వ అధికరణ కింద ఏర్పడిందని, కాబట్టి దాని న్యాయమూర్తులు ప్రభుత్వోద్యోగుల నిర్వచనం కిందికి రారని లోక్‌పాల్ రూలింగ్ ఇచ్చింది. పైగా సుప్రీంకోర్టుకు పూర్తిగా కానీ, పాక్షికంగా కానీ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడం లేదని, అంతేకాక దానిని నియంత్రించడం లేదని జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ అధ్యక్షత వహిస్తున్న లోక్‌పాల్ తెలియజేసింది. సుప్రీంకోర్టు వ్యయాన్ని కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి భరిస్తారని, అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై ఆధారపడదని తెలిపింది. అయితే తన పరిధిలోని హైకోర్టులు, ఇతర న్యాయస్థానాల జడ్జిలకు ఈ రూలింగ్ వర్తించదని లోక్‌పాల్ స్పష్టం చేసింది. అవి పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడినవి కాబట్టి తన పరిధిలో ఉంటాయని తెలిపింది. ఫిర్యాదుదారుడు చట్టం అనుమతించిన పద్ధతుల్లో ఇతర పరిష్కార మార్గాలు అన్వేషించుకోవచ్చునని, ఫిర్యాదులోని ఆరోపణలపై తాము స్పందించబోమని లోక్‌పాల్ తెలియజేసింది.

డబ్ల్యుఎడిఎలో ప్రాతినిధ్యం కోల్పోయిన అమెరికా

వాషింగ్టన్ : క్రీడల్లో మాదకద్రవ్యాల వినియోగంపై సల్పే పోరాటాన్ని ప్రోత్సహించే, సమన్వయం చేసే, పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (డబ్ల్యుఎడిఎ)లో అమెరికా ప్రాతినిధ్యం రద్దయింది. 140 మందికి పైగా సభ్యులు కలిగిన ఈ సంస్థకు ఇవ్వాల్సినటువంటి కంట్రిబ్యూషన్‌ను అమెరికా చెల్లించకపోవడంతో ఆటోమేటిక్‌గా డబ్ల్యుఎడిఎ ఎగ్జిక్యూటివ్ బోర్డులో అమెరికా ప్రతినిధులు వుండేందుకు అనర్హులవుతారు. డబ్ల్యుఎడిఎ గురువారం ఈ విషయాన్ని ధృవీకరించింది.

ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పట్టని ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి కల్పించడానికి కాదన్నారు. అదనపు ఉపాధి కల్పించే ఉద్దేశ్యమే అయితే, ఓడరేవు ఉన్న నెల్లూరులోనో, ఇనుప గనులు దగ్గరగా ఉన్న రాయలసీమలోని కడపలోనో ఆ పరిశ్రమను పెట్టొచ్చని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకోవాలంటే రాష్ట్రవ్యాప్తంగా ఐక్యఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బల్క్‌డ్రగ్ పేరుతో అమానుషం...

నక్కపల్లి వద్ద బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితుల సమస్యలను ఇప్పటికీ పరిష్కరించలేదని బివి రాఘవులు చెప్పారు. 5వేల ఎకరాలు సేకరిస్తే 2వేల ఎకరాలకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఎకరాకు కనీసం రూ.25లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని పదేళ్ల క్రితం కోర్టు తీర్పునిచ్చిందన్నారు. గతంలో తక్కువ పొందిన రైతులకు అదనంగా ఇవ్వడంతో పాటు మిగిలిన వారికి వడ్డీతో సహా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, మత్స్యకారులకు కూడా చట్టప్రకారం చెల్లించాల్సిన నష్టపరిహారంపై ఊసేలేదన్నారు. వీటి గురించి ప్రస్తావించకుండా బల్క్‌డ్రగ్ పార్క్ వల్ల రాష్ట్రానికి ఏదో ఒరిగిపోతుందని చెప్పడం అమానుషమని చెప్పారు. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన వారికి మొండిచెయ్యి చూపించి కంపెనీలకు మాత్రం బంగారు చేయి ఇస్తున్న విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తమ పార్టీ ఒప్పుకోదని అన్నారు. చంద్రబాబు ఇష్టపడే ప్రపంచ బ్యాంకు కూడా నిర్వాసితులే ముందు తరువాతే నిర్మాణం అని చెబుతోందన్నారు. అభివృద్ధికి త్యాగం చేసినవారిని విస్మరించి అభివృద్ధి ఫలాలు పొందేవారిని ప్రేమించడం రాష్ట్రప్రభుత్వానికి సముచితం కాదన్నారు.

తిరుపతి ఘటన విషాదం

తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్లలో జరిగిన తొక్కిసలాట విషాధకరమని రాఘవులు అన్నారు. పూజల కోసం వచ్చే భక్తులను రక్షించలేని పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలకమండలి ఉందని చెప్పారు. ఆదాయం బాగా వచ్చే టిటిడిలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేసుకునే శక్తి లేదా? పాలకమండలికి శ్రద్ధ లేదా? అని ప్రశ్నించారు. రియల్‌టైం గవర్నెన్స్ అని చెప్పే ముఖ్యమంత్రికి ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతుంటే చర్యలు తీసుకోకపోవడం ఏమటని అన్నారు. ఈ ఘటనలో ప్రభుత్వం, పాలకమండలి వైఫల్యం స్పష్టంగా కనపడుతోందన్నారు. జరిగిన ఘటనకు ప్రభుత్వం, పాలకమండలినే పూర్తిగా బాధ్యత వహించాలని చెప్పారు. దీనికి కారకులైన ప్రధాన వ్యక్తులను పట్టుకోవాలని, అధికారులను బలిచేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో ప్రధాని వస్తున్నారని సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులతో పాటు 5వేల మంది పోలీసులు అక్కడ ఉన్నారని తెలిపారు. 10 లక్షల మంది వచ్చే టిటిడి వద్ద కనీసం ఒక్క మంత్రినైనా ఉంచారా? అని నిలదీశారు. ఈ అంశాలన్నింటికీ ముఖ్యమంత్రి, టిటిడిపై ప్రేమ చూపించే ఉపముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం రూ.25లక్షలు కాదని, రూ.కోటి ప్రకటించాలని డిమాండ్ చేశారు. టిటిడి ఆదాయంతో పోల్చుకుంటే ఇంకా ఎక్కువ ఇవ్వొచ్చని, అంతమొత్తంలో పరిహారం ఇస్తేనే టిటిడి గౌరవాన్ని, పవిత్రతను కాపాడిన వారు అవుతారని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగాలు తక్కువే...

మగ్గురు కలిసి రూ. 2.08లక్షల కోట్ల పెట్టుబడులను ప్రారంభించినా ఉద్యోగాలు పరిమితంగానే వస్తాయనిమీడియా అడిగిన ప్రశ్నకు రాఘవులు చెప్పారు. హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడికి తగ్గ ఉపాధి ఉండదన్నారు. ఉపాధి కల్పిస్తామని బూటకపు కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. గార్మెంట్, లెదర్ రంగాల్లో రూ.2.08లక్షల కోట్లు పెడితే లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వల్ల కూడా ఉపాధి ఉండదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బతికించుకొని గనులు కేటాయిస్తే ఇప్పుడున్న ఉద్యోగాల కంటే అదనంగా వస్తాయని చెప్పారు. రైల్వేజోన్ పేరిట భవనం నిర్మించినందువల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని, సమగ్రమైన పద్ధతిలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తేనే ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.

మీకోసం

బాగా నిల్వ ఉంచిన శనగపిండిని పారేయకుండా దాంతో స్టీలు పాత్రలు, వెండి సామాన్లు తోమితే చక్కగా శుభ్రపడతాయి.

జీవన సౌరభం

పని చేయాలనుకునేవారికి దారి దొరుకుతుంది. చెయ్యొద్దనుకునే వారికి సాకు దొరుకుతుంది.

మంచు వాకిట్లో మనుగడ

కూలి చేసుకుంటేనే పూట గడిచే కుటుంబాలు మన చుట్టూ ఎన్నో.. కడుపునిండా ఇంత తిండి తినాలని ఎండ, వానా, చలిని సైతం పట్టించుకోకుండా ఎందరో తమ దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమైపోతుంటారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అన్న లింగ భేదం లేకుండా రాత్రింబవళ్లు కష్టపడుతుంటారు. అలా దట్టమైన మంచులో ప్రాణాలను పణంగా బెట్టి కూరగాయలు అమ్ముకుంటున్న ఈ తల్లులు ఎందరో అమ్మలకు ప్రతినిధులు. కాశ్మీర్.. దాల్ సరస్సు సమీపంలో కనిపిస్తుందీ దృశ్యం. భద్రతా కారణాల దృష్ట్యా చలిని తట్టుకునే వెసులుబాటు ఏర్పాటు చేసుకో లేని పరిస్థితి వారిది. సరస్సు నిండుగా నీరు ప్రవహించే కాలంలో వాళ్ల ప్రయాణం అంత కష్టం కాదు. అయితే గడ్డకట్టిన ఈ మంచులో వారి కష్టం అంతా ఇంతా కాదు. బండిపై కూరగాయలు వేసుకుని దాల్ సరస్సుపై ఈడ్చుకుంటూ రావాలి. ఓపిక లేకపోతే కూలి ఇచ్చి నెట్టుకురావాలి. ఖర్చు పరంగా ఇదో అదనపు భారం. అయినా బతుకు బండి నడవాలని గంటలు గంటలు మంచులో నిలబడి మరీ కూరగాయలు అమ్ము కుంటున్నారు. వారి కష్టం వారి మాటల్లోనే తెలుసుకుందాం.

రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై 70 ఏళ్ల ఖాతిజా భట్ గంపల నిండా కూరగాయలు పెట్టుకుని కూర్చొంది. ఈ వయసులో ఇంటి నుండి బయటికి రావడమే కష్టం. అటువంటిది ఖాతిజా ఒక్కత్తే బండిపై కూరగాయలను తీసుకొచ్చి అమ్ముకుంటోంది. రోజు మొత్తం అమ్మిన డబ్బులతోనే కుటుంబాన్ని నడపాలి. భర్త, ఇద్దరు మనవళ్ళ పోషణ ఆమే చూసుకోవాలి. అందుకే ఈ భారాన్ని మోస్తోంది. మామూలు రోజుల్లో దాల్ సరస్సుపై తేలియాడే పడవల్లో (షికారా) కూరగాయలు అమ్ముకునేది. 'నా కూతురు, తన రెండో బిడ్డ ప్రసవం అప్పుడు కోమాలోకి వెళ్లిపోయింది. మూడు రోజుల తరువాత చనిపోయింది. అల్లుడు రెండో పెళ్లి చేసుకున్నాడు. బిడ్డలిద్దరినీ నా దగ్గర వదిలేశాడు. నా భర్త అనారోగ్యంతో మంచాన ఉన్నాడు. నాకు వేరే గత్యంతరం లేదు. అందుకే ఈ చలిలో వ్యాపారానికి వస్తున్నాను' అని చెబుతున్న ఈ బామ్మ ఎందరో అమ్మలను మన కళ్లముందుంచుతుంది.

65 ఏళ్ల ఫాతిమాకి 15 రోజుల నుండి ఒకటే జ్వరం. దగ్గు, తలనొప్పి. లేచి నిలబడలేని స్థితిలోనే కూరగాయలు తీసుకుని ఇక్కడకి వచ్చింది. 'రోజంతా అమ్మిన డబ్బులతోనే మా జీవితాలు గడుస్తాయి. ఈ పరిస్థితుల్లో అనారోగ్యంతో ఇంట్లోనే ఉండిపోతే పస్తులు పడుకోవాలి. అందుకే కష్టమైనా వచ్చాను' అని చెబుతోన్న ఫాతిమా 30 ఏళ్లుగా ఇక్కడే కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది.

శ్రీనగర్‌లో ప్రతి ఏడాదిలా ఈ ఏడాది లేదు. ఈ శీతాకాలం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. సాధారణంగా కాశ్మీర్ వాసులు, దాల్ సరస్సు గడ్డ కట్టే ఈ చలికాలం తీవ్రతను మూడు దఫాలుగా వర్గీకరిస్తారు. పర్షియన్ భాషలో 'చిల్లై కలాన్' (ఎక్కువ మంచు) అని పిలిచే కాలం డిసెంబరు 21 నుండి జనవరి 31 వరకు ఉంటుంది. ఆ కాలంలో చలి తీవ్రత ఎక్కువ. సరస్సు గడ్డ కట్టిపోతుంది. ఆ తరువాత 'చిల్లై ఖర్ద్' (కొంచెం చలి) జనవరి 31 నుండి ఫిబ్రవరి 19 వరకు లెక్కిస్తారు. ఇక మూడోది 'చిల్లై బచా' (పిల్ల చలి) ఫిబ్రవరి 20 నుండి మార్చి 2 వరకు పరిగణిస్తారు. ఈ మొత్తం కాలంలో 'చిల్లై కలాన్'లో అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉంటారు. అయితే ఈ ఏడాది ఈ కాలం ముందే వచ్చింది. సుమారు 30 ఏళ్ల తరువాత అత్యంత చలి తీవ్రత గల డిసెంబరును శ్రీనగర్ వాసులు ఎదుర్కొన్నారు. దాదాపు 133 సంవత్సరాల క్రితం నాటి అత్యల్ప స్థాయి ఉష్ణోగ్రతలను చూశారు. దీంతో శ్రీనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రజలను హెచ్చరించింది. చలి తీవ్రత వల్ల ప్రజలెవరూ బయటకి రావొద్దని ఆదేశించింది. చలి, గాలి కాలుష్యం ఎక్కువై హార్ట్‌ఎటాక్‌లు వచ్చే ప్రమాదం ఉందని కూడా చెప్పింది. అయినా ఈ అమ్మల బతుకుపోరాటం ఆగలేదు. తెల్లవారుజామునే, చుట్టూ కమ్ముకున్న దట్టమైన మంచులోనే తట్టాబుట్టా సర్దుకుని బయలుదేరుతున్నారు. వారి ప్రయాణం, ఎదురైన ఇబ్బందుల గురించి వారు ఏం చెబుతున్నారో చూద్దాం.

'సరస్సులో నీళ్ల ఉన్నప్పుడు షికారా అని పిలుచుకునే పడవల గుండా ప్రయాణించేవాళ్లం. ఇప్పుడు ఆ వెసులుబాటు లేదు. దీంతో సరస్సు చుట్టూ ఉన్న రహదారి గుండా ట్రాలీల మీద ప్రయాణిస్తున్నాం. కూరగాయలు, చేపలు అమ్ముకునేందుకు 8 గంటల సమయం ఉంటాం. ఒక్కోసారి అమ్మకాలు లేనప్పుడు 13 గంటలైనా అలాగే ఉండిపోతాం' అని చెబుతోంది ఖాతిజా.

'అక్టోబరులో జరిగిన మారథాన్‌కి భారతదేశంతో సహా 12 దేశాల నుంచి ఇక్కడికి 17 వందల మంది క్రీడాకారులు వచ్చారు. అప్పుడు మా వ్యాపారులకు అంతరాయం ఏర్పడింది. 15 రోజుల పాటు మమ్మల్ని ఈ దరిదాపుల్లోకి రానివ్వలేదు. గతంలో దాల్ సరస్సును ఆనుకొనే వ్యాపారాలు చేసుకునేవాళ్లం. కానీ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు ప్రారంభమయ్యాక మమ్మల్ని ఇక్కడి నుంచి తరిమేశారు. రోడ్డుకి అవతల పక్కన ఉండి అమ్ముకుంటున్నాం' అని ఫాతిమా చెబుతోంది.

మహిళలు, పెద్దవయసు వారు చలిలో వ్యాపారాలు చేసుకుంటుంటే అక్కడ ఎక్కడా కనీస వసతులు లేవు. తాగు నీరు లేదు. విశ్రాంత గదులు, మరుగుదొడ్లు లేవు. అయినా వీరు అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారు. రోడ్డంతా మంచు కప్పేయడంతో కూరగాయల అధిక బరువుతో ప్రయాణాలు చేస్తున్న వీరిలో చాలామంది ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. అయినా ఫుట్‌పాత్‌లపై చేపలు, కూరగాయలు అమ్ముకునేందుకు ప్రతి రోజూ ఇక్కడికి తరలివస్తున్నారు. మంచు వాకిట్లో మనుగడ సాగిస్తున్నారు.



రంగవల్లి

17 చుక్కలు 17 వరుసలు



పి.వి.ప్రత్యూష,
విజయవాడ.



డి. నాగ లలిత,
విజయవాడ.

15 చుక్కలు 5 వరుసలు 5 వచ్చే వరకు (సరిచుక్క)

మా చిరునామా: మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

చేప రైలు

అవి పట్టాలు కావు
ఆ ట్రాక్ నీలి సముద్రమే
ఆ సముద్రంలో
అచ్చం చేపలెక్కనే రైలు
ఈదుకుంటూ పోతుంది

దాని కళ్ళు అల్లంత
కోసు దూరం చూస్తయి
ముందు ఎర్రలైటు కనిపిస్తే
జాగ్రత్త పడుతుంది
దాని అరుపు
ఆమడ దూరం వినిపిస్తది

పచ్చలైటు కనిపిస్తే
ఉరుకుడే ఉరుకుడు
ఎవరు అడ్డు పడినా ఆగదు
పచ్చలైటే దాని మాస్టారు

దాని పొట్టలో అన్నీ పెట్టెలే!
ఆ పెట్టెల్లో ఎక్కిన వాళ్లను
దిగేవరకు
తన పిల్లలల్లే చూసుకుంటది
నీళ్ళు పాలు చాయ్ పానీయాలు
అన్నం పెట్టి ఆకలి తీరుస్తది

పట్టాలపై ఆ చేప ఎంత
మేలు చేస్తుందో చెప్పలేం!
అది లేకుంటే
మన బతుకులు ఎట్లుండెనో!
చేప (రైలు)
నీకు చాలా ధన్యవాదాలు!

- పి.బక్కారెడ్డి,
97053 15250.

దారి కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బుజ్జి ముళ్ల పంది యాపిల్‌ని చేరుకునే దారి చూపెట్టరూ?

నేను గీసిన బొమ్మ

- ఎం.చరణ్,
7వ తరగతి,
ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
రాజమహేంద్రవరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68